ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం 14.09.2024 | సంపుటి : 11 సంచిక : 65 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370









## మంకీపాక్స్‌కు టీకా

**డబ్ల్యూహెచ్‌వో అత్యవసర అనుమతి**

**జెనీవా(జనంసాక్షి):** ప్రపంచదేశాలను ప్రాణాంతక మంకీపాక్స్ భయాందోళనలకు గురిచేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో కీలక పురోగతి చోటుచేసుకుంది. పెద్దవారిలో ఎంపాక్స్ నిరోధానికి రూపొందించిన వ్యాక్సిన్ అత్యవసర వినియోగానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ అనుమతి ఇచ్చింది. ఆఫ్రికాతో పాటు వివిధ దేశాల్లో వేగంగా విస్తరిస్తోన్న

మిగతా 2లో..



## ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేత

**'మహా' ఎన్నికల వేళ కేంద్రం నిర్ణయం**

**దిల్లీ(జనంసాక్షి):** ఉల్లి ఎగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. కనీస ఎగుమతి ధర నిబంధనను ఎత్తివేసింది .తక్షణమే ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని డీజీఎఫ్‌టీ శుక్రవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. మహారాష్ట్ర ఎన్నికల వేళ ప్రభుత్వం

మిగతా 7లో..

# వరద నష్టం రూ.10,320 కోట్లు
# తక్షణసాయం అందించండి



**నిబంధనలు,షరతులు నిధులు విడుదల చెయ్యండి**
**వరదల నివారణకు శాశ్వతపరిష్కారం చూపండి**
**కేంద్ర బృందానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి**

**హైదరాబాద్(జనంసాక్షి):** భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన తెలంగాణకు తక్షణమే ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి మరో మారు కేంద్ర ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. ఆపదలో ఉన్న ప్రజలను ఆదుకునేందుకు ఎలాంటి షరతులు లేకుండా నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్రంలో వరదలతో వాటిల్లిన

మిగతా 2లో..

## ప్రజాపాలన దినోత్సవంలో భాగస్వామ్యం కండి

**కేంద్ర మంత్రులు అమిత్ షా, గజేంద్రసింగ్ షెకావత్, కిషన్‌రెడ్డి, సంజయ్‌లకు సీఎం ఆహ్వానం**

## ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లు

**హైదరాబాద్(జనంసాక్షి):** హైదరాబాద్ సిటీలో రోజురోజుకు ట్రాఫిక్ రద్దీ పెరుగుతున్న క్రమంలో క్రమబద్దీకరణకు చర్యలు తీసుకుంటున్నా ఫలితం ఇవ్వడం లేదు. ఉదయం, సాయంత్రం సమయాల్లో కాలనీల్లోనూ ట్రాఫిక్ జాం అవుతుంది. వాహనాల సంఖ్య కూడా భారీగా పెరుగుతున్నది.

మిగతా 2లో..

## ప్రభుత్వాన్ని అస్థిరపరిచే శక్తులపై ఉక్కుపాదం

- శాంతిభద్రతలపై రాజీ ప్రసక్తి లేదు
- కఠినంగా ఉండాల్సిదే
- డీజీపీకి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు

**హైదరాబాద్(జనంసాక్షి):** ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీస్తుండడంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం

మిగతా 2లో..

# కేజ్రీవాల్‌కు బెయిల్

**ఎట్టకేలకు మంజూరు చేసిన సుప్రీం**
**సీఎంగా విధుల నిర్వహణపై షరతులు విధింపు**

**విభజన శక్తులపై పోరాటం కొనసాగిస్తా**
**నా మనోధైర్యం 100 రెట్లు పెరిగింది: కేజ్రీవాల్**
**ఆప్‌నేత బెయిల్‌పై పార్టీలో ఆనందం**
**సత్యమేవ జయతే అంటూ...పోస్ట్**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఎట్టకేలకు ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ దక్కింది. సుప్రీం బెయిల్ మంజూరు చేసింది. మద్యం విధానానికి సంబంధించిన అవకతవకల వ్యవహారంలో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు భారీ ఊరట లభించింది. ఈ కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సుప్రీంకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది.మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. వీటిపై ఇటీవల విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆయనకు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేస్తూ తీర్పు వెలువరించింది. రూ.10లక్షల పూచీకత్తు, ఇద్దరు షూరిటీలతో ఈ బెయిల్ మంజూరుచేసింది. కేసు గురించి బహిరంగ వ్యాఖ్యలు చేయొద్దని ఆదేశించింది. ముఖ్యమంత్రి కార్యాలయానికి వెళ్లొద్దని, అధికారిక ఫైళ్లపై సంతకాలు చేయొద్దని



స్పష్టం చేసింది. ఈ సందర్భంగా కేజ్రీవాల్ అరెస్టుపై ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. సుదీర్ఘంగా నిర్బంధించడం అంటే.. వ్యక్తి హక్కులను హరించినట్లే. ఈ కేసులో అరెస్టు సరైందే అయినప్పటికీ.. చేసిన

మిగతా 2లో..

# భారాస నేతల హౌజ్ అరెస్ట్

- ఉద్యమంలోనూ ఇంతటి నిర్బంధం ఎదుర్కోలే
- రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయి:హరీశ్
- ఎమర్జెన్సీ రోజులు తలపిస్తున్నాయి
- ప్రతిపక్షాలపై దాడులు దారుణం:కేటీఆర్
- రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల హౌజ్ అరెస్టులు

**హైదరాబాద్,సెప్టెంబర్13(జనంసాక్షి):** పదేళ్లపాటు శాంతి భద్రతల సమస్య రాకుండా బీఆర్ఎస్ పాలన సాగిందని.. కానీ ఇప్పుడా పరిస్థితి లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావుఅన్నారు. తెలంగ్గాణ ఉద్యమ సమయంలో కూడా ఇంతటి నిర్బంధం ఎదుర్కోలేదని అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో శుక్రవారం మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనక్కి వెళ్తోందని.. శాంతిభద్రతలు క్షీణిస్తుండటంపై పెట్టుబడిదారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదుపుతప్పడానికి సీఎం రేవంత్ రెడ్డి కారణమని విమర్శలు గుప్పించారు. 'శాంతి భద్రతలు అదుపు తప్పడానికి చేసిందంతా చేసి భాగ్యనగరం బ్రాండ్ ఇమేజ్ గురించి రేవంత్ రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి బందోబస్తు



ఇచ్చి దాడులు చేయించింది ఎవరు ..? రేవంత్ రెడ్డి, డీజీపీలు కాదా ..? నిన్నటి దాడులు ఎందుకు ఆపలేదు. అది గాంధీ చేసిన దాడి కాదు రేవంత్ రెడ్డి చేసిన దాడి. మమ్మల్ని ఇవాళ హౌజ్ అరెస్ట్ చేశారు. నిన్న గాంధీని ఎందుకు హౌజ్ అరెస్టు చేయలేదు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా. ఖమ్మంలో మా మీద దాడి చేస్తే పది రోజులైనా గుండాల మీద కేసులు పెట్టలేదు. నిన్న జరిగిన దాడికి కర్త,కర్మ, క్రియ అంతా రేవంత్ రెడ్డే. ఆయన డైరెక్షన్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి జరిగింది. ఎమ్జర్జెన్సీ కన్నా

మిగతా 2లో..

## పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పు

**శ్రీవిజయపురంగా నామకరణం**
**కేంద్రం నిర్ణయం**

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** అండమాన్ నికోబార్ దీవుల రాజధాని పోర్ట్ బ్లెయిర్ పేరును కేంద్ర ప్రభుత్వం మార్చింది. ఇకపై దానిని శ్రీ విజయపురంగా వ్యవహరించాలని నిర్ణయించింది. వలసవాద ఆనవాళ్ల నుంచి బయటపడేందుకు ఈ పేరును మార్చినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. వలసవాద గుర్తుల నుంచి దేశానికి విముక్తి కల్పించాలన్న ప్రధాని ఆశయాలకు అనుగుణంగా పోర్ట్ బ్లెయిర్

మిగతా 2లో..



**సమవుజ్జీకాని..**

# కౌశిక్‌రెడ్డి ఇంటికెళ్లడంపై గాంధీ విచారం

**భారాస ఎమ్మెల్యే ప్రాంతీయ విభేదాలు సృష్టించడం సరికాదని విమర్శ**

**హైదరాబాద్(జనంసాక్షి):** ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ప్రాంతీయ విభేదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని పీఏసీ ఛైర్మన్ అరెకపూడి గాంధీ విమర్శించారు. భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి వ్యాఖ్యలపై గాంధీ మరోసారి స్పందించారు. భారాస కౌశిక్‌రెడ్డికి ఏమైనా పదవి ఇచ్చిందా? నాతో మాట్లాడటానికి భారాసలో ఎవరూ లేరా? అని ప్రశ్నించారు. దేశ మహిళలను అవమానించేలా చీర, గాజుల గురించి మాట్లాడారు. నీ ఇంటికి వస్తా.. కండువా వేసి తీసుకెళ్తా అంటే అర్థమేంటి? ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు ప్రయత్నిస్తావా? కౌశిక్‌రెడ్డి రౌడీయిజం చేయడం దేనికి? తీరు మార్చుకోవాలి. అతను రెచ్చగొట్టినందుకే నేను అలా మాట్లాడాల్సి వచ్చింది. మాపైనే భారాస నేతలు దాడి చేశారు. మేము ఒక్కరిపై



కూడా దాడి చేయలేదు. నీ ఇంటికి వస్తే ఏం చేశావు.. రాళ్లు రువ్వావు, పూల కుండీలు విసిరావు. శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలకు నా గురించి పూర్తిగా తెలుసు. అందుకే మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించారు. కేసీఆర్ అంటే ఎప్పటికీ నాకు గౌరవమే. కేసీఆర్ మమ్మల్ని ఆదరించారు, ఆశీర్వదించారు. కానీ, కౌశిక్‌రెడ్డి వంటి వాళ్లు ఉంటే పార్టీకి చెడ్డపేరు వస్తోంది. నోటికి

మిగతా 2లో..

# సెబీ నిబంధనలకు కట్టుబడి ఉన్నాను

**నాపై వచ్చినవన్నీ తప్పుడు ఆరోపణలే**
**పరస్పర విరుద్ధ ప్రయోజనాలపై తొలిసారి స్పందించిన సెబీ చీఫ్ మాధవీ పురీ బచ్**
**వ్యవహారంపై లోక్‌పాల్‌లో ఫిర్యాదు చేసిన టీఎంసీ ఎంపీ**

**ముంబయి(జనంసాక్షి):** తనపై వచ్చిన ఆరోపణలపై సెబీ చీఫ్ మాధవీ పురీ బచ్ తొలిసారి స్పందించారు. సెబీ చీఫ్‌గా ఉంటూ పరస్పర విరుద్ధ ప్రయోజనాలు పొందారంటూ తనపై వచ్చిన ఆరోపణలను తిప్పికొట్టారు. ఆ ఆరోపణలు తప్పని, దురుద్దేశాలతో కూడినవని పేర్కొన్నారు. సెబీ నిబంధనలు, మార్గదర్శకాలకు

మిగతా 2లో..



# తెలంగాణకు మరో రెండు వందేభారత్‌లు

**నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ - విశాఖపట్టణం మధ్య రాకపోకలు.. 16న ప్రారంభం**

**హైదరాబాద్(జనంసాక్షి):** ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ - విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ

మిగతా 2లో..



# స్నేహితులకు రెడ్‌కార్పెట్లు సామాన్యులకు అవమానాలు

**బీజేపీ ప్రభుత్వ వైఖరిపై రాహల్ మండిపాటు ● జీఎస్టీ గురించి అడిగితే బెదిరింపులా?**
**తమిళనాడు రెస్టారెంట్ యజమాని క్షమాపణలు.. నిర్మల తీరుపై ఖర్గే ధ్వజం**



**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఆహార పదార్థాలపై జీఎస్టీ విషయంలో తమిళనాడుకు చెందిన 'శ్రీ అన్నపూర్ణ రెస్టారెంట్' యజమాని శ్రీనివాసన్ ఇటీవల ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న జీఎస్టీ గురించి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను ప్రశ్నించారు. రెస్టారెంట్లు ఎదుర్కొంటున్న సవాళ్లను తెలియజేశారు. అనంతరం ఓ ప్రైవేటు కార్యక్రమంలో ఆయన ఆర్థిక మంత్రిని కలిసి క్షమాపణలు చెప్పిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీనిపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. సదరు వ్యక్తిపై కేంద్ర ప్రభుత్వం బెదిరింపులకు పాల్పడిందని, ఇందుకు గాను సీతారామన్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తోంది. ఈ ఘటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్పందించారు. అన్నపూర్ణ రెస్టారెంట్ చైన్ యజమాని వ్యవహారంలో నిర్మలా సీతారామన్ తీరు అవమానకరమైనది. పేద మధ్యతరగతి వర్గాల పట్ల జీఎస్టీ పన్ను భూతంలా మారింది. మోదీ ప్రభుత్వ చర్యలతో చిన్న వ్యాపారాల యజమానులు ఆర్థిక దాడులకు గురవుతున్నారు. అధికార అహంకారంతో వారీ విధంగా ప్రవర్తిస్తున్నారని అన్నారు. వస్తువులపై సరళమైన, ఏకరీతి, హేతుబద్ధమైన జీఎస్టీ అవసరమని కాంగ్రెస్ ముందు నుంచి చెబుతోందన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ విషయంపై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. తన బిలియనీర్ స్నేహితులు నిబంధనలను వక్రీకరించడానికి, చట్టాలను మార్చడానికి, జాతీయ ఆస్తులను సొంతం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు ప్రధాని

మిగతా 2లో..




# పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు

**కెనడాలో భారత హైకమిషన్‌పై ఖలిస్తాన్ మద్దతుదారులు దాడి నేపథ్యంలో చర్యలు**

**చండీఘడ్(జనంసాక్షి):** పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో జాతీయ భద్రతా సంస్థ (ఎన్ఐఏ) శుక్రవారం దాడులు నిర్వహించింది. పంజాబ్‌లోని మోగా, అమృత్‌సర్, గురుదాస్‌పూర్, జలంధర్‌లో ఈ దాడులు జరిగాయి. కెనడాలోని ఒట్టావాలోని భారత హైకమిషన్‌పై ఖలిస్తాన్ మద్దతుదారులు దాడికి సంబంధించి ఈ దాడి జరిగింది. ఈ వ్యవహారంపై గతేడాది జూన్‌లో ఎన్ఐఏ కేసు నమోదు చేసింది. ఈ కేసులో పంజాబ్‌లోని ఖండూర్ సాహిబ్‌కు చెందిన స్వతంత్ర ఎంపీ అమృత్ పాల్ సింగ్ బావ అమర్ జోత్ సింగ్ నిందితుడు. మార్చి 2023లో కెనడాలోని ఒట్టావాలోని భారత హైకమిషన్ వద్ద ఖలిస్తాన్ మద్దతుదారులు భారత వ్యతిరేక నినాదాలు చేయడం,

మిగతా 2లో..

# మీరే న్యాయం చెయ్యాలి

**రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీకి జూనియర్ వైద్యుల లేఖ**

**కోల్‌కతా/భోపాల్(జనంసాక్షి):** ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో హత్యాచార ఘటనపై రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు ముందుకు సాగకపోవడంతో జూనియర్ వైద్యుల నిరసనలు ఉద్ధృతంగా కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో శుక్రవారం మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. జూనియర్ వైద్యులు- రాష్ట్ర ప్రభుత్వం మధ్య కొనసాగుతోన్న ఈ ప్రతిష్టంభనకు ముగింపు పలికేందుకు కేంద్రం జోక్యం చేసుకోవాలని జూనియర్ వైద్యులు కోరారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ తరఫున రాసిన నాలుగు పేజీల లేఖను ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డాకు సైతం పంపారు.అత్యంత కిరాతక దాడిలో బలైపోయిన తమ సహోద్యోగికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తద్వారా రాష్ట్రంలో భయం లేకుండా విధుల్లో పాల్గొని ప్రజలకు సేవలందించగలుగుతామని పేర్కొన్నారు. తమ నిరసనలు ప్రారంభమైనప్పటి నుంచి సంస్థాగత బెదిరింపులు, హింస, విధ్వంసాలు పెరిగాయంటూ పలు అంశాలను లేఖలో ప్రస్తావించారు. ఈ కష్ట సమయంలో కేంద్రం జోక్యం తమకు భరోసానిస్తుందని.. తమ చుట్టూ ఉన్న చీకటి నుంచి బయటపడే మార్గాన్ని చూపుతుందని విశ్వాసం వ్యక్తం చేస్తున్నట్లు లేఖలో పేర్కొన్నారు.కాగా వైద్యుల ఆందోళనల కారణంగా వైద్యసేవలకు ఆటంకం ఏర్పడటంతో 29మంది మృతి చెందడం

మిగతా 7లో..





# సీఎం సహాయనిధికి విరాళాల వెల్లువ



**హైదరాబాద్,సెప్టెంబర్13(జనంసాక్షి):** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని పలువురు కలిసి వరదసాయంపై తమవంతుగ ఆచెక్కులను అందచేశారు హిందూపూర్ టీడీపీ ఎమ్మెల్యే, హీరో బాలకృష్ణ చిన్న కుమార్తె తండ్రి తరఫున 50 లక్షల చెక్కును అందించారు. శుక్రవారం మధ్యాహ్నం.. బాలయ్య కుమార్తె తేజస్విని.. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వరదలు వచ్చాయి. బాధితులకు అండగా 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు బాలకృష్ణ. ఈ మేరకు ఆ వరద సాయం చెక్కును.. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తేజస్విని స్వయంగా అందించారు. నాన్న తరపున ఈ సాయం అందించినట్లు స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ఏపీకి కూడా 50 లక్షల సాయం ప్రకటించారు బాలయ్య. ఇదిలావుంటే ముఖ్యమంత్రి సహాయనిధికి ఎఎంఆర్ ఇండియా కంపెనీ రూ.కోటి విరాళంగా అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కంపెనీ ఎండీ మహేష్ కుమార్ రెడ్డి చెక్ ను అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళంగా వాక్సెన్ యూనివర్సిటీ అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన యూనివర్సిటీ వ్యవస్థాపకులు ప్రవీణ్ కె పూల చెక్ ను అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి వెస్టన్ కన్స్ట్రక్షన్ రూ.కోటి విరాళంగా అందించింది. సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి చెక్‌ను ఆర్.సుదర్శన్ రెడ్డి, ఏ.పీ. సంజయ్ రెడ్డిలు అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5 కోట్లు విరాళంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ అందించేసింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి చెక్‌ను అందజేసారు. మంత్రి పొంగులేని శ్రీనివాసులరెడ్డి, మరో సీనియర్ నేత జితేందర్ రెడ్డి సైతం ఈ సమావేశంలో ఉన్నారు.

# సెబీ నిబంధనలకు కట్టుబడి ఉన్నాను

కట్టుబడి ఉన్నానంటూ పేర్కొన్నారు. ఈ మేరకు తన భర్తతో ధావల్ బచ్‌తో కలిసి ఉమ్మడి ప్రకటనను విడుదల చేశారు. అదానీ గ్రూప్‌తో పాటు మరికొన్ని కార్పొరేట్ సంస్థల వ్యవహారంలో సెబీ చీఫ్‌పై (రావఎతి ఇఘ్రతివట) ఇటీవల ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్ కంపెనీలపై కావాలనే ఆమె నెమ్మదిగా దర్యాప్తు చేస్తున్నారని, ఇందుకు కారణం బచ్ గతంలో ఆ గ్రూప్‌లో పెట్టిన పెట్టుబడులు, ఒప్పందాలే కారణమని హిండెన్‌బర్గ్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఆపై కాంగ్రెస్ కూడా ఆమెపై విమర్శలు ఎక్కుపెట్టింది. ఐసీఐసీఐ బ్యాంక్ నుంచి వేతనం అందుకుంటున్నారని, అలాగే, మాధవి దర్యాప్తు చేస్తున్న కంపెనీల నుంచి ఆమె భర్త ధావల్ బచ్‌కు చెందిన కన్సల్టెన్సీ సంస్థ ఆదాయాలను ఆర్జిస్తోందన్నది ఆరోపణలు చేసింది.మహీంద్రా గ్రూప్ నుంచి ధావల్ బచ్ రూ.4.78 కోట్లు పొందారని కాంగ్రెస్ ఆరోపించగా.. సెబీ ఛైర్‌పర్సన్‌గా మాధవి నియామకానికి మూడేళ్ల ముందే ధావల్ తమ గ్రూప్‌లో చేరారని మహీంద్రా పేర్కొన్న సంగతి తెలిసిందే. డాక్టర్ రెడ్డీస్ కూడా తాము ధావల్ సేవలకు రూ.6.58 లక్షలు చెల్లించామని.. అది మాధవీ సెబీ ఛైర్‌పర్సన్ కాకమునుపేనని వివరించింది. తాము సెబీ నిబంధనలు/ఆదేశాల కిందకు ఎప్పుడూ రాలేదని పిడిలైట్ పేర్కొంది. అయితే, ఈ ఆరోపణలపై ఇంకా బచ్ స్పందించలేదంటూ హిండెన్‌బర్గ్ ఆరోపించిన వేళ.. ఈ ప్రకటన విడుదల చేయడం గమనార్హం. అందులో తమపై వచ్చిన ఆరోపణలపై అంశాల వారీగా ఇరువురూ వివరణ ఇచ్చారు. తమ ఆదాయపు పన్ను రిటర్నుల ఆధారంగా తమపై ఈ ఆరోపణలు చేశారని, వాటిని అక్రమ మార్గంలో సంపాదించడం వ్యక్తిగత గోప్యత ఉల్లంఘనతో పాటు, ఐటీ చట్టం ఉల్లంఘనే అవుతుందని పేర్కొన్నారు.

# కౌశిక్‌రెడ్డి ఇంటికెళ్లడంపై గాంధీ విచారం

అదుపులేని మనిషిని ఊరుమీదకు వదిలేశారు. అలాంటి వారి వల్లే అధికారాన్ని కోల్పోయాం. కౌశిక్‌రెడ్డి వల్ల కేసీఆర్ గొప్ప మనస్తత్వానికి, గతంలో చేసిన సేవలకు చెడ్డపేరు వస్తుందని గాంధీ అన్నారు.

# తెలంగాణకు మరో రెండు వందేభారత్‌లు

ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ధి చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ధి జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయో వృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.

# పోర్ట్ బ్లెయిర్ పేరు మార్పు

పేరును శ్రీ విజయపురంగా మార్చాలని నిర్ణయించాం. మునుపటి పేరు వలసవాద వారసత్వాన్ని సూచిస్తోంది. శ్రీ విజయపురం అనేది భారత స్వాతంత్ర్య పోరాటంలో సాధించిన విజయానికి ప్రతీక. నాటి పోరాటంలో అండమాన్ నికోబార్ పాత్ర ఎంతో ప్రత్యేకంఅని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. చరిత్రతో పాటు స్వాతంత్ర్య పోరాటంలోనూ అండమాన్ నికోబార్ దీవులది కీలక పాత్ర అని అమిత్ షా పేర్కొన్నారు. చోళ సామ్రాజ్యంలో నౌకదళ స్థావరంగా ఉన్న ఈ భూభాగం.. ప్రస్తుతం మన దేశ వ్యూహాత్మక, అభివృద్ధి ఆశయాలకు కీలక కేంద్రంగా పని చేస్తోందన్నారు. మన జాతీయ పతాకాన్ని మొట్టమొదటిసారిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇక్కడే ఎగరవేశారని గుర్తుచేశారు. వీర్ సావర్కర్‌తో పాటు అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులను బంధించిన సెల్యూలర్ జైలు కూడా ఇక్కడే ఉందన్నారు.

# మంకీపాక్స్‌కు టీకా

వ్యాధిపై పోరాటంలో ఇది కీలక అడుగు అని పేర్కొంది.బవేరియన్ నార్డిక్ సంస్థ అభివృద్ధి చేసిన ఎంపాక్స్ వ్యాక్సిన్‌ను వ్యాక్సిన్ అలయన్స్ గావీతోపాటు యూనిసెఫ్ వంటి సంస్థలు కొనుగోలు చేయొచ్చు. తయారీ సంస్థ ఒక్కటే కావడంతో ప్రస్తుతం పరిమిత సంఖ్యలోనే వీటి ఉత్పత్తి జరుగుతోంది. అయినప్పటికీ ముఖ్యమైన ప్రాంతాల్లో తక్షణమే ఈ వ్యాక్సిన్ అందించేందుకు ముమ్మర చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పిలుపునిచ్చింది. 18 ఏళ్ల వయసు పైబడిన వారికి ఈ వ్యాక్సిన్‌ను రెండు డోసుల్లో ఇవ్వాలి. అంతకంటే తక్కువ వయసు ఉన్నవారికి టీకా ఇచ్చేందుకు అనుమతి లేనప్పటికీ.. వ్యాధి ముప్పు అధికంగా ఉన్న ప్రాంతాల్లోని చిన్నారులు, యుక్తవయసు వారికి దీన్ని ఇవ్వవచ్చని డబ్ల్యూహెచ్‌వో వెల్లడించింది.

# వరద నష్టం రూ.10,320 కోట్లు తక్షణసాయం అందించండి

నష్టాన్ని పరిశీలించేందుకు ఢిల్లీ నుంచి వచ్చిన కేంద్ర అధికారుల బృందంతో సీఎం సమావేశమయ్యారు .విపత్తు నిధుల వినియోగం విషయంలో కేంద్రం అమలు చేస్తున్న కఠినమైన నిబంధనలు సడలించాలని అభిప్రాయపడ్డారు. ఖమ్మంకు మున్నేరు వాగు వల్ల వరద ముప్పును నివారించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మించడమే శాశ్వత పరిష్కారమని సీఎం అన్నారు. ఇప్పటి వరకు వివిధ శాఖల నుంచి అందిన సమగ్ర అంచనాల ప్రకారం రూ.10,320 కోట్ల నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు. ఇంకా పూర్తి వివరాలు రావాల్సి ఉందని తెలిపారు.ఇప్పుడున్న నిబంధనలు చూస్తే.. తెలంగాణ రాష్ట్రం మొత్తం మునిగిపోయినా ఎన్డీఆర్‌ఎఫ్‌లో అందుబాటులో ఉన్న రూ.1350 కోట్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం వాడుకునే పరిస్థితి లేదని ముఖ్యమంత్రి.. కేంద్ర బృందం దృష్టికి తెచ్చారు. ఒక కిలోమీటరు రోడ్డు దెబ్బతింటే కేవలం రూ.లక్ష ఖర్చు చేయాలని రేట్లు నిర్ణయించారని, ఫలితంగా తాత్కాలిక మరమ్మతులు కూడా చేపట్టే పరిస్థితి లేదని వివరించారు. రాష్ట్రంలో జరిగిన అపార నష్టంతోపాటు ఇక్కడ అమల్లో ఉన్న ఎస్ఎస్ఆర్ రేట్ల వివరాలను కూడా కేంద్ర ప్రభుత్వానికి నివేదిస్తామని.. వాటిని పరిశీలించి విపత్తు సాయం ఇతోధికంగా అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణలో వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కేంద్ర బృందాన్ని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. రాష్ట్రంలో వరద నష్టం అంచనాపై సచివాలయంలో కేంద్ర బృందంతో ఆయన సమావేశమయ్యారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలన్నారు. రాష్ట్రంలో జరిగిన వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. నిబంధనలు లేకుండా తక్షణ సాయం నిధుల విడుదలకు విజ్ఞప్తి చేశారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. తెలంగాణలో వరదల వల్ల తీవ్ర నష్టం సంభవించిన దృష్ట్యా ఎలాంటి నిబంధనలు లేకుండా తక్షణ సాయం విడుదల చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర బృందాన్ని కోరారు. రాష్ట్రంలో వరద నష్టాన్ని అంచనా వేసేందుకు వచ్చిన కేంద్ర బృందంతో ఆయన సచివాలయంలో శుక్రవారం భేటీ అయ్యారు. వరదల నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. వరదల నివారణకు శాశ్వత నిధి ఏర్పాటు చేయాలన్నారు. శాశ్వత పరిష్కారానికి కార్యాచరణ ఉండాలని.. వరద నష్టాన్ని కేంద్ర బృందం దృష్టికి తీసుకెళ్లారు. మున్నేరు వాగుకు రిటైనింగ్ వాల్ నిర్మిస్తే వరద సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చెప్పారు. కాగా, రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాలు, వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు.. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ సలహాదారు కల్నల్ కేపీ సింగ్ నేతృత్వంలోని ఆరుగురు సభ్యుల బృందం ఖమ్మం జిల్లాలో పర్యటించింది. ఖమ్మం నగరంతో పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లో రెండు బృందాలుగా వీడి సభ్యులు పర్యటించి నష్టం అంచనా వేశారు. ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లి, కాల్వొడ్డు, బొక్కలగడ్డ, ప్రకాష్ నగర్, మోతీ నగర్‌లోని రాజీవ్ గృహకల్పలో ఓ



బృందం పర్యటించింది. అటు, రెండో బృందం నగరంలోని దానవాయిగూడెం, తల్లంపాడు - తెల్దారుపల్లి, ఖమ్మం రూరల్ మండలంలోని తనగంపాడు, ప్రకాష్ నగర్‌లో పర్యటించి వరద నష్టాన్ని అంచనా వేసింది. వరద కారణంగా కోతకు గురైన పొలాలు, ఇసుక మేటలు వేసిన పొలాలను కేంద్ర బృందం పరిశీలించింది. వరద నష్టంపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు.తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలకు దాదాపు రూ.5 వేల కోట్లకు పైగా నష్టం వాటిల్లినట్లు ప్రభుత్వం ప్రాథమిక అంచనా వేసింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో రహదారులు పూర్తిగా దెబ్బతినగా.. దాదాపు దీని నష్టం రూ.2 వేల కోట్లకుపైగానే ఉంటుందని అధికారులు తెలిపారు. వంతెనల ధ్వంసంతో మరో రూ.700 కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నారు. పంచాయతీ రోడ్లు, మిషన్ భగీరథ పైపులైన్ల పునరుద్ధరణకు దాదాపు రూ.200 కోట్లు అవసరం అవుతాయని అధికారులు లెక్కగడుతున్నారు. వరదల కారణంగా ట్రాన్స్‌కోకు భారీ నష్టం వాటిల్లిందని అన్నారు. అటు, విద్యుత్ స్తంభాలు, సబ్ స్టేషన్ల రిపేర్ల కోసం దాదాపు రూ.150 కోట్లకు పైగానే నిధులు అవసరం అవుతాయన్నారు. అటు, ఏపీ సీఎం చంద్రబాబుతోనూ కేంద్ర బృంద సభ్యులు గురువారం భేటీ అయ్యారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో పర్యటించిన బృంద సభ్యులు వరద నష్టంపై అంచనా వేశారు. వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని సీఎం చంద్రబాబు కేంద్ర బృందాన్ని కోరారు. వరదల వల్ల ప్రాథమికంగా రూ.6,882 కోట్ల మేర నష్టం వాటిల్లిందని కేంద్రానికి ఇటీవల నివేదిక అందించారు. ఈ సమావేశంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి పాల్గొన్నారు.

### ప్రజాపాలన దినోత్సవంలో భాగస్వామ్యంకండి

**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కార్యక్రమాలకు హాజరుకావాలంటూ నలుగురు కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, కేంద్ర గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం లేఖలు పంపించారు. 1948, సెప్టెంబరు 17న తెలంగాణలో ప్రజాస్వామిక పాలన శకం ఆరంభమైన సందర్భాన్ని పురస్కరించుకొని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ముఖ్యమంత్రి వెల్లడించారు. నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో జరిగే కార్యక్రమానికి హాజరుకావాలని కేంద్ర మంత్రులను ముఖ్యమంత్రి కోరారు.

### ప్రభుత్వాన్ని అస్థిరపరిచే శక్తులపై ఉక్కుపాదం

చేశారు. 3 రోజులుగా ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన ప్రస్తుతం రాష్ట్ర పరిస్థితులపై స్పందించారు. అధికారం కోల్పోయామనే అక్కసుతో కొందరు కొందరు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని మండిపడ్డారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ఇబ్బంది కలిగిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీ జితేందర్‌ను ఆదేశించారు. రాజకీయ కుట్రలు సహించేది లేదని.. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతీసే పనిలో బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. హైదరాబాద్‌లోని ట్రై కమిషనరేట్లలో శాంతిభద్రతల విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని.. లా అండ్ ఆర్డర్‌కు విఘాతం కలిగిస్తే ఎంతటివారైనా ఉపేక్షించొద్దని డీజీపీ పోలీసులను ఆదేశించారు. ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ వివాదాన్ని దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ సీపీలతో ఆయన సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, తెలంగాణలో పరిస్థితిని చెడగొట్టేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోవద్దని.. రాష్ట్ర ప్రతిష్టను ఎట్టిపరిస్థితుల్లోనూ కాపాడాలని అన్నారు.కాగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య తలెత్తిన వివాదం క్రమంలో గురువారం నుంచి నగరంలో ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. గురువారం పాడి కౌశిక్ రెడ్డి ఇంటిపై గాంధీ అనుచరులు దాడికి పాల్పడగా.. బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తకుండా పోలీసులు భారీగా మోహరించారు. బీఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశానికి పిలుపునిచ్చిన క్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు సహా ఇతర నేతలను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. హైదరాబాద్ కోకాపేటలోని హరీష్ నివాసం వద్ద పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ప్రజలను సైతం ఎవరినీ కలవనీయడం లేదు. హరీష్ రావును కలిసేందుకు వచ్చిన ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను సైతం అడ్డుకున్నారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. 'మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి పడగొడతామని బీఆర్ఎస్, బీజేపీలు పదేపదే చెప్పాయి. అయితే, కేసీఆర్ లక్కీ నెంబర్ మా దగ్గర ఉన్నందున ప్రభుత్వానికేమీ ఢోకా లేదు. ఉప ఎన్నికలొస్తాయని బీఆర్ఎస్ మైండ్ గేమ్ ఆడేందుకు యత్నిస్తోంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. ప్రభుత్వం చేసే మంచి పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే ప్రభుత్వం కూలిపోతుందని మాట్లాడుతున్నారు. మేం నిబంధనల ప్రకారమే నడుచుకున్నాం.' అని రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టేలా రకరకాల కుట్రలకు తెరలేపుతున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడే విషయంలో సీరియస్‌గా వ్యవహరించాలని డీజీపీకి సూచించారు. తాజాగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు పోలీసులు షాక్ ఇచ్చారు. పాడి కౌశిక్ రెడ్డిపై కేసు నమోదు చేశారు. అడిషనల్ ఎస్పీ రవి చందన్ ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. పోలీసుల విధులకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆటంకం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు రాయదుర్గం పోలీసులు కేసు నమోదు చేశారు.

### ట్రాఫిక్ వాలంటీర్లుగా ట్రాన్స్ జెండర్లు

ఈ క్రమంలోనే వాహనదారులకు ట్రాఫిక్ కష్టాలు తగ్గించేందుకు.. వాహనాలు సాఫీగా సాగేందుకు.. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త ఆలోచన చేస్తున్నది. హైదరాబాద్ సిటీలో ఫుట్ పాత్ ల అభివృద్ధి, క్లీనింగ్, పరిశుభ్రత, ట్రాఫిక్ అంశాలపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా కొన్ని సూచనలు చేశారు. ట్రాఫిక్ స్ట్రీమ్ లైన్ చేయటంలో.. ట్రాన్స్ జెండర్లను వాలంటీర్లుగా ఉపయోగించుకునే అంశాన్ని పరిశీలించాలని ఉన్నతాధికారులకు సూచించారు. హోంగార్డ్స్ తరహాలో వారికి ఉపాధి అవకాశాలను కల్పించే అంశంపై పరిశీలన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ట్రాఫిక్ వాలంటీర్లుగా సేవలు అందించేందుకు ఆసక్తిగా ఉన్న ట్రాన్స్ జెండర్ల వివరాలు సేకరించాలని.. వారి అభిప్రాయాలు తీసుకోవాలని కోరారు సీఎం రేవంత్ రెడ్డి. ఆర్ అండ్ బీ టెండర్లు పొంది పనుల్లో నిర్లక్ష్యం వహించిన కాంట్రాక్టర్లను ఉపేక్షించొద్దన్నారు సీఎం. ఎట్టి పరిస్థితుల్లో గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని స్పష్టం చేశారాయన. పనులు చేయని కాంట్రాక్టర్లకు సంబంధించి పూర్తిస్థాయి రిపోర్ట్ 15రోజుల్లోగా అందించాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. తప్పుడు రిపోర్ట్ లు ఇస్తే అధికారులపైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

# స్నేహితులకు రెడ్‌కార్పెట్లు సామాన్యులకు అవమానాలు

వారికి రెడ్ కార్పెట్ పరుస్తారు. చిన్న వ్యాపారులు మాత్రం నోట్ల రద్దులు, పన్ను దోపిడులు, జీఎస్టీలను ఎదుర్కొంటున్నారు. చివరికి అవమానాలు కూడా వారికే అంటూ దుయ్యబట్టారు. కాంగ్రెస్ అధికార ప్రతినిధి సుప్రియా శ్రీనాథే మాట్లాడుతూ భాజపా తన సభ్యత డ్రైవ్‌లో భాగంగా ఓ సమావేశాన్ని నిర్వహించింది. అన్ని వర్గాల వారిని ఆహ్వానించి మరీ అవమానపరిచారు. భాజపా తమిళనాడు అధికారిక హ్యాండిల్ రెండు వీడియోలను రహస్యంగా రికార్డ్ చేసి షేర్ చేశారు. ఇది వారిని అవమానించినట్లే ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వాధి కారులకు చెప్పుకోకపోతే వారికి కావలసిన విధానపరమైన రూపకల్పనలు ఎలా జరుగుతాయని ప్రశ్నించారు.ఈ వీడియోపై తీవ్ర వ్యతిరేకత వస్తుండటంతో తమిళనాడు భాజపా చీఫ్‌కె అన్నామలై బహిరంగ క్షమాపణలు చెప్పారు.

# పంజాబ్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్ఐఏ దాడులు

కమిషన్ గోడపై ఖలిస్థాన్ జెండాలు వేయడం, హ్యాండ్ గ్రెనేడ్‌లు విసిరి నిరసన తెలిపారని ఎన్ఐఏ ఎఫ్ఐఆర్‌లో పేర్కొంది. గతేడాది ఒట్టావాలోని హైకమిషన్‌పై దాడి తర్వాత భారత్, కెనడా మధ్య సంబంధాల్లో చీలిక ఏర్పడింది. ఈ విషయం ఎంతగా పెరిగిందంటే, భద్రతను పేర్కొంటూ కెనడాలోని 41మంది దౌత్యవేత్తలను భారత్ వెనక్కి పిలిపించింది,దీనికి ప్రతిస్పందన గా కెనడా కూడా తన దౌత్యవేత్తలను వెనక్కి పిలిపించింది. కొంతకాలం తర్వాత ఇరు దేశాల మధ్య సంబంధాలు సాధారణ స్థితికి వచ్చాయి. హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్యకు భారత్‌పై నిందలు వేయాలని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో ప్రయత్నిం చడంతో ఈ నిరసనలు చెలరేగాయి.

సమయం మాత్రం సరిగా లేదు. ఈడీ కేసులో బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ అరెస్టు చేయడం సమంజసం కాదని కోర్టు వ్యాఖ్యానించింది. ప్రతీ వ్యక్తికి 'బెయిల్ అనేది నిబంధన.. జైలు మినహాయింపు'గా ఉండాలి అని మరోసారి వెల్లడించింది. సీబీఐ పంజరంలో చిలుక కాదని నిరూపించుకోవాలని వ్యాఖ్యానించింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరుచేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు దిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తంచేయడంతో మరుసటి రోజే దిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, ఈడీ కేసులో రౌస్ అవెన్యూ కోర్టు నుంచి బెయిల్ వచ్చిన వెంటనే సీబీఐ ఆయనను అరెస్టు చేసింది. దీంతో ఈడీ కేసులో ఊరట లభించినప్పటికీ.. ఆయన సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉండాల్సి వచ్చింది. ఇప్పటికే ఈ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విడుదలయ్యారు.

విభజన శక్తులపై పోరాటం కొనసాగిస్తాను

ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ తిహాడ్ జైలు నుంచి విడుదలయ్యారు. దిల్లీ మద్యం విధానం కేసులో మనీలాండరింగ్ ఆరోపణలతో అరెస్టయిన ఆయనకు శుక్రవారం సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.అనంతరం విడుదలకు అవసరమైన ప్రక్రియ పూర్తి కావడంతో

# కేజ్రీవాల్‌కు బెయిల్

బెయిలు మంజూరైన కొన్ని గంటల వ్యవధిలోనే ఆయన జైలు నుంచి బయటకు వచ్చారు. ఆప్ శ్రేణులు, కేజ్రీవాల్ అభిమానులు జైలు వద్దకు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయనకు స్వాగతం పలికారు. వర్షం కురుస్తుండగా.. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన వారందరికీ కేజ్రీవాల్ అభివాదం చేస్తూ కనిపించారు.

**విభజన శక్తులపై పోరాటం.. కేజ్రీవాల్**

ఈ సందర్భంగా కేజ్రీవాల్ మాట్లాడుతూ.. "ఇంత వర్షంలోనూ పెద్ద సంఖ్యలో వచ్చినందుకు మీ అందరికీ ధన్యవాదాలు. నా జీవితం దేశానికే అంకితం. లైఫ్‌లో ఎన్నో ఇబ్బందులు, కష్టాలు ఎదుర్కొన్నా. సత్యమార్గంలోనే నడిచినందు వల్లే దేవుడి ఆశీస్సులు ఉన్నాయి. నన్ను జైలులో పెట్టి మనో ధైర్యాన్ని దెబ్బతీద్దామని కొందరు అనుకున్నారు. కానీ, నేను జైలు నుంచి బయటకు వచ్చాక నా మనోధైర్యం 100 రెట్లు పెరిగింది. భగవంతుడు చూపిన మార్గంలోనే నడుస్తూ.. దేశానికి సేవ చేస్తూనే ఉంటాను. దేశాన్ని విభజించేందుకు ప్రయత్నించే శక్తులపై పోరాటం కొనసాగిస్తాను" అని తెలిపారు. కేజ్రీవాల్‌కు స్వాగతం పలికేందుకు జైలుకు వచ్చిన వారిలో ఆయన సతీమణి సునీతా కేజ్రీవాల్, పంజాబ్ సీఎం భగవత్ మాన్, దిల్లీ మంత్రి అతిశీ, మాజీ మంత్రి మనీశ్ సిసోదియా తదితరులు ఉన్నారు.

**కేజ్రీవాల్‌కు బెయిల్‌పై ఆప్ ఆనందం**

మద్యం విధానానికి సంబంధించిన అవకతవకల వ్యవహారంలో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు బెయిల్ లభించడంపై ఆప్ హర్షం వ్యక్తం చేసింది. సత్యమేవజయతే అంటూ ఎక్స్ వేదికగా స్పందించింది. నిజానికి సమస్యలు ఎదురవ్వొచ్చు. కానీ ఓడిపోదు అని ఆప్ నేత అతిశీ వ్యాఖ్యానించారు. అసత్యాలు, కుట్రలకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో సత్యం మళ్లీ గెలిచిందని దిల్లీ మాజీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోదియా అన్నారు. ఆప్ కుటుంబానికి అభినందనలు. ఇంతకాలం దృఢ వైఖరి ప్రదర్శించినందుకు ధన్యవాదాలు.ఇతర నేతలు కూడా త్వరగా విడుదల కావాలని కోరుకుంటున్నాను. అరవింద్ కేజ్రీవాల్ వంటి నిజాయతీపరుడు, దేశభక్తుడు మరొకరు లేరని రుజువైందని కేజ్రీవాల్ సతీమణి సునీత అన్నారు. ఆయన్ను అరెస్టు చేసేందుకు భాజపా ఎన్నో కుట్రలు చేసింది. ప్రజల జీవితాలను మెరుగు పర్చేందుకు కృషి చేస్తోన్న వ్యక్తిని జైల్లో పెట్టారు. ప్రజాస్వామ్య చరిత్రలో ఇంతకంటే పాపం ఇంకోటి లేదు. ఈ రోజు నేను సుప్రీంకోర్టు, రాజ్యాంగం, బాబా సాహెబ్ అంబేద్కర్‌కు సెల్యూట్ చేస్తున్నాను. అబద్దాలు బయటపడ్డాయి. ఈడీ కేసులో ఆయన విడుదలను అడ్డుకోవడానికి సీబీఐ అరెస్టు చేసిందని సుప్రీంకోర్టుకు అర్థమైంది. ప్రజల ప్రార్థనలకు నేడు సమాధానం లభించిందని మనీశ్ సిసోదియా వ్యాఖ్యానించారు. ఇప్పుడు ఆప్ మరింత బలం పుంజు కుంటుంది. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నా. కేజ్రీవాల్‌కు స్వాగతం. సుప్రీంకోర్టు తీర్పుకాపీని పూర్తిగా చదివిన తర్వాత మా తదుపరి వ్యూహాన్ని సిద్ధం చేసుకుంటాం. దేశంలో, దిల్లీలో సంతోషం కనిపిస్తోంది. హరియాణా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్ పార్టీకి నాయకత్వం వహిస్తారని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా అన్నారు. సుప్రీంకోర్టు కేజ్రీవాల్‌కు షరతులతో కూడిన బెయిల్ ఇచ్చింది. దీంతో జైల్ వాలా సీఎం కాస్తా.. బెయిల్ వాలా సీఎం అయ్యారు. దిల్లీ ప్రజలు కోరుతున్నట్టు సీఎం పదవికి ఆయన రాజీనామా చేయాలి. కాకపోతే ఆయనకు ఏ మాత్రం నైతికత కూడా లేదు కాబట్టి ఆ పని చేయరు. ఆరోపణలు వచ్చిన వ్యక్తులు రాజీనామా చేయాలని కేజ్రీవాలే చెప్పేవారు. ఇప్పుడు ఆయన ఆరు నెలలు జైల్లో ఉండి వచ్చారు. ఆయన నిందితుడి కేటగిరీలో ఉన్నారని భాజపా వ్యాఖ్యానించింది.

# భారాస నేతల హౌజ్ అరెస్ట్

దారుణంగా రాష్ట్ర పరిస్థితులు తయారయ్యాయి.కోమటి రెడ్డి వెంకటరెడ్డి రెచ్చగొట్టే విధంగా మాట్లాడారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కొట్టాలని చెప్పడం దారుణం. ఫిరాయింపులపై ఢిల్లీలో ఒక మాట గల్లీలో ఒక మాట మాట్లాడుతున్నాడు. ఎన్నిక లేకున్నా పీఏసీ ఛైర్మన్ ను నియమించి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం దుర్మార్గం. డీజీపీ పదవి చాలా ఉన్నతమైంది. ఆదర్శంగా ఉండాల్సిన డీజీపీ.. రాజకీయ కుట్రలో భాగమై ప్రతిపక్షాల గొంతును నొక్కాలని చూడాలను కుంటున్నారు. రాహుల్ గాంధీ దేశం బయట స్వేచ్ఛ స్వాతంత్ర్యాల గురించి పాఠాలు చెప్పడం కాదు. తెలంగాణలో ఏం జరుగుతుందో చూడాలన్నారు. ఊజ్యాంగ హక్కులను ఉల్లంఘించి పార్టీ ఫిరాయింపులు జరిగాయి. పీఏసీ ఛైర్మన్ నియామకం కూడా అలాగే జరిగింది. మీరు మాపై విసిరే రాళ్లే అధికారంలోకి బీఆర్ఎస్ రావడానికి పునాది రాళ్లు. 16వ ఆర్థిక సంఘం గురించి మీరు తప్పుడు లెక్కలు చెబితే, మేము బాధ్యతాయుతంగా బలమైన వాదనను వినిపించాం. ఆంధ్రా నాయకుల మీద రేవంత్ రెడ్డి కపట ప్రేమ వలకబోస్తున్నారు. చిన్న జీయర్ స్వామిని, యాదాద్రి నిర్మాణానికి ప్లాన్ ఇచ్చిన ఆనంద సాయిని ఆంధ్రోడు అని రేవంత్ అన్నారు. మరి దానికి ఏమని సమాధానం చెబుతారు. పీఏసీ ఛైర్మన్ పదవికి ఎన్నిక జరిగిందని రేవంత్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. ఎలక్షన్ కాదు, సెలక్షన్ ద్వారా ఇది జరిగింది. కరీంనగర్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో నీ పెత్తనం ఏంటని అరికెపూడి గాంధీ.. కౌశిక్ రెడ్డిని ప్రశ్నించారు. దానికి సమాధానంగానే కౌశిక్ రెడ్డి మాట్లాడారు తప్పా? సెటిలర్ల మీద కౌశిక్ కామెంట్ చేయలేదు. ముందు రెచ్చగొట్టింది గాంధీ. ఆయనకు చెప్పిన సమాధానం అది'అని హరీశ్ రావు తెలిపారు. గురువారం జరిగిన తొక్కిసలాటతో తనకు భుజం నొప్పి మొదలైందని.. డాక్టర్లు ఎమ్మారై స్కాన్‌తీసి 15రోజులపాటు ఫిజియోథెరపీ సూచించారని హరీశ్ వివరించారు.

**ఎమర్జెన్సీ రోజులు అమలవుతున్నాయి :కేటీఆర్**

రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలను పోలీసులు ఎక్కడికక్కడ హౌస్ అరెస్టులు, గృహ నిర్బంధాలు చేయడంపై ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్న బీఆర్ఎస్ నేతలను అర్ధరాత్రి వరకు అక్రమ అరెస్టులు చేసి.. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా హౌస్ అరెస్టులు చేస్తారా? అంటూ ఆయన ధ్వజమెత్తారు. ప్రజాపాలనలో ప్రతిపక్షాలు మీటింగ్ పెట్టుకోవడానికి కూడా అనుమతి లేదా? అని నిలదీశారు. ఇందిరమ్మ రాజ్యం అంటూ ఆనాటి ఎమర్జెన్సీ రోజులను అమలు చేస్తున్నారని కేటీఆర్ దుయ్యబట్టారు. బీఆర్ఎస్ సమావేశం పెట్టుకుంటే ముఖ్యమంత్రికి వెన్నులో వణుకెందుకని కేటీఆర్ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నేతలంటే సర్కారుకు ఎందుకింత భయమో చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతల్ని గృహనిర్బంధం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని కేటీఆర్ చెప్పారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఇంటిపై దాడి చేసిన అరికెపూడి గాంధీ అనుచరులైన కాంగ్రెస్ గూండాలను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. దాడి చేసిన వారిని వదిలేసి బీఆర్ఎస్ నేతలను అరెస్ట్ చేయడం ఈ ప్రభుత్వం దిగజారుడు విధానాలకు నిదర్శనమని మండిపడ్డారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని.. బీఆర్ఎస్ నేతలపై ప్రభుత్వం జులుం చేయడాన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించమన్నారు. అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ తీరును రాష్ట్ర ప్రజలంతా గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు. ప్రశ్నిస్తే చాలు ప్రజాప్రతినిధులపై కూడా దాడులకు తెగబడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో గతంలో ఎప్పుడూ లేని విధంగా ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులకు దిగే సంస్కృతిని తీసుకొచ్చారని మండిపడ్డారు. తెలంగాణ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేలా ప్రవర్తిస్తామంటే బీఆర్ఎస్ సహించదని స్పష్టం చేశారు. ప్రజలు అన్ని విషయాలు గమనిస్తున్నారని.. సమయం వచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీకి కచ్చితంగా బుద్ధి చెబుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అక్రమంగా ముందస్తు అరెస్టులు చేసిన తమ పార్టీ నేతల్ని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కాగా హరీశ్‌రావు నివాసం లోపలికి వెళ్లకుండా మాజీ మంత్రి సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోతు కవితను పోలీసులు అడుకున్నారు. దీంతో వారు అక్కడే బైఠాయించి నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిద్దరినీ కూడా అరెస్ట్ చేసి అక్కడి నుంచి తరలించారు.

## డాక్యుమెంట్ పోయినవి

నా డాక్యుమెంట్ పోయినవి **మలఖేడ్ మహేష్ కుమార్** తండ్రి : **మలఖేడ్ మల్లికార్జున్,** నారాయణపేట జిల్లా కేంద్రంలో 14 08 2024 నాడు మా ఇంటి నుండి అంబేద్కర్ చౌరస్తా మార్గమధ్యంలో నా యొక్క స్థలం సంబంధించిన డాక్యుమెంటు పోయినది, డాక్యుమెంటు నెంబర్ 2723/2024 పోయినవి.దొరికిన వారు 94404 99998 సెల్‌నెంబర్‌కు తెలియజే యుగలరు

# దళిత యువకుడిపై దాడి

- యువకుడు కిడ్నాప్.. హత్యాయత్నం
- నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ డిమాండ్



వికారాబాద్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : వాళ్లు ప్రేమించుకున్నారు. విషయం కుటుంబ పెద్దలకు తెలిసింది. ఇంకేముంది కులం తక్కోడని కిడ్నాప్ చేసి చిత్రవధ చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటనవికారాబాద్ జిల్లా యాలాల మండలం ఎనికెపల్లి గ్రామంలో జరిగింది. ఈ మేరకు యాలాల పోలీసులకు బాధితుని తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన దళిత యువకుడు నట్టల మనోహర్ ను ఒక కాలేజీ దగ్గర నుంచి కిడ్నాప్ చేసి ఒక రహస్య ప్రదేశానికి తీసుకువెళ్లి అదే గ్రామానికి చెందినఅగ్రకులానికి చెందిన బీటి రాజేందర్,బీటి మహేందర్,భాస్కర్ గౌడ్,చెలుక బాలరాజ్ రాము,శ్రీనివాస్ కిడ్నప్ చేసి ఇనుప రాడ్ లు,కట్టెలతో దాడి చేసి హత్యాయత్నం చేశారు. ఒక సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలిక మనోహర్ ప్రేమించుకున్నట్లు తెలుస్తుంది. మైనర్ బాలిక మొబైల్ లో చాటింగ్ వ్యవహారం వీరి గుట్టు రట్టు చేసినట్లు తెలిసింది దీంతో అగ్రవర్గాల వారు ఒక పథకం ప్రకారం మనోహర్ ను కిడ్నాప్ చేసి దాడికి పాల్పడ్డారు. అగ్రవర్గాలవారు దాడి దెబ్బలకు తట్టుకోలేక బాధితుడు మనోహర్ పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు . ప్రస్తుతం బాధితుడు మనోహర్ వికారాబాద్ లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయమై బాధితులు కుటుంబ సభ్యులు బీటి రాజేందర్, బీటీ మహేందర్ వీరిని మా కొడుకును ఎందుకు కొట్టారని అడిగితే మీరేం చేసుకుంటారు. చేసుకోపోండి మాకు అన్ని తెలుసు అని, ఫోన్ చేసి బెదిరిపులకు పాల్పడుతున్నారు. దళిత మహిళలను చూడకుండా నానా బూతులు తిడుతూఅవమాన పరచడం జరిగింది.దళిత మనోహర్ని కిడ్నాప్ చేసి దాడి చేసి చంపడానికి ప్రయత్నించిన నిందితుల పై చట్టపరమని చర్యలు తీసుకొని,కఠినంగా శిక్షించాలి అని ఆ కుటుంబానికి రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కెవిపిఎస్ డిమాండ్ చేసింది.నిందితు లపై చట్ట పరం అయినా చర్యలు తీసుకొని ఆధ్వర్యం కెవిపిఎస్ లో ఎస్పీ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళనచేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు మల్కయ్య పకీరప్ప,దస్తప్ప అనంతప్ప పాల్గొన్నారు.




## మోర్తాడ్ సొసైటీలో
# రైతుల హైరానా !

- పరిసర ప్రాంత రైతులకు ఓటిపి అందించడంలో కాలయాపన




ఆర్మూర్, సెప్టెంబర్ 13 ( జనం సాక్షి): ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పనితీరు లోపాయమయంగా మారింది. రైతులకు ఆదర్శంగా పూర్తి బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన సహకార సంఘాలు కొందరి అధికారులతో నిర్వీర్యం అవుతున్నాయి. వరి ధాన్యం కొంటే కమిషన్ వస్తుందని పోటీపడుతున్న సంఘాలు, విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను రైతులకు విక్రయించడానికి ముందుకు రాకపోవడం చర్చంశనీయం అవుతుంది.సహకార సంఘాల్లో ఆడిట్ లెక్కలు జరుగుతున్న, సొసైటీలో అవకతవకలపై, అక్రమాలకు మాత్రం అంతే లేకుండా పోతుంది. ఆర్మూర్ డివిజన్ పరిధిలో పడగల్, తాళ్లరాంపూర్, ఎర్గట్ల మండలాలలో గతంలో జరిగిన పరిణామాలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ఆర్మూర్ డివిజన్ పరిధిలో పలు సొసైటీల్లో అవినీతి రాజ్యమేలుతే,మరికొన్ని సొసైటీలో రైతులకు వివిధ కారణాలను చూపుతూ వేధింపులకు గురి చేస్తున్నారు.మోర్తాడ్ మండల కేంద్రంలోని గల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో విలీన గ్రామాలైన తిమ్మాపూర్,పాలెం,ఒడ్యాట్, దోన్ పాల్.గాండ్లపెట్, గ్రామాలకు చెందిన రైతులు సహకార సంఘం సభ్యులుగా ఉన్నారు.పంట రుణం తీసుకున్న మొత్తం రైతులు 140 కాగా ప్రభుత్వం వీరికి రెండు లక్షల లోపు రుణ మాఫీ చేయడం జరిగింది.మొదటి విడతగా ఒక లక్ష లోపు ఉన్న రైతులు 35 వీరికి లక్షల్లో రూ. 16,97,599 మాఫీ కావడం జరిగింది.రెండవ విడతగా 1 లక్ష 50 వేల లోపు వ్యవసాయ రుణం ఉన్న 61 మంది రైతులకు గాను లక్షల్లో రూ. 17,31,342 మాఫీ కావడం జరిగింది. మూడవ విడతగా రెండు లక్షల లోపు వ్యవసాయ రుణం ఉన్న రైతులు 44 మంది రైతులకు గాను లక్షల్లో రూ.35,66,419 రైతులకు మాఫీ చేయడం జరిగింది.నూతనంగా రైతులకు 23 లక్షల రుణం సహకార సంఘం నుండి రైతులకు అందజేశారు. రుణ మాఫీ జరిగిన రైతులు ఇతర బ్యాంకులలో వ్యవసాయ రుణానికి పోతే అక్కడ లాగిన్ చేయగానే ఆధార్ లింక్ ఉన్న వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శికి ఓటిపి రావడం జరుగుతుంది. ఓటిపి రైతులకు చెప్పకపోవడంతో రైతులు చెప్పులు అరిగేలా సొసైటీ చుట్టూ తిరుగుతూ విసుగు చెందుతున్నారు. రైతులకు సహకారం అందించాల్సిన కార్యదర్శి ఓటిపిని అందించడంలో కాలయాపన చేస్తున్నారు.చరవాణిలో సైతం సమాధానం చెప్పడం చెప్పకపోవడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.రైతులకు చిన్నపాటి విషయాల్లో అలసత్వం వహించడంతో సొసైటీలో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శిపై నజర్ వేయాల్సిందిగా విలీన గ్రామాల రైతులు కోరుతున్నారు.

# హైడ్రాకు మేం వ్యతిరేకం కాదు

- పక్షపాత ధోరణి వహిస్తే ఊరుకోం
- ఎమ్మెల్యే పవార్ రామరావు పటేల్



భైంసా, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన హైడ్రాకు బిజెపి వ్యతిరేకం కాదని ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం బైంసాలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పక్షపాత ధోరణి వహిస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. హైడ్రాలో రాజకీయ నాయకులకు, ధనవంతులకు, వదిలి పెడుతూ పేదలకు అన్యాయం చేస్తే సహించమన్నారు. చెరువుల అక్రమణల్లో తప్పు చేసిన వారందరికీ శిక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. అదేవిధంగా పేదలకు పరిహారం ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. హైడ్రా పక్షపాతంగా వ్యవహరిస్తే బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు చేపడతామన్నారు. అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదే విషయాన్ని నిన్న బీజేఎల్పి సమావేశంలో చర్చించడం జరిగిందన్నారు. పేదలకు బియ్యం ఇచ్చేది కేంద్ర ప్రభుత్వమే, అందరికీ రేషన్ కార్డులు ఇస్తే కేంద్రం సరుకులు ఇవ్వడానికి సిద్ధంగా ఉందన్నారు.అప్పటి బి ఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు రేషన్ కార్డు ఇవ్వకుండా పది సంవత్సరాలుగా వారి కడుపు కొట్టిందన్నారు.

# శాంతి భద్రతలతోపాటు వైద్య శిబిరాలు అభినందనీయం

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- జిల్లా పోలీసు శాఖ ఆద్వర్యంలో మానాలలో ఉచిత వైద్య శిబిరం



రుద్రంగి సెప్టెంబర్ 13 (జనం సాక్షి) : రుద్రంగి మండలం మానాలలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఆరోగ్య శాఖ,అశ్విని హాస్పిటల్ ,రెనే హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయగా,ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాష్ట్ర యూనియన్ కోపరేటివ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా,ఎస్పీ అఖిల్ మహాజన్ శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... మారుమూల గ్రామ ప్రజలకు మేము ఉన్నాం అంటూ భరోసా కల్పిస్తూ వారికి సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా అభినందనియమని కొనియాడారు. ఈగ్రామాలు ఆరోగ్యం ఉన్నపుడే అభివృద్ధి సాధ్యమని, మారుముల ప్రాంతం మైన మానాల చుట్టూ ప్రక్కల గ్రామాలకు గతంలో ఏదైనా సమస్య తలెత్తుతే ఒకక్కారు ఇద్దరు తప్ప ఎవరురని పరిస్థితి నుండి ప్రస్తుతం మేము ఉన్నాం అంటూ మానాల చుట్టుపక్కల గ్రామాలకు భరోసా జిల్లా అధికార యంత్రాంగం కల్పించిందని వివరించారు. పోలీస్ శాఖ అనగానే శాంతి భద్రతల పరిరక్షణ ఒక్కటే తప్ప ఇతరత్రా సమస్యలు దూరంగా ఉంటుందని అనే ముద్ర నుండి సామాజిక రుగ్మతలు రూపుమముతూ ఏదైనా సమస్యలు తలెత్తుతే మేము ఉన్నాం అంటూ సామాజిక సేవకులు అందిస్తు జిల్లా ప్రజలకు భరోసా కల్పిస్తున్న జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలోని జిల్లా పోలీస్ యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మానాల గ్రామంతో చిన్నప్పటి నుండి మంచి అనుబంధం ఉందని, మానాల చుట్టూ ప్రజల సమస్యలు పరిష్కారంలో బాగంగా ఇక్కడ ఉన్న ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చక్కటి నిర్ణయమని వివరించారు.త్వరలో రుద్రంగి మండల ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రి అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ప్రభుత్వ ఉచిత వైద్యం ,విద్య అనే లక్ష్యంతో ముందుకు వెళ్తుందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో మెడికల్ క్యాంప్ లు ఏర్పాటు చేసి వైద్య సదుపాయాలు కల్పిస్తామన్నారు.గత ప్రభుత్వ హయాంలో వారు చెప్పిందే ప్రజలు వినేలా చేశారని,ప్రజా ప్రభుత్వంలో ప్రజలు చెప్పే వాటిని మా ప్రభుత్వ పెద్దలు వింటున్నారని ప్రజా సమస్యల పరిష్కారమధ్యయంగా పనిచేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ వసంతరావు, ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పెంచలయ్య, సీఐలు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, ఎస్ఐ అశోక్ పోలీస్ సిబ్బంది, వైద్య సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దేశం ఒక ప్రజా పోరాట యోధుడిని కోల్పోయింది

- భారతీయ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా సీతారాం ఏచూరి గుర్తింపు పొందారు
- సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన మంత్రి దనసరి అనసూయ సీతక్క



ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 13(జనంసాక్షి) : కామ్రేడ్ సీతారాం ఏచూరి భారత రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తిగా గుర్తింపు పొందారని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఢిల్లీలో ఎయిమ్స్ హాస్పటల్ లో ఊపిరి తిత్తుల సమస్య తో వామ పక్ష యోధుడు సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి తుది శ్వాస విడువగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి మంత్రి సీతక్క నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దశాబ్దాలుగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతూ భారత కమ్యునిస్టు రాజకీయాల పై చెరగని ముద్ర వేసుకున్న ప్రజా ఉద్యమకారుడు సీతారాం ఏచూరి ని ఇలాంటి గొప్ప నాయకుడిని కోల్పోవడం నిజంగా భాదకారం అని, పార్లమెంటులో ఎన్నో సమస్యలను ప్రజల కోసం చర్చించి, ప్రశ్నించిన మేటి నాయకుడిగా గుర్తింపు పొందారన్నారు. విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారం ఏచూరి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి మంత్రి వర్యులు సీతక్క ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టూరిజంతో ఉపాధి అవకాశాలెన్నో..!

- వరంగల్ జిల్లా టూరిజం అధికారి శివాజీ




వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) : ఏవివి జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ అధికారి కోడిమాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో టూరిజం మరియు ఉపాధి అవకాశాలపై సదస్సు మరియు ఏవివి "యువ టూరిజం క్లబ్ "ఏర్పాటు చేయడం జరిగినది. డాక్టర్ ఎస్ అనిత ఇన్చార్జి ప్రిన్సిపాల్ అధ్యక్షతన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా టూరిజం అధికారి శివాజీ ఏవివి "యువ టూరిజం క్లబ్" ఏర్పాటు చేస్తూ టూరిజం తో ఎన్నో ఉపాధి అవకాశాలు స్థానికులకు లభిస్తాయని వాలంటీర్స్ ఈ రంగాన్ని తమ కెరీర్ గా మలుచుకొని ఉపాధి అవకాశాలు పొందవచ్చని ఆతిథ్యరంగము, ఏకో టూరిజం ,స్పోర్ట్స్ టూరిజం, మెడికల్ టూరిజం, హెరిటేజ్ అండ్ కల్చర్ టూరిజము ఇలా ఎన్నో రకాల టూరిజం ఉన్నాయని దీని ద్వారా మన సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికి తెలుస్తాయని మునుముందు ఈ రంగం ఇతర రంగాలతో పోటీ పడుతుందని భారత ప్రభుత్వము 2028 వరకు ఒక కోటి 40 లక్షల ఉద్యోగాలు కల్పనగా కృషి చేస్తుందని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితిలో ఉండాలని శివాజీ గారు కోరారు. అలాగే అతిథి డాక్టర్ వంశీ టూరిజం డిపార్ట్మెంట్ వారు మాట్లాడుతూ టూరిజం రంగంలో ఉన్న అవకాశాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. కొడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఈ "యువ టూరిజం క్లబ్" ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి సాంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన పెరుగుతుందని తద్వారా ఇతర మిత్రులను టూరిజం రంగంపై అవగాహన కల్పిస్తామని మన భారతీయ సంస్కృతిలో "అతిథిదేవోభవ" అన్న మాటను ప్రతి ఒక్కరూ ఆచరించాలని తద్వారా భారతీయ సంస్కృతి సాంప్రదాయాల ను ప్రపంచానికి చాటి చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నవ్య శ్రీ, హరిని ,ఫయాజ్, శ్రీ జై ,అసద్, మన్నన్ తదితర సీనియర్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్వాలంబన, స్వయం ఉపాధి కోసం ఖాకె తైబా ట్రస్ట్ సేవలు అభినందనీయం

- సాలేహ్ నగర్ లో ఖాకే తైబ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహిళా టైలరింగ్ సెంటర్‌ను ప్రారంభించిన మేయర్ సునీల్ రావు



కరీంనగర్, కొత్తపల్లి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : మహిళల ఆర్థిక స్వలంబన కోసం స్వయం ఉపాధి నిమిత్తం టైలరింగ్ సెంటర్లు దోహదపడతాయని, మహిళలకు ఆర్థిక చేకూర్పు కోసం ఖాకే తైబ ట్రస్ట్ మిస్రీ గంజ్ హైదరాబాద్ వారు చేస్తున్న అనూపమాన కృషి, అవిశ్రాంత సేవలు అభినందనీయమని కరీంనగర్ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శుక్రవారం నగరంలోని 18వ డివిజన్ సాలెహ్ నగర్లో ఖాకే తైబ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ సెంటర్ ను, నూతన భవన సముదాయాన్ని మేయర్ సునీల్ రావు, స్థానిక కార్పొరేటర్ సుదగోని మాధవి-కృష్ణ గౌడ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, ట్రస్ట్ చైర్మన్ రిటైర్డ్ ఐఏఎస్ సయ్యద్ అజ్మతుల్లా లతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ మానవత్వమే అభిమతంగా ఖాకే తైబ ట్రస్ట్ చేస్తున్న సేవలు చిరస్మరణీయమనీ కొనియాడారు. టైలరింగ్ సెంటర్ కోసం భూమిని విరాళంగా అందించిన షేఖాన్ వారసులు అబూ బకర్ ఖాలీద్, సాలం భాయి ల సహకారం హర్షణీయమన్నారు. మానకొండూర్ లో పేద విద్యార్థుల కోసం జేఆర్ మోడల్ స్కూల్ పేరిట పేద పిల్లల కోసం స్కూల్ నెలకొల్పి, ఉచితంగా విద్య ను అందిస్తూ.. హాస్టల్ వసతి కల్పించడం వారి ఉదార మనస్తత్వానికి, సేవలకు నిదర్శనమన్నారు. కరీంనగర్ నగరంలో పలు చోట్ల ఖాకే తైబ ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద మహిళలకు పని కల్పించాలానే ఉద్దేశంతో టైలరింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, టైలరింగ్ పని నేర్పించి, ఉపాధి కల్పించడం గొప్ప హర్షించదగ్గ పరిణామమన్నారు. కుల, మతలకతీతంగా ఖాకే తైబ ట్రస్ట్ మోడల్ టైలరింగ్ సెంటర్ లో వసతులు, సౌకర్యాలు చూస్తే సంతోషంగా ఉందన్నారు. ఖాకే తైబ ట్రస్ట్ కు అండగా ఉంటామని, భవిష్యత్ లో సెంటర్ విస్తరణకు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో నిధుల మంజూరు, తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్ మాధవి, ఎంఐఎం అధ్యక్షుడు గులాం అహ్మద్ విజ్ఞప్తి మేరకు మహిళలకు పీస్ వర్క్ కు ఐదు రూపాయలను పెంచిన మెటీరియల్ సప్లయర్ వీరేశంను అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ నిర్వాహకులు మహిళలు మేయర్ సునీల్ రావుకు, కార్పొరేటర్లకు, ఎంఐఎం నగర అధ్యక్షుడికి శాలువాలు కప్పి ఆత్మీయంగా సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా, 18వ డివిజన్ కార్పొరేటర్ సుదగోని మాధవి కృష్ణ గౌడ్, ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్, కార్పొరేటర్లు ఎదుల్ల రాజశేఖర్, సయ్యద్ బర్కత్ అలీ, శర్ఫుద్దీన్, అలిబాబా, నక్క కృష్ణ, నాంపల్లి శ్రీనివాస్, బీఆర్ఎస్ మైనార్టీ నేత సయ్యద్ మాజిద్, సెంటర్ ఇంచార్జి నజీబ్ అహ్మద్, స్థానికులు అహ్మద్, సాధిక్, అసిఫ్, ఫసి, ఇమ్రాన్, ఫిరోజ్ పాల్గొన్నారు.

# 16న రెండు కొత్త వందే భారత్ రైళ్లకు జెండా

- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) : తెలుగు ప్రజలకు ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కానుక అందించారు. ఈ నెల 16న ప్రధాని మోదీ తెలుగు రాష్ట్రాల్లో 2 కొత్త వందే భారత్ రైళ్లను ప్రారంభించనున్నారు. నాగ్‌పూర్ - హైదరాబాద్, దుర్గ్ - విశాఖపట్టణం మధ్య రెండు వందే భారత్ రైళ్లు పరుగులు పెట్టనున్నాయి. దిల్లీ తర్వాత హైదరాబాద్ నుంచే అత్యధికంగా వందేభారత్ రైళ్ల అనుసంధానత కలిగిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. వయోవృద్ధుల సంక్షేమానికి ప్రధాని మోదీ ఆపన్న హస్తం అందించారని కేంద్రమంత్రి తెలిపారు. 70ఏళ్లు దాటిన వారందరికీ రూ.5లక్షల వరకు ఆరోగ్య బీమా కల్పించారు. పేద, ధనిక తేడా లేకుండా 6 కోట్ల మంది వయోవృద్ధులకు లబ్ది చేకూరనుంది. వచ్చే రెండేళ్లలో ఈ పథకంపై రూ.3,437 కోట్లను కేంద్రం ఖర్చు చేయనుంది. తెలంగాణ నుంచి అదనంగా మరో 10 లక్షల మంది సీనియర్ సిటిజన్లకు లబ్ది జరగనుంది. 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులందరికీ.. ఈ పథకం కోసం ప్రత్యేక గుర్తింపు కార్డులు ఇవ్వనున్నట్లు కేంద్రం ప్రకటించింది. ఇప్పటికే ఆయుష్మాన్ పరిధిలో ఉన్న కుటుంబాల్లోని 70 ఏళ్లు దాటిన వయోవృద్ధులకు అదనంగా ఏడాదికి రూ.5లక్షల టాప్-అప్ కవర్ ఇవ్వనుంది. కేంద్రం నిర్ణయంతో.. వయోవృద్ధుల్లో హర్షం నెలకొంది. వయోవృద్ధులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్న ప్రధాని మోదీకి కృతజ్ఞతలని కిషన్‌రెడ్డి తెలిపారు.

# 'గాంధీ' మార్గం.. విల్లా 61 వెల్ కం!



మా ఇంటికి రండి.. బీఆర్ఎస్ కండువా రెడీ. మెడలో కప్పుతా. ఆతిథ్యం ఇస్తా. సార్ వద్దకు తీసుకెళతా అని పీఏసీ ఛైర్మన్‌గా ఎంపికైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీకి అదే సెగ్మెంట్‌లోని తన విల్లా నంబర్ 61కి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వెల్ కమ్ చెప్పారు. తేదీ మారక ముందు రోజు అదే నోట చీర, గాజుల గురించి అనకపోతే.. "గాంధీ" మార్గంలో వచ్చేవారో, రాకుండా ఆహ్వానాన్నే స్కిప్ చేసేవారో, ఏమో! ఈ రెండింటిలో ఏది జరిగినా భోజనంలో నోటికి అందాల్సిన కోడిగుడ్లు, ట"మాటలు" విసురుగా మీదా కిందా పడి వృథా అయ్యేవి కావు. కంటికి ఆరోగ్యాన్ని, మదికి హాయినిస్తూ పరిసరాలను అహ్లాదభరితం చేసే పూలు, మొక్కలు సహా వాటి కుండీలు పగిలి పోకుండా అంతే అందంగా ఉండేవి. విరిగిన మనసుకు ప్రతీకగా నిర్మాణాల్లో వాడాల్సిన కంకర రాయి కిటికీ అద్దాలను ముక్కలు చేసేది కాదు. మనుషుల మధ్య తోపులాట, ఘర్షణ, పోలీసుల ఎంట్రీ ఉత్పన్నం కాకపోతుండే. అంతకుమించి ఇతర కుటుంబాలు నివసించే ఆ గేటెడ్ కమ్యూనిటీ రోజటిలా ప్రశాంతంగానే ఉండేది. కౌశిక్ రెడ్డి కౌంటర్ ఇచ్చినట్లు గాంధీ ఇంటికి తండోపతండాలుగా పోవడం అంటూ సంభవిస్తే కూడా ఇలాంటి అలజడే చుట్టు ముట్టు ఇళ్ళను డిస్టర్బ్ చేస్తుంది. ఇలానే ఒకరి ఇంటి మీదకు ఇంకొకరుపోతే.. ప్రజాప్రతినిధుల ఇళ్లు తమ ఇళ్ళ మధ్య ఉన్నందుకు గర్వపడటం ఉండదు. దూరంగా ఉంటేనే మంచిదనే భావన కలుగుతుంది. బీఆర్ఎస్ లోనే ఉన్నానని అన్నప్పుడు.. కండువా కప్పుకోవాలి. పార్టీ హెడ్ క్వార్టర్స్ తెలంగాణ భవన్ లో ప్రెస్ మీట్ కు రావాలని ఫస్ట్ టైం ఎమ్మెల్యే కౌశిక్ పేర్కొనడం వరకు పార్టీ లైన్ ప్రకారం బాగానే ఉంది. తద్వారా గాంధీని ఇరుకనపెట్టినట్టే. కానీ చీర, గాజులు చూపిస్తూ కట్టుకో, తొడుక్కో కొరియర్ చేస్తా..అంటూ హద్దులు మీరడమే ఇంతటి వివాదానికి కారణమైంది. చట్ట సభ సభ్యుడిగా లింగ వివక్ష లేకుండా అందరినీ సమానంగా గౌరవించాలి. గాంధీపై ఇంకా పదునైన విమర్శలు చేయదలిస్తే వేరే పదాలే లేవా? ఇటువంటి అభ్యంతరకరమైన తీరు కౌశిక్ కు కొత్త కాదు. గతంలో గవర్నరును, మొన్నటికి మొన్న మంత్రిని ఉద్దేశించి ఆక్షేపణీయంగా మాట్లాడారు. మొదటిసారే పార్టీ కట్టడి చేసినా, తనకు తానే స్వీయ నియంత్రణలో ఉన్నా ఇలాంటి దృష్టాంతాలు నమోదు అయ్యేవి కాదు. నిజానికి హుజూరాబాద్ లో పోలింగ్ కు ముందు రోజుల్లో ఒక దశలో భావోద్వేగాలు సృష్టించి మహిళల మద్దతుతోనూ గట్టెక్కారనే అభిప్రాయం/విశ్లేషణ/వాదన ప్రస్తావనార్హం.

**పౌర సమాజం పెద్దల జోక్యం**

శాసనసభ్యుడిగా మూడుసార్లు గెలిచి ఇపుడు పీఏసీ ఛైర్మన్ గా నియమితులైన గాంధీ సంయమనం పాటించాల్సింది. తాను కూడా కౌశిక్ ను లం...కొడుకు అంటూ తిట్టేయకుండా తప్పు కౌశిక్ మీదనే ఉంచాల్సింది. తనకు, మహిళా లోకానికి క్షమాపణలను గట్టిగా డిమాండ్ చేయాల్సింది. ఈ తరహా దూషణలు ఏమాత్రం సరికాదు. ఎవరి అమ్మ అయినా అమ్మనే. కౌశిక్ మాటలను ఆరెడీ కాంగ్రెస్ మహిళా నేతలే కాదు, సమాజంలోని స్త్రీలు తప్పుబడుతున్నారు. ముఖ్యంగా వనితల ఆత్మగౌరవంతో ముడిపడి ఉన్న కౌశిక్ భాషతో బీఆర్ఎస్ కు ఎలాంటి లాభం ఉండదు. ఎంత దూకుడు స్వభావం గలవారనీ భుజాన ఎత్తుకున్నా. అంతిమంగా ఒరిగేదేమీ లేదు. ఇంకా నిష్టుర నిజం చెప్పాలంటే నష్టమే!

ఇటు వైపు ఉన్నప్పుడు అటు వైపు వారిని తిట్టడం, అటు వైపు ఉన్నప్పుడు ఇటు వైపు వారిని దూషించడం లీడర్లకు బాగా అలవాటైపోయింది. అనుచరులు, అనుయాయులలో ఉద్వేగాలు రెచ్చగొట్టడం రివాజైంది. గౌరవ శాసనసభ్యులే ఈ విధంగా విలువైన సమయాన్ని ప్రజల బాగోగులకు కాకుండా ఉద్రేకాలు, ఉద్రిక్తతలకు దుర్వినియోగం చేయడం శోచనీయం. ఆయా పార్టీలు, అధిష్టానాలు చోద్యం చూడటం తగదు. ఈ తరహా ఎపిసోడ్స్ ఇవే మొదటివి కాకపోయినా, చివరివి అయ్యేలా పౌర సమాజం పెద్దలు మనసు పెట్టాలి. లోతుగా జోక్యం చేసుకోవాలి. ఆయా పార్టీలు, పక్షాల బాధ్యులతో చర్చించి కట్టుబాట్లు నిర్దేశించాలి. హైడ్రాతో ఆక్రమణలను కూల్చుతున్నట్టే నేతల్లోని అంతులేని అసహనం తొలగిపోవాలి. జర్నలిస్టులకు శిక్షణ ఇవ్వాలన్న ముఖ్యమంత్రి అంతకంటే ముందు చట్ట సభల సభ్యులు హుందాగా, ఆదర్శప్రాయంగా ఉండేలా విలువల పరిరక్షణకు తరుణోపాయం చూడాలి. అరికెపూడి గాంధీ వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పాడి కౌశిక్ రెడ్డి, బీఆర్ఎస్ నేతలు అంటున్నారు. అరికెపూడి గాంధీ మాత్రం పాడి కౌశిక్ రెడ్డి వెనుక ప్రతిపక్ష నేత కేసీఆర్ ఉన్నారని అనడం లేదు. ఎవరి మెచ్యూరిటీ లెవెల్స్ ఏమిటో ప్రజలుగా మనమే గమనించుకోవాలి. ఇలాంటి కట్టలు తెగిన ఆవేశాలు నేతలకే తలవంపులు! గాంధేయ మార్గంలో ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ పాడిపంటలతో తెలంగాణ ఎల్లప్పుడూ తులతూగాలని తపిస్తారనే జనం నమ్మకాన్ని ఆ పార్టీలోని ఏ ఒక్క లీడరూ వమ్ము చేయకూడదు!



**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు**
**హైదరాబాద్**
**9440850384**

# భారతీయ సంస్కృతికి సాహితీ ఆభరణం హిందీ భాషా




భారతీయ చరిత్ర సంస్కృతి సాహితీ ప్రమాణానికి మూలం హిందీ భాష. కథ, కవిత్వం, నవల, నాటకం ఏ సాహితీ ప్రక్రియ అయిన గంగానది జల ప్రవాహంలో భారతీయ ప్రజల హృదయాల్లోకి చేరిన భాష హిందీ. తుకారామ్, తులసీ దాస్, కాళిదాస్, కబీర్ దాస్,జయశంకర్ ప్రసాద్, ప్రేమ్చంద్, మీరాబాయి, అందరి హృదయాలలోనించి ఉప్పొంగిన అందమైన అక్షరాల భాష వనంగా.సెప్టెంబర్ 14వ తేదీ భారతదేశంలో హిందీ భాషా దినోత్సవంగా జరుపుకుంటాము. ఈ రోజు మన భాషా వైభవం, సాహిత్య సంపద గురించిచర్చించుకోవడానికి, మన మాతృ భాషకు గౌరవం తెలిపేందుకు ఒక అపుర్వ మైన అవకాశం. హిందీ భాష మన దేశంలో అత్యంత వ్యాపకంగా మాట్లాడే భాషలలో ఒకటి. ఇది కేవలం ఒక భాష మాత్రమే కాదు, మన భారతీయ సంస్కృతికి ఒక ఆభరణం. 1949 సెప్టెంబర్ 14న భారత రాజ్యాంగ సభ హిందీని రాజభాషగా అంగీకరించింది. ఈ చారిత్రాత్మక నిర్ణయం హిందీ భాషకు ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించింది. భారతదేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందిం చడంలో, జాతీయ ఏకతను బలపరచడంలో హిందీ భాష కీలక పాత్ర పోషించింది.హిందీ సాహిత్యం తన సుదీర్ఘ చరిత్రలో అనేక మలుపులు తిరిగింది. ప్రాచీన కాలం నుండి ఆధునిక కాలం వరకు, హిందీ సాహిత్యం అనేక శైలులు, విషయాలు, ప్రక్రియలతో వికసించింది. తులసీదాసు, సూరదాసు, మీరాబాయి వంటి మహాకవులు తమ రచనలతో హిందీ సాహిత్యానికి ప్రాణం పోశారు. స్వాతంత్య సమరంలో హిందీ కవులు తమ కలాలను, ఆశయాలను వ్యక్తీకరించడానికి ఒక శక్తివంతమైన మాధ్యమాన్నిగా ఉపయోగించుకున్నారు. ఆధునిక కాలంలో హిందీ సాహిత్యం ప్రేమ, నష్టం, సమాజం, రాజకీయాలువంటి విషయాలను అన్వేషించింది. హిందీ భారతదేశంలోని వివిధ ప్రాంతాల మధ్య సాంస్కృతిక అనుబంధాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుంది. హిందీ సాహిత్యం అనేక శతాబ్దాలుగా అభివృద్ధి చెంది, భారతీయ సంస్కృతికి ఒక అద్భుతమైన వారసత్వాన్ని అందించింది.హిందీ భాష విద్యార్థులకు వివిధ రంగాలలో అవగాహన పెంపొందించడానికి సహాయపడుతుంది. హిందీ భాష వ్యాపార సంబంధాలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది.

హిందీ భాషా దినోత్సవం మన భాష యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసే ఒక అద్భుతమైన అవకాశం. మనం అందరం మన మాతృభాషను గౌరవించాలి, ప్రోత్సహించాలి. హిందీ భాషను నేర్చుకోవడం, మాట్లాడటం మనభారతీయతను ప్రదర్శించడానికి ఒక గొప్ప మార్గం. హిందీ సాహిత్యాన్ని చదవటం ద్వారా విద్యార్థులు భాషా పరిజ్ఞానాన్ని పెంచుకోవచ్చు. హిందీ నాటకాలను చూడటం ద్వారా బాషపై ఆసక్తిని అభిరుచిని అభివృద్ధి చేసుకోవచ్చు. హిందీ కవిత్వాన్ని చదవటం ద్వారా రచించడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మకతను పెంపొందించవచ్చు. హిందీ భాష తన మూలాలను సంస్కృత భాషలో కలిగి ఉంది. సంస్కృత భాషా ప్రాకృత భాషలుగా అభివృద్ధి చెంది ఆ తర్వాత హిందీ భాషగా రూపాంతరం పొందింది. మధ్యగ కాలంలో ముఖ్యంగా భక్తి ఉద్యమంలో అనేకమంది కవులు చైతన్యవంతమైన కవిత్వాన్ని సాహిత్యాన్ని అందించటానికి హిందీ భాష ప్రామాణికంగా ఉపయోగించబడింది. హిందీ భారతదేశంలోని అత్యధిక మంది ప్రజలు మాట్లాడే భాషగా జాతీయ భాషగా గుర్తింపబడింది. హిందీ భాష భారతీయ సంస్కృతికి అమూల్యమైనిది. ఈ భాషా దినోత్సవం సందర్భంగా హిందీ భాషను నేర్చుకుందాం ఆదరిద్దాం అభిమానిద్దాం. జాతీయ భాషలు సంభాషించడానికి తగిన కృషి చేద్దాం.

**కవి సాహితీ విశ్లేషకులు**
**పూసపాటి వేదాద్రి**
**9912197694**

## కలహాల కాపురం

ఆశలు ఆకాశమంతయి
ఆర్థిక అగాధాలు!
చెదిరిన కలల కలతలు
కాపురాల్లో అలకల మొలకలు!

యాంత్రికత పెరిగి
మనిషి యంత్రమై
ప్రశాంతత కరువై
ఆత్మీయతకై అన్వేషణ!

ఆనందం కౌగిట్లో
బందీ అవ్వాల్సిన బదులు
ఒకే ఇంట్లో ఉంటూ

జైలుగదుల్లోని ఖైదీల్లాగా!

మొదలెట్టకముందు
అదో కలల గోపురం!
అదిప్పుడు
కలహాల కాపురం!!

**జగ్గయ్య .జి**
**9849525802**

## దిగ్గజమా లాల్ సలామ్..

కాలపు సెలిమలో ఇంకిపోయిన
బడుగుల సముద్రమా లాల్ సలామ్..

కాలపు తీరంలో కరిగిపోయిన
విప్లవ కెరటమా లాల్ సలామ్..

కాలపు ప్రయాణంలో
ప్రగతి పథమై తిరోగమనమైన
ప్రశ్నించే ప్రజల గొంతుక లాల్ సలామ్..

ఎర్రజెండా సూర్యతేజమా
ఎజెండాను
దేశమంతా చాటి
కాలపు జెండాలో చప్పుడైపోయిన
కమ్యూనిజ భావసారమా లాల్ సలామ్..

ప్రజల పొద్దై
పరిపాలన ముద్దై
ప్రజాభిమాన ముద్దుయై
కాలపు సడిలో జ్ఞాపక చరితైన ఏచూరి
సీతారామా లాల్ సలామ్..

రాజకీయ క్షేత్రంలో
ప్రజాస్వామ్య క్షాత్రంలో
మెరుగైన మేరుశిఖరమై...

ప్రతి హృదయ ఉల్లాస ప్రేమై
మానవత్వ ప్రతిమై
కల్మషంలేని కాంతి పుంజమై
భారత పుస్తకంలో ఏచూరి సీతారామై
ఓ గొప్ప ప్రజా ప్రస్థాన కమ్యూనిజం
కొండ
లాల్ సలామ్..

ఎన్నో గుండెల్లో చప్పుడై
దివికెగిసినజ
ఈ కమ్యూనిజం దిగ్గజమునకు
లాల్ సలామ్ము..

**అభిరామ్**
**9704153642**

# డాక్టర్ వీరారెడ్డి ఒక మైనింగ్ అధికారి



మైనింగ్‌లో డాక్టర్ పట్టా పొందిన, అంచెలు, అంచెలుగా కోలిండియా ప్రముఖ డైరెక్టర్ గా ఎదిగిన మన నిఖార్సు అయిన తెలంగాణ బిడ్డ బి. వీరారెడ్డి. భారతదేశం కు ఆయన ఒక కీర్తి కిరీటం. గర్వకారణం!గత వారం లోనే పదవీ విరమణ గావించిన వీరారెడ్డి గురించి తెలుసు కోవాలి! ఆయన మైనింగ్ లో తెచ్చిన విప్లవాత్మక మార్పు గురించి తెలుసు కోవాలి. అందుకే ఈ ప్రత్యేక వ్యాసం!భారత దేశ బొగ్గు గనుల పరిశ్రమలో డా.బి. వీరా రెడ్డి వారి యొక్క అనుభవం రిత్యా పరిజ్ఞానం రీత్యా సుప్రసిద్ధులైన వారిలో అతి ముఖ్యుడు ఆయన!. 37 సం.లపై బడి బొగ్గు గనుల తవ్వకం లో అనుభవంతో మంచి పేరు ప్రఖ్యాతులు సాధించిన, మన సింగరేణి నుంచి కోల్ ఇండియా కు వెళ్లిన అధికారి ఆయన.

**భూగర్భ గనుల్లో నిపుణుడు :** భూ గర్భగనుల విషయంలో పండిత పట్టం (డాక్టరేట్) పొందిన వారు. డా. రెడ్డి కోల్ ఇండియా లిమిటెడ్ లో డైరెక్టర్ (టెక్నికల్) పదవిలో ఉంటూ విశేషమైన మార్పును రూపాంతరము ను ముఖ్యంగా డిజిటలైస్టేషన్ మరియు పనిలో నైపుణ్యాన్ని వేగాన్ని పెంచటంలో,మార్పు తీసుకువచ్చారు.వృత్తిరిత్యా సాధించిన గొప్ప పనులు చాలా ఉన్నాయి.

**అతిప్రముఖమైన, ముఖ్య మైన ప్రాజెక్టులు**

డా. రెడ్డి అనేక నూతన పనులను, విధానాలను అమలు చేయటంలో ముందుండి విజయవంతం చేసారు. ఆయన కృషి ఫలితంగా సిసిఎల్ బొగ్గు ఉత్పత్తిలో వరుసగా ఏండ్ల తరబడి బలిష్ఠమైన రెండంకెల అభివృద్ధి సాధించకల్గింది. ఇది ఒక మహత్తరమైన చరిత్ర. ఈ కారణాల వలన కోల్ ఇండియా సంస్థ 2023 ఆర్థిక సంవత్సరం మెట్ట మొదటి సారిగా 703.20 మిలియన్ టన్నులు బొగ్గు ఉత్పత్తిని సాధించ కల్గింది. కంపెనీ చరిత్రలో ఒక సం.ములో దాదాపు 81 మిలియన్ టన్నుల పెరుగు దలతో ఇంత ప్రోగ్రెస్ ఎన్నడూ లేదు, అంటారు. ఇది సాధించిన దానిలో అత్యంత ఎక్కువ. ఇట్టి పటిష్టమైన ఫలితం కారణంగా 2003-24 ఆర్థిక సంవత్సరం లో బొగ్గు ఉత్పత్తి 773.6 మిలియన్ టన్నులు గా వృద్ధివచ్చింది.డాఎం. రెడ్డి భూగర్భ బొగ్గు గనులతో బొగ్గు ఉత్పత్తిని నాలుగింతలు సాధించాలనే దార్శనిక దృష్టితో ఒక అబ్బుత మైన ప్రణాళిక రూపొందించారు, తద్వారా 2030 ఆర్థిక సంవత్సరం వరకు 100 మిలయన్ టన్నుల ఉత్పత్తి సాధించే వీలుగా అదునాతన మైన సాంకేతిక పరిజ్ఞానంతో సామూహిక ఉత్పత్తి ప్రక్రియను అమలులోకి తీసుకొచ్చారు. అంతేకాక పర్యావరణ హితమైన యాంత్రి కరణ విధానం ద్వారా బొగ్గు తరలింపు కై వేగవంతంగా చర్యలు తీసుకున్నారు. మరియు తగిన ప్రణాళికలను రూపొందించారు. దీనికై ఇంధన వినియోగ శక్తిని పెంచటంబీ పర్యావరణ పరిరక్షణకై తీసుకొనే చర్యలను అమలు చేయటంబీ బొగ్గు తరలింపుకు రోడ్డు రవాణాను తగ్గించటం, రవాణా సమయం తగ్గించటంబీ రద్దీ వల్ల కలిగే అసౌకర్యాన్ని తొలగించటం తద్వారా ప్రమాదాలను నివారించటం మొదలైన అర్ధవంతమైన, శక్తివంత మైన ప్రణాళికలకు ఆధునికముగా రూపొందించారు.

దుమ్ము,ధూళి వలన కలిగే ఇబ్బందులను తొలగించే విధంగా తగిన చర్యలు తీసుకొని కార్మికుల ఆరోగ్యం మరియు రక్షణకు అధిక ప్రాధాన్యతను నేషనల్ డస్ట్ ప్రివెన్షన్ కమిటీ ఛైర్మన్ గా ఉన్నప్పుడు ఇచ్చారు.వీరారెడ్డి చర్యల ఫలితంగా సీసీఎల్ నిర్దేశిత ఉత్పత్తులు, లక్ష్యంకు 13% వృద్ధిని సాధించే దిశగా నడుస్తున్నది. బొగ్గు తవ్వకం మరియు ఇతర మైనింగ్ పనులను డిజిటలైజ్ చేసి తద్వారా బొగ్గు ఉత్పత్తి, సంబంధిత పనులన్నిటి లోనూ మంచి ఫలితాలు సాధించటానికి డిజిటల్ అనే పద్ధతిని కోల్ ఇండియా లోని ఉపరితల గనులతో అమలు పరుస్తున్నారు. ఈ విధానం తక్కువ ఉత్పత్తి వ్యయంతో అత్యధిక ఉత్పత్తి సాధించటంకు ప్రాధాన్యతను ఇస్తున్నది. అంతేకాక కృత్రిమ మేథస్సు (ఏఐ ) పద్ధతిని సిఐల్ కి సంబంధిత అన్ని పనులలోనూ నాణ్యమైన పర్యవేక్షణ మరియు రక్షణ కోరకై వినియోగించు కొనే విధంగా ఒక సెంటర్ ( టీసిసిఈ ) అభివృద్ధికి కృషి చేశారు.

డా. రెడ్డి 20కిపైగా దేశాలలో విస్తారంగా ప్రయాణించారు. వాటిలో ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్డం (యుకె )బీ అమెరికా, చైనా, దర్మని, పోలాండ్, దక్షిణ అమెరికా, ఆస్ట్రియా దేశాలు కూడా ఉన్నాయి. ఈ విదేశీ పర్యటనలలో ఆయన అక్కడి ఫలితాలను పరిశీలించారు. అంతర్జాతీయ మైనింగ్ గోష్టీలకు, (సమావేశాలకు), నాయకత్వ శిఖరాగ్ర సమావేశాలకు హాజరయ్యారు. మైనింగ్ జియాలాజికల్, మెటలర్జికల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇండియాకి ప్రెసిడెంట్‌గా ఉన్నప్పుడు వీరారెడ్డి భారతీయ బొగ్గు పరిశ్రమ విజయంలో ఒక ప్రణాళికనురూపొందించడంలో ముఖ్యమైన భూమిక పోషించారు. అంతేకాక దాని పక్షాన అనుకూలంగా వాదనలువినిపించారు. వీరారెడ్డి వరల్డ్ కోల్ అసోసియేషన్ భాధ్యునిగా, డైరెక్టరుగా పనిచేశారు. దీనికి అదనంగా ఒక ఫెర్టిలైజర్ కంపెనీకి ఛైర్మన్, హిందుస్థాన్ ఉర్వరక్, రసాయన్ లిమిటెడ్ వైస్ ఛైర్మన్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఒకకొత్త తాల్చెర్ ఫెర్టిలైజర్ కామ్ప్లెక్స్ ను స్థాపించటానికి కీలక పాత్ర పోశించారు. తద్వారా తూర్పు భారత ఆర్థికాభివృద్ధికి తోడ్పడ్డారు.

డా రెడ్డి బొగ్గు పరిశ్రమకు చేసిన గొప్పసేవలకు గుర్తింపుగా అనేక ప్రముఖ అవార్డులు ఇవ్వబడినవి వాటిలో జస్వంత్ సాగ్ గిల్ మెమోరియల్ ఇండస్ట్రియల్ సేఫ్టీ, ఎక్సెలెన్స్ అవార్డు 'లైఫ్ టైం అచ్చివ్ మెంట్అవార్డ్ ' కుడా ఉన్నాయి. డా. రెడ్డి పదవీ కాలంలో సాంకేతిక నిపుణత్వముబీ దార్శనిక నాయకత్వము జవాబుదారి తనం తో కూడిన మైనింగ్ పద్ధతులు పరిపూర్ణం మిశ్రమంకు నిదర్శనంగా పేర్కొనవచ్చు! మన వీరారెడ్డి సార్ కు ఆల్ ది బెస్ట్!రేపు ఆయనతో ముఖాముఖీని ప్రత్యేకం!



**ఎండి.మునీర్**
**సీనియర్ జర్నలిస్ట్,**
**విశ్లేషకులు**
**9951865223**

## హైడ్రా పేరుతో హైదరాబాదులో ప్రారంభమైన వేట

# గ్రామీణ ప్రాంతాలకు విస్తరించాలి!

తెలంగాణలో 2014లో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం 2018 వరకు సాఫీగానే సాగింది. 2018 తర్వాత రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత, మూడోసారి కూడా మాదే అధికారం అనుకోని రాష్ట్రవ్యాప్తంగా చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు అక్రమంగా ఆక్రమించుకుని గాలి మేడలను కట్టినారు. అయితే అక్రమంగా ఆక్రమించుకున్న భూములను ప్రస్తుత ప్రభుత్వం హైడ్రా పేరుతో అత్యంత అధికారాలతో కూల్చడం జరుగుతుంది. ఇందులో ముఖ్యంగా గత పాలనలో అధికారంలో ఉన్న పాలకులు, అధికారులు చేసిన ఘనకార్యం. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని కేవలం హైదరాబాదు చుట్టూ ప్రాంతాలలో కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలను, గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చెరువుల ఆక్రమణ కూడా పరిశీలించాలని ప్రజలు అంటున్నారు.

1.దేశవ్యాప్తంగా దశాబ్దాలుగా పాలకుల నిర్లక్ష్యం అధికార యంత్రాంగం అలసత్వం కారణంగా చెరువులు కుంటలు ఆక్రమణలకు గురికావడంతో ప్రజలు నివసించే ప్రాంతాలన్నీ వరద ఉధృతికి కొట్టుకుపోతున్న సందర్భాలను మనం గమనిస్తూనే ఉన్నాం. ఇటీవల ఆగస్టు 30, 31 సెప్టెంబర్ 1 ఆ తర్వాత అల్పపీడన కారణంగా కురిసిన భారీ వర్షాల కారణంగా ఆంధ్రప్రదేశ్లో ము మ్మరంగా అదే స్థాయిలో తెలంగాణలో జలాశయాలు ఆక్రమణకు గురికావడంతో అనివార్యమైన పరిస్థితుల్లో జనావాసాలను ముంచెత్తిన దురవస్థ మనందరికీ తెలిసిందే. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లో బుడమేరు ఆక్రమణ కొంతమంది అకృత్యాల కారణంగా విజయవాడ ఈసారి మొత్తం నీట మునిగిన విషయాన్ని అక్కడ వరుసగా ముఖ్యమంత్రి తిష్ట వేసి సహాయ చర్యలను పర్యవేక్షించిన తీరు మనందరికీ తెలిసిందే.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పదేపదే బుడమేరు ఆక్రమణ వల్లనే విజయవాడ నీట మునిగిందని హెచ్చరించడం గమనార్హం. ఈ అంశం పైన అధికార యంత్రాంగం గత కొంతకాలంగా చర్యలు చేపడుతున్న క్రమంలో భాగంగా కేంద్ర జల శక్తి శాఖ ఇటీవల మొదటిసారిగా అక్రమనకు గురైనటువంటి జలాశయాలు 15 వేలకు పైగా ఉన్నట్లు కబ్జా కోరల్లో చిక్కిన జల వనరుల్లో 80 శాతం ఉత్తరప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలకు మాత్రమే పరిమితం కావడం పట్ల ఆందోళన వ్యక్తం చేసింది. ఆంధ్రప్రదేశ్లో 3920 చెరువులు కుంటలు తెలంగాణలో 3032 జలాశయాలు ఆక్రమణ గురైనట్లుగా కేంద్రం నివేదిక ద్వారా తెలుస్తున్నది. రాష్ట్రవ్యాప్తంగా ను ముఖ్యంగా హైదరాబాద్ దాని చుట్టూ పరిసర ప్రాంతాలలో వందలాది చెరువులు కుంటలు మాయమైనట్లు వాటిని పూడ్చేసి నాలాల పైన వేలాది నిర్మాణాలు చేపట్టడంతో వర్షాకాలంలో జనావాసాలు నీట మునుగుతున్న గత కొంతకాలంగా చూస్తూనే ఉన్నాం. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాములో వర్షాకాలంలో చెరువులు జలాశయాలు ఆక్రమణలకు గురి కావడంతో ఆ నీరు విధి లేని పరిస్థితిలో జనావాసాలు ముంచెత్తినట్లు గుర్తించిన నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యంగా వరంగల్ ప్రాంతంలో ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించినప్పుడు కఠిన చర్యలు తీసుకుంటామని ప్రకటించడం జరిగింది . ఇక హైదరాబాద్కు సంబంధించి చెరువులు నాళాల పైన నిర్మించిన 28 వేల అక్రమ కట్టడాలను కూల్చేస్తామని ఎంతటి వారినైనా వదిలిపెట్టే సమస్య లేదని ప్రకటించినప్పటికీ ఆ వైపుగా తదనంతర కాలంలో చర్యలు తీసుకోకపోవడం దాని కారణంగా వరంగల్లు హైదరాబాదు రాష్ట్రంలోని ఇతర జిల్లాలు ముంపుకు గురికావడం గత 10 సంవత్సరాలుగా చూస్తూనే ఉన్నాం.

**న్యాయవ్యవస్థ సూచనలు ప్రభుత్వ చర్యలు :** జలాశయాలు నాలాల ఆక్రమణలకు స్పందించి 2020 లోనే తెలంగాణ హైకోర్టు చెరువులు కుంటలు, జలాశయాల సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని అక్రమ నిర్మాణాలను దృఢహస్తముతో అణచివేయాలని తద్వారా భూమిని ప్రభుత్వ స్వాధీనం చేసుకోవడంతో పాటు వరద ముప్పు నుంచి జనావాసాలను రక్షించాలని ఆదేశాలు ఇచ్చిన విషయం తెలిసిందే. కానీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రతి ఏటా భారీ వర్షాలు అల్పపీడనం కారణంగా వచ్చే వరదలు తీరని భారీ నష్టాన్ని కలిగిస్తూనే ఉన్నాయి. జనావాసాల మధ్యన అక్రమ నిర్మాణాలు తద్వారా వరదల్లో చిక్కుకుంటున్న జనావాసాలు ఈ సమస్య పట్ల ఆందోళన వ్యక్తం చేసిన భారత సర్వోన్నత న్యాయస్థానం శాటిలైట్ మ్యాపింగ్, జియో ఫెన్సింగ్ వంటి శాస్త్ర సాంకేతిక పరిశోధనల ద్వారా భూ కబ్జాలను అరికట్టి ప్రభుత్వ సాధనం చేసుకోవాలని అక్రమణాలను తొలగించడం ద్వారా జనావాసాలను ముంపు నుండి తప్పించాలని సూచించిన




విషయం కూడా తెలిసిందే. ఖమ్మం నల్గొండ మహబూబ్నగర్ నిజామాబాద్ కరీంనగర్ వంటి జిల్లాలు ఆక్రమణలకు గురి కావడంతో పాటు ముంపు ప్రాంతాలు నీట మునిగిన విషయం గతంలోనే దృష్టికి వచ్చింది. ఇక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కడప తిరుపతి నెల్లూరులో 18 పైగా చెరువులలో నిర్మాణాలను చేపట్టడంతో మరదలు ముంచెత్తినట్లు అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. శ్రీకాకుళం నుండి కర్నూలు దాకా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నో చెరువులు వాగులు కబ్జాలకు గురైనట్లుగా నివేదికలు వెల్లడిస్తుంటే ఇటీవల ఈ దురాక్రమణల నుండి రక్షించ దానికి జూలై 2024 మాసంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆక్రమణలను తొలగించే సంస్థ హైడ్రా పేరుతో ప్రారంభించబడినది . రాజకీయాలు ఒత్తిడికి ఆస్కారం లేకుండా స్వయం ప్రతిపత్తి గల సంస్థగా కొనసాగుతున్న హైడ్రా కమిషనర్ రంగనాథ్ నాయకత్వంలో స్వతంత్రంగా వ్యవహరిస్తూ ఆక్రమణలను తొలగిస్తూ భూమిని స్వాధీనం చేసుకున్నట్లుగా తెలుస్తున్నది.

నాళాలు చెరువులు కుంటలు మాత్రమే కాక పార్కులు ఖాళీ స్థలాల లోపల అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం ద్వారా ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంటున్న గణాంకాలు వెల్లడవుతున్నాయి. ఈ చర్యలను విస్తరించాలని అనేకచోట్ల ఆక్రమణ గురి అయినటువంటి భూములను స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వాన్ని ఆహ్వానించడం ఆశించదగిన పరిణామం. వందలు వేలాది ఎకరాల భూమి అన్యాక్రాంతం కాకుండా సంపన్న వర్గాల నుండి స్వాధీనం చేసుకోవడానికి అవకాశం ఏర్పడింది. ఈ పరిస్థితులకు ప్రజలు పూర్తి మద్దతు ప్రకటించినప్పుడు మాత్రమే ప్రభుత్వం చిత్తశుద్ధిగా పనిచేయగలదు. ఇటీవల కాలంలో పేదలకు సంబంధించిన ఇల్లు కూడా అనివార్యంగా ఆక్రమణల్లో భాగంగా కూల్చివేసినట్లు ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో పేద వర్గాలకు సంబంధించి అనివార్య పరిస్థితుల్లో కూల్చివేయబడినందుకు ప్రత్యామ్నాయం ప్రభుత్వం ఆలోచించాలి.

**2.ప్రభుత్వ చర్యలు ముమ్మరం చేయాలి :** అక్రమ నిర్మాణాల కూల్చివేతకు సంబంధించి కఠిన చర్యలు తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుండగా ఇలాంటి దుష్పరిణామాలే ఆంధ్రప్రదేశ్ లోపల కూడా చోటు చేసుకోవడం అలాంటి నిర్మాణాలను తొలగించడానికి అక్కడి ప్రభుత్వం పూనుకోవడం గమనించదగిన విషయం. ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు సమ్మతిస్తూ హర్షిస్తున్న సందర్భంలో దేశవ్యాప్తంగా ఆక్రమణకు గురైన అంశం పైన న్యాయస్థానాలు ఇటీవల కాలంలో స్పందించడం సంతోషించదగిన పరిణామం. ఈ క్రమంలో భాగంగానే "జలాశయాలు చెరువులు కుంటలను స్వార్థ ప్రయోజనాలకు ఆక్రమించుకునే వ్యక్తులు లేదా సంస్థలు లేదా సంపన్నులు దేశద్రోహులతో సమానమని మద్రాస్ హైకోర్టు 2023 సంవత్సరంలో నిందించిన విషయాన్ని కూడా దేశవ్యాప్తంగా ఉన్నటువంటి పాలకులు ఆలోచించవలసిన అవసరం ఉంది". ఈ అంశం జాతీయస్థాయిలో ప్రాధాన్యత కలిగి ఉన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో సమాలోచనలు జరిపి ప్రభుత్వానికి సంబంధించినటువంటి జల వనరులు భూములు అన్యాక్రాంతం కాకుండా ఆక్రమించుకునే విధానం హైదరాబాదులో ప్రారంభమైన దానిని ఆసరాగా చేసుకొని దేశవ్యాప్తంగా కొనసాగడానికి సూచనలు చేసినట్లయితే కొంత ఆలస్యంగా నైనా జరిగిన నష్టాన్ని సవరించుకోవడానికి జనావాసాలు ముంపుకు గురికాకుండా రక్షించుకోవడానికి తిరిగి జల వనరులను కాపాడుకోవడం ద్వారా వ్యవసాయం మంచినీటి అవసరాలకు వినియోగించుకోవడానికి ఆస్కారం ఉంటుంది .ఈ కృషి పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా గ్రామీణ స్థాయికి విస్తరించాలి , అదే సందర్భంలో నిరంతరం కొనసాగి చివరి ఆక్రమణల వరకు కూడా తొలగించినప్పుడు మాత్రమే దీనిని పెద్ద విజయంగా భావించవలసి ఉంటుంది. ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించి గత వైభవాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. దీనికోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. అయితే ఒక్క విషయం ఇక్కడ గమనించాలి నిరుపేదలకు, గూడు లేని వారికి ప్రభుత్వం ఇల్లు కట్టించి ప్రభుత్వం చిత్తశుద్ధిని చాటుకోవాలి అదే నిజమైన ప్రజాస్వామ్య వ్యవస్థ.

**డాక్టర్.రక్కిరెడ్డి ఆదిరెడ్డి**
**కాకతీయ విశ్వవిద్యాలయం**

# కుత్బుల్లాపూర్‌లో హై టెన్షన్

- ఎమ్మెల్సీ శంబిపూర్ ఇంటికి చేరుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్
- కుత్బుల్లాపూర్ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను, నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 14 (జనం సాక్షి)

హుజురాబాద్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, శేర్లింగంపల్లి ఎమ్మెల్యే అరికపూడి గాంధీ ల మధ్య జరుగుతున్న మాటల యుద్ధం పతాక స్థాయికి చేరుకున్నాయి. ఎమ్మెల్యే అరకపూడి గాంధీ నివాసంలో బిఆర్ఎస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేస్తామని సవాల్ విసిరిన పాడి కౌశిక్ రెడ్డి పోలీసు వలయాన్ని ఛేదించుకుని శుక్రవారం ఉదయం ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు నివాసానికి చేరుకోవడంతో కుత్బుల్లాపూర్ లో ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఎమ్మెల్సీ రాజు నివాసం నుండి కార్యకర్తలతో గాంధీ నివాసానికి వెళ్తామని ప్రకటించిన నేపథ్యంలో మరింత తీవ్ర ఉధృక్తి చోటు చేసుకుంది.ఈ నేపథ్యంలో పోలీసులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి వివేకనంద ను హౌస్ అరెస్టు చేశారు. స్థానిక కార్పొరేటర్లను, కౌన్సిలర్లను, నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని స్థానిక పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**పత్రిక సమావేశం ఏర్పాటు చేసిన ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, పాడి కౌశిక్ రెడ్డి**

పోలీసులు గృహనిర్బంధం చేసిన నేపథ్యంలో ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిలు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. తమ పార్టీ ఎమ్మెల్యే నని చెప్పుకుంటున్న అరికెపూడి గాంధీని తాము కలవడంలో తప్పేముందని వారు ప్రశ్నించారు. తాము శాంతియుతంగా అరికపూడి గాంధీతో సమావేశం ఏర్పాటు చేసుకుంటామని తెలిపినప్పటికీ పోలీసులు తమను హౌస్ అరెస్ట్ చేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. బిఆర్ఎస్ పార్టీ కేంద్ర పార్టీ కార్యాలయంలో గాని, జిల్లా పార్టీ కార్యాలయంలో గాని తమ అధినేత కెసిఆర్ సమక్షంలో సమావేశానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు.

**డీసీపీ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు**

మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి పర్యవేక్షణలో పేట్ బషీరాబాద్ ఏసీబీ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉదయము 7 గంటల నుండి బాచుపల్లి, దుండిగల్, పేట్ బషీరాబాద్, సూరారం, సిఐలు, ఎస్ఐలు, పోలీస్ స్టేషన్ల సిబ్బంది కట్టుదిట్టమైన చర్యలను చేపట్టారు.



## రైతుల సానుకూలం నిమ్జ్ ప్రాజెక్టుకు శుభ పరిణామం..!

### నిమ్జ్ డిప్యూటీ కలెక్టర్ రవీందర్

**న్యాల్ కల్, సెప్టెంబర్ 13, (జనం సాక్షి) :**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతు.. లక్షలాది యువతకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని లక్ష్యంతో ఏర్పాటు చేస్తున్న నిమ్జ్ ప్రాజెక్టు ఏర్పాటుకు రైతులు స్వచ్ఛందంగా తమ భూములను ఇచ్చేందుకు సానుకూలంగా ముందుకు రావడం ఎంతో శుభ పరిణామమని నిమ్జ్ ప్రాజెక్టు డిప్యూటీ కలెక్టర్ రవీందర్ పేర్కొన్నారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామంలో భూ బాధితులతో ఏకంగా సమావేశాన్ని ఏర్పాటు చేసి రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక గ్రామంలో 1700 ఎకరాల మేర భూసేకరణ చేపట్టాల్సిన ఉండగా రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 400 ఎకరాల మేర భూమిని ప్రాజెక్టుకు ఇవ్వడం జరిగిందన్నారు. త్వరలోనే భూ నిర్వాసితులకు నష్టపరిహారం అందిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు ప్రాజెక్టు ఉప తహసిల్దార్ జనార్ధన్, అధికారులు గోకుల్, పురుషోత్తం, రైతులు శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కుట్టు మిషన్ కేంద్రాన్ని ప్రారంభించిన మేయర్

**హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 13(జనంసాక్షి):**

రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు ఆర్థిక, సామాజికంగా ప్రగతి సాధించే దిశగా ముందుకు పోతున్నట్లు మేయర్ వెల్లడించారు. అందులో భాగంగా శుక్రవారం మేయర్ గద్వాల్ విజయలక్ష్మి బోలా నగర్ కు చెందిన సహారా గ్రూప్ సభ్యులకు కుట్టు మిషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి,రూ.4 లక్షల ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు. గ్రేటర్‌లో సుమారు 47,960 స్వయం సహాయక సంఘాలలో 4,47,631 మహిళలు సభ్యులుగా ఉన్నారని మేయర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద 7000 ఎంటర్ ప్రైజెస్ లను గ్రూప్‌లకు, ఇండివిజువల్ మహిళలకు మొత్తం రూ. 410 కోట్లను ఈ ఆర్థిక సంవత్సరంలో పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మైక్రో క్రెడిట్ ద్వారా ఇప్పటికే 1718 గ్రూప్ లకు రూ.186.25 కోట్లు ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (యుసిడి) చంద్రకాంత్ రెడ్డి, జోనల్ కమిషనర్ రవికిరణ్, యుసిడి అధికారులు, సహారా గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి

### ఎమ్మెల్యే సంజీవ రెడ్డి

**నాగల్గిద్ద సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**

నారాయణఖేడ్ పరిసరాల్లో 5 ఎకరాల విస్తీర్ణంలో మినీ స్టేడియం ఏర్పాటు కృషి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవ రెడ్డి అన్నారు.నాగల్గిద్ద మండల కేంద్రంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్‌లో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు.ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం క్రీడా రంగాన్ని వృద్ధి పరిచేందుకు ప్రత్యేక బడ్జెట్‌ను సమకూర్చిందని పేర్కొన్నారు. ఇందులో ఎమ్మార్వో, ఎంపిడిఓ, హెచ్చెమ్‌లు ఉన్నారు.

## చెరువులు, కుంటలు కబ్జా చేస్తే సహించేది లేదు

- పారిశుద్ధ్య సమస్య కనిపించకుండా చర్యలు చేపట్టాలి
- మున్సిపాలిటీలలో అవసరం ఉన్నచోట డంప్ యార్డులకు స్థల సేకరణ జరపాలి
- భారీ వర్షాలకు దెబ్బతిన్న పనులు వెంటనే మరమ్మత్తులు చేయాలి
- మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష

**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 13(జనంసాక్షి)**



జిల్లాలో ఎక్కడ పారిశుద్ధ సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకో వాలని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశిం చారు. శుక్రవారం సంగారెడ్డి కలెక్టరేట్‌లో కలెక్టర్ క్రాంతివల్లూరు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్ మాధురులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. జిల్లాలో పారిశుద్ధ సమస్యలతో కుండా చూడాలని వారానికి రెండుసార్లు ఫాగింగ్ చేయాలని, డెంగ్యూ కేసులు రాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ,పరిసరాల పరిశుభ్రత పారిశుధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్న తడి పొడి చెత్తను ప్రజలు వేరుచేసి మున్సిపల్, పంచాయతీ వాహనాలలో వేసేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీల లో డంపు యార్డులు అవసరం ఉన్నచోట స్థల సేకరణ జరపాలని అధికారులకు సూచించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పనులు రోడ్లను వెంటనే మరమ్మతులు చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిన్నారం మండలంలో డెలివరీ ఆసుపత్రి లో 24 గంటల సర్వీస్ అందించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో హెచ్ఎండిఏ పరిధిలో గుర్తించిన చెరువులు కుంటలను అన్యాక్రాంతం కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని చెరువుల కుంటలు ఆక్రమణ పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకో వాలని కలెక్టర్‌కి ఆదేశించారు. భారీ వర్షాల వల్ల జిల్లాలో జరిగిన పంట నష్టం అంచనాలు చెరువుల కుంటలో జరిగిన నష్టం వివరాలను వెంటనే పూర్తిస్థాయి నివేదిక అందజేయాలని అధికారులకు ఆదేశించారు. రుణమాఫీలో లబ్ధి పొందిన వారికి వెంటనే పంట రుణాలు మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ నీటిపారుదల శాఖ పరిశ్రమలు పంచాయతీరాజ్ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలి



### జిల్లా కలెక్టర్ సంతోష్

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**

తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తో కలిసి అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 17న తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం కలెక్టరేట్ ఆవరణలో ఘనంగా నిర్వహించేదుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వేడుకలు నిర్వహనకనుగునంగా వేదిక, సిట్టింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. త్రాగునీటి ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ప్రొటోకాల్ ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డిఓ రామచందర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## నిమ్స్‌కి యూకే వైద్య బృందం

### చిన్నారులకు ఉచితంగా గుండె శస్త్ర చికిత్సలు

### వారం పాటు డా.రమణ దన్నపనేనిచే నిర్వహణ

### ఈనెల 22 నుంచి 28 వరకు ఆస్పత్రిలోనే

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**

గుండె సమస్యలతో బాధ పడుతున్న చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో నిమ్స్‌లో ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు మళ్లీ యూకే బృందం ని మ్స్ ఆస్పత్రికి రానుందని ఆస్పత్రి సంచాలకులు ప్రొఫెసర్ నగరి బీరప్ప వెల్లడించారు. యూకేలో స్థిరపడిన డాక్టర్ రమణ దన్నపనేని ఆధ్వర్యంలో ప్రతీ ఏటా వారం రోజుల పాటు నిమ్స్ భాగస్వా మ్యంతో గుండె సమస్యలున్న చిన్నారులకు ఉచితంగా శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. ఈ ఏడాదిలో ఈ నెల 22 నుంచి 28 తేది వరకు చికిత్సలను అం దిచేందుకు ఏర్పాట్లు చేశారు. గుండెకు రంధ్రం, ఇత ర గుండె సమస్యలతో బాధ పడుతున్న చిన్నారు లు ఎవరైనా ఆస్పత్రికి వచ్చి ఉచితంగా చికిత్స పొం దేందుకు ఆస్కారం ఉంది. రమణ దన్నపనేని సారథ్యంలో వైద్యులు ఫిల్ ఆర్నోల్డ్, గీతా హాలిఘేరి ,ఆనంద్ వాఘ్, నాగ కిశోర్ పుప్పాల, బ్రాన్ అటాం డి ఓగొటో, పెర్ఫ్యూజనిస్టు చెల్లప్పన్, నర్సులు లా రా బ్లాక్‌బార్న్, సలోమా సాండ్ర, కేటీ కరోలన్, దేవిడ్ ఉంగరి, వైద్య సిబ్బంది శస్త్ర చికిత్సలో పాల్గొంటారు. నిమ్స్ కార్డియో థొరాసిక్ విభాగాధిపతి ప్రొఫెస ర్ అమరేశ్వరరావు, సీనియర్ వైద్యులు గోపాల్, వైద్య సిబ్బంది సమన్వయంతో నిర్వహణ కొనసా గుతుంది. గుండె సమస్యలున్న చిన్నారులుంటే పంజాగుట్ట నిమ్స్ ఆస్పత్రి కార్డియో థొరాసిక్ వైద్యుల్ని సంప్రదించాలని డైరెక్టర్ సూచించారు.



## మా ప్రాణాలను కాపాడండి

**వీపనగండ్ల, సెప్టెంబర్ 13 (జనం సాక్షి).**

వీపనగండ్ల మండల పరిధిలోని పుల్గర్‌చర్ల గ్రామంలో ఉన్నటువంటి కొత్త చెరువులోని నీళ్లు విష కాలుష్యంగా మారాయి. గ్రామ ప్రజలు కొత్త చెరువులోని నీళ్లు ఏ విధంగా కాలుష్యంగా మారాయని పరిసర ప్రాంతాలను పరిశీలించగా ఊరు చివరలో ఉన్నటువంటి నాగరాల గ్రామ చివరలో బాయిల్డ్ రైస్ మిల్ నుండి విషపూరితమైన వ్యర్థాలను చెరువు వైపు మళ్ళించడం వలన నీళ్లు మొత్తం విష కాలుష్యంగా మారాయని గ్రామస్తులు గుర్తించామని ప్రజలు తెలిపారు. వెంటనే ఆల్ అజిత్ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమానిని నిలదీయగా వర్షపు నీళ్ళు అందులో కలిసి విషపూరితమైన వ్యర్థాలు చెరువులోకి రావడం జరిగిందని తెలపడంతో గ్రామ ప్రజలు మండిపడారు.గ్రామ ప్రజలు మాట్లాడుతూ... వర్షాలు భారీగా వస్తాయనే ఉద్దేశంతో కొత్తచెరువు వైపు విషపూరితమైన వ్యర్థాలను వదిలి గ్రామ ప్రజల్ని అనేకమైన రోగాల బారికి గురి చేశారని వారు చెప్పుకొచ్చారు. ఉద్దేశపూర్వకంగానే వదిలి గ్రామంలో ఉన్నటువంటి కొత్తచెరువు నీళ్లను విష కాలుష్యంగా మారుస్తురన్నారని వాపోయారు. ఆ నీళ్లతో పశువులను కడగడం వల్ల వాటికి చర్మపు వ్యాధులు సోకి అనారోగ్యానికి గురి చెందాయని పశువుల యజమాని తెలిపారు. ఇదే కాకుండా కొత్త చెరువులో నుండి వీపనగండ్ల రిజర్వాయర్ కి ఆ నీళ్లు రావడం వలన మిషన్ భగీరథ నీళ్లను తాగేటువంటి మండల ప్రజలు రోగాలకు గురి అయ్యే పరిస్థితి ఉందని తెలిపారు. ఈ సమస్య పైన జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి ఆల్ అజిత్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్ ను వెంటనే సీజ్ చేయాలని గ్రామ ప్రజలు తెలిపారు. సమస్యను పరిష్కరించకపోతే ప్రజలందరము కలిసి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపడతామని తెలిపారు.

## దాడి కేసులో నిందితులకు జైలు శిక్ష

### జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు

**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలోని మర్లపల్లి కి చెందిన హరిజన గోపాల్, వెంకట్ రాములు లకు దాడి కేసులో శిక్ష పడిందని జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. మర్లపల్లి కి చెందిన పరమండ్ల నాగరాజు అనే వ్యక్తి 2024 ఏప్రిల్ 24 న పోలీస్ స్టేషన్ కు వచ్చి తాను పశువుల దొడ్డిలో ఉండగా వారి పాలివారు అయిన గోపాల్, వెంకటరాములు తన పశువులదొడ్డిలోనికి అక్రమంగా ప్రవేశించి తాను తన పొలాములో నీరు పెడుతుండగా కొన్ని నీళ్లు మా పాలివారైనా పై వారి పొలంలోకి పోయాయని బూతులు తిడుతూ గోపాలు రాయితో ఎడమ కాలపై కొట్టగా రక్తం గాయమైందని, మిమ్ములను ఇద్దరిని చంపితే అడ్డు ఉండదని ఎప్పటికైనా చంపుతానంటూ మరల వెంకట రాములు కర్రతో విసరగా తప్పించుకున్నారని, ఆ సమయంలో గ్రామస్తులు వచ్చి విడిపించగా వారు ఇరువురు నన్ను చంపుతామని బెదిరిస్తూ వెళ్లారని గద్వాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినట్లు అప్పటి ఇన్వెస్టిగేషన్ అధికారి శ్రీకాంత్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేసి జిల్లా అదనపు ఎస్పి గుణశేఖర్ సూచనలతో డిఎస్పీ సత్యనారాయణ పర్యవేక్షణలో గద్వాల ఇన్చార్జి సిఐ సాక్షులను పకడ్బందీగా బ్రీఫింగ్ చేసి తగిన చర్యలు తీసుకోవాలని నేరస్తులను కోర్టులో ప్రవేశించి పెట్టగా పూర్వాపరాలను విన్న ఫస్ట్ క్లాస్ అదనపు జేఎంఎఫ్సి మెజిస్ట్రేట్ డి.ఉదయ నాయక్ నిందితులలో గోపాల్ కు 3 సంవత్సరములు, వెంకట్రాములకు 1 సంవత్సరం జైలు శిక్ష వేసి తీర్పునిచ్చారని ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు.

# రైతును రాజు చేయడమే ప్రభుత్వ ధ్యేయం

### రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**

రైతును రాజు చేయడమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం అలంపూర్ వ్యవసాయ మార్కెట్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అలంపూర్ మార్కెట్ యార్డ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ, గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని ఏర్పాటు చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశయమని అన్నారు. వ్యవసాయపరంగా, విద్యాపరంగా రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోతున్నట్లు ఆయన తెలిపారు. తాను గతంలో నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పుడు జిల్లాలోని అన్ని సాగునీటి ప్రాజెక్టులపై అవగాహన ఉందని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా సస్యశ్యామలం అయితే తెలంగాణ యావత్తు సస్యశ్యామలం అవుతుందని అన్నారు. కృష్ణ తుంగభద్ర నదుల మధ్యన ఉన్న నడిగడ్డ ప్రాంతాన్ని ప్రత్యేకంగా అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ఇప్పటి వరకు రైతుల రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. ఇంకా రెండు లక్షల పైన ఉన్న రైతులకు సాంకేతికంగా పొరపాటు జరిగిన రైతులకు రేషన్ కార్డు లేని రైతులకు ఈ నెలాఖరులోపు రుణమాఫీ చేస్తామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 42 లక్షల మంది రైతులలో ఇప్పటి వరకు రెండు లక్షల లోపు రుణాలను మాఫీ చేయడానికి 31 వేల కోట్లు వెచ్చించామని తెలిపారు. రైతన్నను, నేతన్నను రెండు కళ్ళుగా చూసుకుంటూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేనేత కార్మికులకు 30 కోట్లు మాఫీ చేసిందన్నారు. ఈసారి పంటవేసిన రైతులకే రైతు భరోసా అందిస్తామని మంత్రి తెలిపారు. అకాల వర్షాల వల్ల ఖమ్మం జిల్లాలో అనేక మంది రైతులు నష్టపోయారని రాష్ట్రంలో కూడా రైతులు నష్టపోయిన సమగ్ర నివేదిక తెప్పించి న్యాయం చేస్తామని అన్నారు. రైతులకు పంట బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి ఆదుకుంటుందని మంత్రి వెల్లడించారు. దేశవ్యాప్తంగా గద్వాల సీడ్ ప్రత్తి విత్తనాలకు డిమాండ్ ఉన్నందున ముఖ్యమంత్రితో చర్చించి ఆర్గనైజర్లతో మాట్లాడి రైతులకు న్యాయం చేస్తామని తెలిపారు. తుమ్మిళ్ళ ఎత్తిపోతల పథకంలో భాగంగా మల్లమ్మ కుంట రిజర్వాయర్ను త్వరగా నిర్మించేందుకు ముఖ్యమంత్రితో చర్చించి పనులు పూర్తి చేయిస్తామని హామీ ఇచ్చారు. ఐజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధి కొరకు ప్రత్యేక దృష్టిసారిస్తామని మంత్రి తెలిపారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితులకు న్యాయం చేసే విధంగా ముఖ్యమంత్రితో మాట్లాడి పరిహారం ఉద్యోగం అందేలా చూస్తామన్నారు. బీచుపల్లి ఆయిల్ మిల్లు ఉత్పాదకకు మిషనరీలు ఇతర ఏర్పాట్లు చేయించి వచ్చే సంవత్సరం వరకు ప్రారంభించి ఇక్కడ నిరుద్యోగాన్ని రూపుమాపుతామని అన్నారు. ఆయిల్ ఫామ్ తోటలు పెంచడం వల్ల ప్రతి రైతుకు ఎకరాకు రూ. 1.50 లక్షల ఆదాయం లభిస్తుందని అన్నారు. రైతులు విరివిగా ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి లబ్ధి పొందాలన్నారు. మారుతున్న కాలాన్ని బట్టి రైతులు నూతన సాంకేతిక పద్ధతులను అవలంబించి అధిక లాభాలు పొందాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పాలమూరు జిల్లా వాసుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉమ్మడి జిల్లాపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. ప్రజలకు అన్ని విధాల ఆదుకునేందుకు ప్రజా పాలన కార్యక్రమం నిర్వహించి ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేశామని అన్నారు. అలంపూర్, ఐజ వ్యవసాయ మార్కెట్ యార్డ్ అభివృద్ధికి కృషి చేస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, కొత్తగా ప్రమాణస్వీకారం చేసిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డప్ప, వైస్ చైర్మన్ పచ్చర్ల కుమార్ గౌడ్, డైరెక్టర్లు, స్థానిక ప్రజాప్రతినిధులతో పాటు ఆర్డిఓ రామచందర్, మార్కెటింగ్ ప్రాంతీయ ఉపసంచాలకులు ప్రసాదరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ సమగ్రాభివృద్దే ద్యేయం

### ఛైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్

**కీసర, సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

మున్సిపాలిటీ అభివృద్దే ద్యేయంగా పనిచేస్తున్నామని దమ్మాయిగూడ ఛైర్ పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ లోని 8వ వార్డు ఇందిరమ్మ కాలనిలో మున్సిపల్ సాధారణ నిధులు రూ.8 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు, 9వ వార్డు భవాని నగర్ కాలనీలో రూ. 30 లక్షలతో సీసీ రోడ్డు పనులు 15వ వార్డులో సాయి శ్రీనివాస్ నగర్ ఎక్స్ టెన్షన్ కాలనీ లో రూ.17 లక్షల తో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఛైర్పర్సన్ ప్రణీత శ్రీకాంత్, వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డితో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీ లోని ప్రజలకు తగిన వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎ.నాగమణి, డిఈఈ చిరంజీవులు, స్థానిక వార్డు కౌన్సిలర్లు మాదిరెడ్డి నరసింహ రెడ్డి, సంపన్ బోల్ స్వప్న హరిగౌడ్, గోగుల సరిత వెంకటేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, ప్రజా ప్రతినిధులు, కాలనీ ప్రెసిడెంట్‌లు, కాలనీ వాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితులకు అండగా ఉంటా

- భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ పెంచాల్సిందే
- కాంట్రాక్టర్లకు వందల కోట్లు పెంచినప్పుడు రైతులకు ఎందుకు పెంచరు ?
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

తాను ఎప్పుడూ ప్రజలకు అండగా నిలడతానని, అధికార పక్షానికి చెందిన శాసనసభ్యుడినైనా అవసరమైతే ప్రజల కోసం ప్రభుత్వంపై తిరగడతానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. శుక్రవారం జడ్చర్ల మండలంలోని దేవుని గుట్ట తండా సమీపంలో ఉదండాపూర్ భూనిర్వాసిత రైతులు, గ్రామస్తులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఉదండాపూర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు ప్రభుత్వం ఇచ్చే పరిహారం పెంచకపోతే ప్రభుత్వంతో కలబడతానని స్పష్టం చేశారు. ప్రాజెక్టులు కట్టే కాంట్రాక్టర్లకు నష్టమొస్తుందంటే వందల కోట్ల రుపాయలను పెంచే ప్రభుత్వం రైతులకు ఇచ్చే పరిహారాన్ని మాత్రం ఎందుకు పెంచదని ఆయన ప్రశ్నించారు. ఉదండాపూర్ భూ నిర్వాసితుల సమస్య, వారికి పునరావాస సహాయం పెంచాలనే విషయంగా తాను ఎమ్మెల్యే కాకముందు నుంచీ పోరాడుతున్నానని, ఎమ్మెల్యే అయ్యాక అసెంబ్లీలో కూడా మొదట ఈ సమస్య గురించే మాట్లాడానని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద 2016 లో ఎకరానికి 6.50 లక్షల రుపాయల పరిహారాన్ని ప్రకటించారని, ఇప్పుడు కూడా అదే మొత్తాన్ని రైతులకు పరిహారంగా ఇస్తామనడం ఎంత వరకూ సమంజసం అన్నారు . అప్పుడు ఈ ప్రాంతంలో భూముల ధరలు ఎలా ఉన్నాయి , ఇప్పుడు ఎలా ఉన్నాయో వేరేది వేసుకొని పరిహారాన్ని పెంచాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఉదండాపూర్ ప్రాజెక్టు పాలమూరు ప్రాజెక్టుకు గుండె వంటిదని ఇది పూర్తి చేసి కుడి , ఎడమ కాల్వలనుండి నీటిని విడుదల చేస్తే 8 లక్షల ఎకరాలకు నీళ్లు అందించవచ్చని అన్నారు . అంతటి ప్రాధాన్యత కలిగిన ఉదండాపూర్ భూనిర్వాసితుల పునరావాసం గురించి ప్రభుత్వం పట్టించుకోవాలని కోరారు. పాలమూరు ప్రాజెక్టులో అందరికంటే ఎక్కువగా నష్టపోయినవారు ఉదండాపూర్, వల్లూరు గ్రామస్తులేనన్నారు. ఇప్పటికే ఈ విషయం గురించి నీటిపారుదల శాఖ మంత్రి, ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లానని, భూ నిర్వాసితులు ఇచ్చే పరిహారాన్ని పెంచే విషయం ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉందని గతంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మేడిగడ్డ ప్రాజెక్టు సామర్థ్యాన్ని ఒక టీఎంసీ పెంచి, ప్రాజెక్టు అంచనా వ్యయాన్ని 30 వేల కోట్లు పెంచుకుందని, ఆ సమయంలోనే ఉదండాపూర్ నిర్వాసితుల సమస్యను పట్టించుకొని ఉంటే ఈ సమస్య ఎప్పుడో పరిష్కారమైయ్యేదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఉదండాపూర్ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ పెంపునకు సంబంధించిన ఫైలు విషయంగా తానే స్వయంగా ఫాలో అప్ చేస్తున్నానని తెలిపారు. పరిహారం మొత్తాన్ని పెంచడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేదంటే తాను ఒప్పుకొనేది లేదని స్పష్టం చేసారు. ఉదండాపూర్ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం పెంచాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ విషయంలో తాను ఉదండాపూర్, వల్లూరుతో పాటు మిగిలిన 7 తాండాలకు చెందిన గ్రామస్తుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై పోరాడుతానన్నారు. తాను అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేనైనా ఈ విషయంలో అవసరమైతే ప్రభుత్వంపై తిరగబడటానికి కూడా సిద్ధమేనని ప్రకటించారు. డీజిల్ ధరలు పెరిగాయని కాంట్రాక్టర్లు చెప్తే వారికి వందల కోట్ల రుపాయలు పెంచి ఇచ్చే ప్రభుత్వం, రైతులకు నష్టం కలుగుతోందంటే వారికి ఇచ్చే పరిహారాన్ని పెంచడానికి ప్రభుత్వం ఎందుకు ముందుకురాదని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగానే కొందరు నిర్వాసితులు లేవనెత్తిన సమస్యలను ప్రస్తావిస్తూ, ముంపు గ్రామాలకు అధికారులతో కలిసి తానే స్వయంగా వస్తానని, ఒక్క రోజులో కాకపోతే రెండు రోజులైనా ఆ గ్రామాల్లో తిరిగి మళ్లీ రీ సర్వే చేయించి జరిగిన తప్పులను సరిదిద్దుతానని ప్రజలకు హామీ ఇచ్చారు. దీనికి సంబంధించిన తొలి పర్యటన ఈనెల 20 న ఉంటుందన్నారు. అయితే 6 నెలలు వేచి చూద్దామని, ఈ విషయంలో నిర్వాపసితులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. ఈ విషయంలో నిర్వాసితులందరూ సహకరించాలని ఎమ్మెల్యే నిర్వాసితులను కోరారు. ఈ సమావేశంలో స్పెషల్ కలెక్టర్ ముకుందరెడ్డి, అడిషనల్ కలెక్టర్ మోహన్ రావు, ఇరిగేషన్ ఎస్ఇ శ్రీనివాస్, జడ్చర్ల తహసీల్దార్ సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి సహకరించాలి

**కంపెనీ ప్రతినిధులు 2 శాతం సీఎస్ఆర్ నిధులు ఇవ్వాలని**

**మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13(జనం సాక్షి)**

విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి పరిశ్రమల యజమాన్యం తమ వంతు సహకారం అందించాలని వైద్య,ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహ పరిశ్రమల ప్రతినిధులకు సూచించారు. శుక్రవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలో ఉన్న అతి పెద్ద, మధ్య స్థాయి కంపెనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా లో సామాజిక, విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి సిఎస్ఆర్ నిధులు కేటాయించాలని కోరారు. జిల్లాలో ఉన్నా పరిశ్రమలు జిల్లా అభివృద్ధికి సిఎస్ఆర్ ఫండ్స్‌ను తమవంతు భాధ్యతగా జిల్లా అభివృద్ధికి 2 శాతం విడుదల చేయాలని కంపెనీ ప్రతినిధులకు, యాజమాన్యాలకు సూచించారు. గతంలో సిఎస్ఆర్ ఫండ్స్ తో చేపట్టిన పనులను వెంటనే పూర్తి అయ్యేలా కంపెనీ ప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌లు చంద్రశేఖర్, మాధురి, ట్రైనీ కలెక్టర్ మనోజ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మానవ జీవితంలో భాగమవుతున్న రోబోలు



**ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ రేఖా రాజా**

**పటాన్ చేరు రూరల్ :13 సెప్టెంబర్ (జనం సాక్షి)**

ఇళ్ల పరిశుభ్రత నుంచి రిసెప్షనిస్టులు, వెయిటర్లుగా పనిచేస్తున్న సామాజిక రోబోల వరకు మానవ జీవితంలో రోబోట్ ఆపరేటింగ్ సిస్టమ్ ప్రాముఖ్యత పెరుగుతోందని, ఒకరకంగా రోబోట్లు మానవ జీవితంలో భాగమవుతున్నా యని ఐఐటీ హైదరాబాద్ లోని కృత్రిమ మేధ (ఏఐ) విభాగానికి చెందిన డాక్టర్ రేఖా రాజా అన్నారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం అధ్వర్యంలో ఈనెల 12-13 తేదీలలో 'రోబోట్ ఆపరేటింగ్ సిస్టమ్' (ఆర్ వోఎస్)పై నిర్వహించిన రెండు రోజుల జాతీయ చర్చాగోష్ఠిలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సెమినార్ లో రోబోటిక్స్ పరిచయం, ఆర్ వోఎస్ ప్రాథమిక సూత్రాలు, సిమ్యులేషన్ (అనుకరణ), విజువలైజేషన్, రోబోట్ ప్రోగ్రామింగ్ వంటి కీలక అంశాలపై బీటెక్ రోబోటిక్స్ అండ్ ఏఐ విద్యార్థులకు అవగాహనను కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రేఖ మాట్లాడుతూ, మున రోజువారీ జీవితంలో భాగముపుతున్న రోబోట్లు మనం మాట్లాడే భాషను అర్థం చేసుకోవడం, వాటికి అమర్చిన సెన్సార్లు, కెమెరాల ద్వారా సజావుగా ప్రతిస్పందించడం. అవసరమని చెప్పారు. ఈ ప్రక్రియ ఆర్ వోఎస్ ద్వారా ప్రారంభించారని, వాటిని ఈ సెమినార్ ద్వారా విద్యార్థులు. అనుభవ పూర్వకంగా అనగతం చేసుకుని, ఈ అధునాతన వ్యవస్థను ఉపయోగించి రోబోలను అదుపు చేయగలరని అన్నారు. నెదర్లాండ్స్‌లోని వాగెనింగిన్ విశ్వవిద్యాలయానికి చెందిన అక్షయ్ కుమార్ బురుసా, ముఖ్యంగా వ్యవసాయంలో రోబోటిక్స్ వినియోగిస్తున్న తీరును వివరించారు. వ్యవసాయంలో తరచుగా కనిపించే సంక్లిష్టమైన, నిర్మాణాత్మకమైన వాతావరణాలను నిర్వహించ్గల సామర్థ్యం గల రోబోట్లను అభివృద్ధి చేయడానికి ఆర్ వోఎస్ ఎలా. ఉపయోగిస్తున్నారనే దానిపై పలు అంతర్గత విషయాలను ఆయన విద్యార్థులతో పంచుకున్నారు.స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసోసియేట్ డైరెక్టర్ ప్రొఫెసర్ ఎన్. సీతారామయ్య అతిథులను స్వాగతించి, సత్కరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు ప్రొఫెసర్ సి.శ్రీనివాస్, ప్రొఫెసర్ సి.ఈశ్వరయ్యల మార్గదర్శనంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ ఏ. కిరణ్ కుమార్, డాక్టర్ జయప్రకాష్ శ్రీవాస్తవ ఈ రెండు రోజుల జాతీయ సెమినార్ ను సమన్వయం చేశారు. బీటెక్ రోబోటిక్స్ అండ్ ఏఐ విద్యార్థులతో పాటు రోబోటిక్స్ పట్ల ఆసక్తి ఉన్న ఇతర విద్యార్థులు కూడా ఈ చర్చాగోష్ఠిలో పాల్గొన్నారు.

# తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు

- ఆయిల్ పామ్ సాగులో జిల్లా అగ్రస్థానంలో నిలవాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 13( జనం సాక్షి):**

ఆయిల్ ఫామ్ సాగులో మెదక్ జిల్లా అగ్రస్థానంలో నిలవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మెదక్ పట్టణంలో గల నస్కెట్ ఏరియాలో జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఆయిల్ ఫామ్ మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్య అతిథిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లా ఆయిల్ ఫామ్ తోటలకు అనుకూలంగా ఉందని ఆయిల్ ఫామ్ పరిశోధనా సంస్థ పెదవేరి మండలం ఏలూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్రవేత్తలు జిల్లాను సందర్శించి ధ్రువీకరణ జరిగిందని తెలిపారు. 2024-25 సంవత్సరానికి మెదక్ జిల్లాలో (2) వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ తోటలు సాగుకు ప్రణాళికలు చేసుకోవడం జరిగిందని చెప్పారు. జిల్లాలో ఇప్పటివరకు 1176 ఎకరాల ఆయిల్ ఫామ్ సాగుకు రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవడం జరిగిందని ఇప్పటివరకు 25 ఎకరాల ఆయిల్ ఫామ్ తోటలు పెట్టడం జరిగిందని చెప్పారు. 2023 -24 సంవత్సరం మెదక్ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగు నిమిత్తం రైతులకు మొక్కలు సరఫరా చేయుటకు మరియు దిగుబడిని కొనుగోలు చేసి నూనె ఉత్పత్తి చేయుటకు ఈ జిల్లాలో ఫ్యాక్టరీ నిర్మించుటకు లివింగ్ ఫుడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవో ఎంఎస్ నెంబర్ 25 ద్వారా జారీ చేయడం జరిగిందన్నారు. లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు మొక్కలు ఉత్పత్తి చేయుటకు చెల్మెడ గ్రామం నిజాంపేట మండలంలో 43 ఎకరాల స్థలంలో నర్సరీని స్థాపించడం జరిగిందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2023- 24 సంవత్సరంలో 74 మంది రైతులు 336 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చెప్పడం జరిగిందని వివరించారు. ప్రభుత్వం ద్వారా 336 ఎకరాలకు సంబంధించి 13 లక్షల రూపాయల సబ్సిడీని రైతుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరిగిందని చెప్పారు. ఒక రైతు గరిష్టంగా 12. 50 ఎకరాల వరకు డ్రిప్ పరికరాలపై 90 % రాయితీ సదుపాయం కల్పించబడుతుందని తెలిపారు. ఒక ఎకరానికి ఆయిల్ ఫామ్ మొక్కలకు 9,650 మొదటి సంవత్సరం సబ్సిడీ ఇవ్వడంతో పాటు, అంతర్ పంటల సాగు కొరకు మొదటి ,రెండవ, మూడవ, నాలుగవ సంవత్సరాలకు గాను 26,450-00 సబ్సిడీ అందించడం జరుగుతుందన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు నాటిన నాలుగో సంవత్సరం తర్వాత నిరంతర దిగుబడి వస్తు 10 నుంచి 12 టన్నులు దిగుబడి సాధించవచ్చునన్నారు. ప్రస్తుతము ఒక టన్ను ఆయిల్ ఫామ్ గెల 14,500 ఈ లెక్కన సంవత్సరానికి (01) లక్ష 74 వేల ఆదాయం వచ్చునని అన్ని ఖర్చులు పోను సంవత్సరమునకు ఒక ఎకరానికి 01 లక్ష 20 వేల ఆదాయం సమకూరునని పేర్కొన్నారు. రైతులు తమ ఆయిల్ ఫామ్ ఉత్పత్తులను ఫ్యాక్టరీ వరకు రవాణా చేసుకొనుటకు అధిక చార్జీలు కేటాయించవలసి రావడం వలన కంపెనీ వారు రైతులకు ఇబ్బందికలగకుండా ప్రతి 20 కిలోమీటర్లకు ఒక సేకరణ కేంద్రం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పట్టి పరిశ్రమ శాఖ అధికారి ప్రతాప్ సింగ్ ,ఉద్యానవన అధికారులు రచన ,సంతోష్ కుమార్ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్, లివింగ్ ఫుడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ డాక్టర్ కృష్ణ, జిల్లా ఆయిల్ ఫామ్ విస్తరణాధికారులు, డ్రిప్ కంపెనీ ప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.



# మహిళా సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

మహిళా సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం మహబూబ్ నగర్ అర్బన్ మండలానికి చెందిన 57 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కేవలం మహబూబ్ నగర్ అర్బన్‌కు చెందిన 1008 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని, మహిళల సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నాదని ఆయన గుర్తు చేశారు. ఎన్ని ఆటంకాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం మహిళలకు అందించే సంక్షేమ పథకాలను కొనసాగిస్తున్నాదని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ఆర్భాటాలకు పోయి ఆర్థిక వ్యవస్థ ను చిన్నాభిన్నం చేసిందని, అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏ సంక్షేమ పథకాలను ఆపకుండా అందరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తూ పేదల ముఖాల్లో సంతోషం చూస్తున్నాదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, తాహసిల్దార్ లు ఘన్సీరాం, దేవేందర్, కాంగ్రెస్ నాయకురాలు బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్లు మోసిన్, మోయిన్ అలి,రాషెద్ ఖాన్, తిరుమల వెంకటేష్, చిన్న, మునీర్, ఉమర్, ప్రశాంత్, అంజద్, ముస్తాఖ్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, ఫయాజ్, ఆజ్మత్ ఆలి, బండి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకు పెద్దపీట



- మహిళల సురక్షిత ప్రయాణానికిఉచిత షీ-షట్లర్ బస్సు
- 34 లక్షలతో నూతన "షీ-షట్లర్" బస్సు ప్రారంభం
- జిల్లా ఎస్పి చెన్నూరి రూపేష్

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**

మహిళల భద్రతకు పెద్ద పీట వేస్తూ మహిళల సురక్షిత ప్రయాణానికి ప్రత్యేక బస్సు ఏర్పాటు చేశామని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. మహిళల సురక్షిత ప్రయాణానికి "సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్" ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత బస్సు సౌకర్యం, షీ-షట్లర్ బస్సును జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ప్రారంభించారు. శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన షీ-షట్లర్ బస్సు ప్రారంభ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లాలోని పారిశ్రామిక వాడలలో విధులు నిర్వహిస్తున్న మహిళల భద్రత, సురక్షిత ప్రయాణానికి "సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్" ఆధ్వర్యంలో న్యూలాండ్ పరిశ్రమ సహకారంతో సుమారు 34 లక్షల ఖర్చుతో నూతన "షీ-షట్లర్" బస్సును ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో ప్రజల, పరిశ్రమల భద్రత, ట్రాఫిక్ సమస్య, మహిళలపై జరుగుతున్న వివిధ రకాల నేరాలను అరికట్టాలనే ఉద్యేశంతో "సొసైటీ ఫర్ సంగారెడ్డి సెక్యూరిటీ కౌన్సిల్" ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సంస్థ పోలీసు మరియు ఫార్మా కంపెనీల అనుసంధానంతో నడుస్తుందని తెలియజేశారు. జిల్లాలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ మహిళల సురక్షిత ప్రయాణానికి ప్రత్యేక బస్సు సౌకర్యం కావాలని, ఈ బస్సును ప్రారంభించడం జరుగుతుంది అన్నారు. ఈ బస్సు గాగిల్లాపూర్ నుండి జిన్నారం రూట్లో రోజు ఉదయం, మధ్యానం, సాయంత్రం నడుస్తుందని, ఆ రూట్‌లో ప్రయాణించే మహిళలు, స్కూల్ పిల్లలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ బస్సు జీపీఎస్‌కి అనుసందానమై ఉంటుందని, దీని ద్వారా షీ సేఫ్ యాప్ ను ఉపయోగించి ఈ బస్సు ఏ సమయానికి ఎక్కడ వుందో అనే సమాచారం సులువుగా తెలుసుకోవచ్చు అన్నారు. మహిళలు షీ యాప్ ను తప్పకుండా డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. ఈ బస్సులో మహిళల భద్రతకు మహిళా పోలీసు సిబ్బంది అందుబాటులో ఉంటారని అన్నారు. ఈ ఎస్ఎస్ఎస్ సి సొసైటీ ద్వారా జిల్లాలో ట్రాఫిక్ సమస్య ఉన్న ప్రాంతాలలో ట్రాఫిక్ సమస్యను నియంత్రించడానికి "ట్రాఫిక్ టాస్క్ ఫోర్స్" పేరుతో బైక్స్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్లు జిల్లా ఎస్పీ వివరించారు. ఈ టి-షట్లర్ బస్సు ఓపెనింగ్ కార్యక్రమంలో ఎస్ఎస్ఎస్‌సి వైస్ చైర్మన్ అధనపు ఎస్పీ ఎ.సంజీవ రావ్, జనరల్ సెక్రెటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రమణారెడ్డి, ఎస్ఎస్ఎస్‌సి మేనేజ్మెంట్ మెంబర్స్, న్యూ ల్యాండ్ కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ సిహెచ్ రవి, శారద కంపెనీ సెక్రెటరీ, పి.అశోక్, జి.రాము రామకృష్ణ, డివి.రెడ్డి, శ్రీధర్ నాయక్, భాస్కర్ న్యూలాండ్ అడ్మిన్, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



## శాఖపరమైన పనితీరు మెరుగు పడాలి

**జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్**

**మఖ్తల్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

శాఖాపరమైన పనితీరును మెరుగు పరచుకోవాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. శుక్రవారం మక్తల్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసీల్దార్ కార్యాలయ అధికారులతో శాఖ పరమైన వివిధ అంశాల గురించి సమీక్షించారు. పదో తరగతి విద్యార్థులకు కుల దృవీకరణ పత్రాలను ఎప్పటికప్పుడు జారీ చేయాలన్నారు. మక్తల్ లో నిర్మించే నూతన ఆసుపత్రి భవన నిర్మాణం కోసం 10 ఎకరాల స్థల సేకరణ ఎంత వరకు వచ్చిందని తహశీల్దారు సతీష్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. మండలంలో సర్వేయర్ పోస్ట్ ఖాళీగా ఉందని తహసిల్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. మక్తల్ మిని ట్యాంక్ బండ్ సమీపంలో ఖాళీగా ఉన్న ఆర్ అండ్ బి స్థలంలో ఏమేమి నిర్మించాలో ప్రతిపాదనలు తయారు చేయాలని మక్తల్ మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర్ కు సూచించారు. మక్తల్ నియోజకవర్గంలో ఇంటింటి సర్వే ఎంతవరకు వచ్చిందని, గ్రామాల వారీగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 17న ప్రజా పాలన దినోత్సవ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారి వాసు దేవరాజ్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, బిఎల్‌వో పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం


**బిఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మాగనూర్ (జనం సాక్షి):**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నదని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం మాగనూర్ మండలంలోని వడ్వాట్, కొత్తపల్లి గ్రామాలలో మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ ఎన్నికల్లో మీకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం అభయహస్తం కార్యక్రమం ద్వారా కేవలం 500 రూపాయలకే ఎల్.పి.జి సిలిండర్ ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ పథకం లక్ష్యం మహిళా సాధికారత, ముఖ్యంగా దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారం తగ్గించడం,వారికి కాలుష్యరహిత వంట మాధ్యమాన్ని అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని తెలియజేశారు. ఈ పథకంలో అందరినీ లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరిగిందనీ తెలిపారు.గత 3 సంవత్సరాలుగా ఒక్కో కుటుంబానికి సగటుగా ఎన్ని సిలిండర్లు వినియోగం అవుతున్నాయన్నదాన్ని ఆధారంగా తీసుకుని సంవత్సరానికి సరిపడ సిలిండర్ లను ప్రభుత్వం కేవలం 500రూపాయలకే అందించనుందని తెలిపారు. మీకు రావాల్సిన గ్యాస్ సబ్సిడీ డబ్బులు ప్రభుత్వమే నేరుగా మీ గ్యాస్ సిలిండర్ అకౌంట్ కు జతచేయబడిన బ్యాంక్ అకౌంట్‌లో కేవలం 4 రోజులలో జమ చేస్తుందని అన్నారు. ఈ విషయాల్లో ఏమైనా అవకతవకలు జరుగుతున్నట్లయితే 1967 లేదా 180042500333 పోన్ నంబర్లకు సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మండల నాయకులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# అత్యాచార, హత్యాచార పర్వంలో..?



**- వి.శాంతి ప్రబోధ**

'ఏమైపోతుందో ఈ లోకం ఏమైపో తుందో' వార్తలు చూస్తున్న అత్తగారి స్వగతం.'ఆడ ఏడనో డాక్టరమ్మను చెరబట్టి చంపే సిన్రట' అంటూ పనిలో పడిరది యాదమ్మ. 'పెద్దలు అందుకే అన్నారేమో.. ఆడ పిల్లగా పుట్టడం కంటే అడవిలో మానై పుట్టడం మేలని "గొణిగింది అత్తగారు. జరిగింది మనిషన్న వాళ్ళనెవరినైనా కది లించే సంఘటనే. అందుకే దేశమంతా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు దేశమంతా, ఏ మూల కెళ్ళినా ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి 15 నిముషాలకు ఒక రేప్ యధేచ్ఛగా జరుగుతున్నదని క్రైమ్ రికార్డ్స్ చెబుతున్నాయి. ఇక రికార్డు కాని వాటి సంగతి? ఈ దేశంలో కులం, మతం, ప్రాంతం, జాతి, వర్గ భేదం లేకుండా ఆరు నెలల పసిగుడ్డు నుంచి చావుకు కాళ్ళు చాచిన పండుటాకు వరకు అంతా ఎప్పుడైనా ఎక్కడైనా ఎన్నడైనా బాధితులుగా మారి పోవచ్చు. కారణం వాళ్ళు ఆడ పుట్టుక పుట్టడమే. అదే విధంగా ఈ దేశంలో కులం, మతం, ప్రాంతం, జాతి, వర్గ భేదం లేకుండా ఏ పురుషుడైనా రేప్‌కి పాల్పడవచ్చు.

మహిళల మర్మ స్థానాన్ని వాళ్ళ జన్మ హక్కుగా ఏమైనా చెయ్యొచ్చు అని అనుకుంటూఉంటారు. అలా అనుకునే వాతావరణం మన సంస్కృతి సంప్రదాయాల్లోనే ఉంది. అందుకే మానవ జన్మ స్థానాన్ని తనకు నచ్చినట్టు ఆడుకునే క్రీడా మైదానంగా, సామూహిక క్రీడా మైదానంగా మార్చే స్తున్నారు కొందరు. ప్రతిఘటించి అలసి పోయి రసివోడుతున్న హృదయాల్ని నిర్దాక్షిణ్యంగా హత్య చేస్తున్నారు.నిర్భయ, దిశ, కేసుల తర్వాత దేశ వ్యాప్తంగా సంచలనం కలిగించిన జూనియర్ డాక్టర్ సంఘటనలే కాదు. అంత కంటే దారుణ హింసకు గురి చేసి చంపేసిన సంఘటనలున్నాయి. అయితే ఒక నిర్భయకు, ఒక దిశకు, ఒక డాక్టర్ కేసు రేపిన సంచలనం అవి కలిగించలేదు. ప్రజల నుంచి అంతటి స్పం దన రాలేదు. కారణం ఏం టి? ఆ సం ఘట నలకు మీడియా ఇచ్చిన విలువ, ప్రచారం మిగతా సంఘ టనల్లో లేకపో వడమే. మరి ఎందుకని ప్రచారం లభించలేదు? అంటే స్పష్టంగా అర్థమయ్యే విషయం మహిళలందరూ ఒకటి కాదనేగా. తప్పు చేసినవారు ఎవరైనా తప్పనిసరిగా శిక్షించాలి. ఏ పార్టీ వారైనా, ఏ మతం వారైనా, ఏ కులం వారైనా, ఏ వర్గం వారైనా శిక్షించాలి. కానీ అలా జరగదు. వాస్తవాలు బొంద పెట్టేస్తారు. కొత్త అబద్ధాలు పుట్టించేస్తారు? నేరస్తుడిని కాకుండా మరెవరికో నేరస్తుడిగా శిక్షిస్తారు. అదంతా పాలకుల, ఏలికల అండదండలతోనే జరు గుతూ ఉంటుంది. రసివోడుతున్న రాచ పుండు లాంటి అత్యాచారాలు హత్యా ఘటన లకు పైపైన పూత పూసే మందుల్లాంటి చర్యలు తప్ప ఆ పుండు పుట్టడానికి కారణం వెతికి మూల చికిత్స చేయలేమా? మరో చోట మరో వ్రణం రాకుండా కాపాడు కోలేమా?మనసు ఉంటే మార్గం ఉంటుంది. మన పాలకులకు అది లేనట్లే అనుకోవచ్చా? మాకు మనసుంది అన్నట్లు 2012లో నిర్భయ పై జరిగిన గ్యాంగ్ రేప్ తర్వాత క్రిమినల్ జస్టిస్ సిస్టంలో మార్పులు చేశారు. కానీ ఫలితం ఏమిటి? ప్రభావం ఏంటి ఫలితం అందుకున్నామా? 2019లో నేరం చేశారని ఆరోపిస్తూ తక్షణమే నలుగురిని కాల్చి పారేశారు. కానీ సమస్య పోయిందా? లేదు, సమస్య మూలాల్లోకి వెళ్లనంత వరకు వేరు పురుగు విస్తరిస్తూనే ఉంటుందన్న విషయం మర్చిపోతే ఎలా? అమ్మాయిల కురచ దుస్తుల్ని దోషిగా మార్చి మన మగపిల్లల్ని రేపిస్టులుగా మారుస్తున్న సమాజంగా గుర్తింపు పొందుతున్నాం. ఆ గుర్తింపుతో సంబరప డదామా లేక మన ఆడపిల్లల్ని, మహిళల్నే కాదు మగపిల్లల్ని, పురుషుల్ని కాపాడు కోవడానికి నడుం కడదామా?! మరి, మన బుర్రలో దూరిన వేరుపురుగు ఏరివేసే బాధ్యత కుటుంబం, కుల-మత-వర్గ వ్యవస్థలతో కూడిన సమాజం, ప్రభుత్వం తీసుకుంటుందా?! రేపిస్టులకు, నేరస్థులకు కొమ్ము కాసే ప్రభుత్వంలో మహిళల మాన, ప్రాణాలకు రక్షణ నేతి బీరకాయలో నెయ్యి చందంగానే ఉంటుంది. నిజ్జంగా పాలకు లకు శ్రద్ధ, పట్టింపు ఉంటే వేరుపురుగు లాంటి రేపిస్టులను, నేరస్తులను కఠినంగా శిక్షిస్తారు. వారిలో పరివర్తనకు కృషి చేస్తారు. మహిళను తోటి వ్యక్తిగా గౌరవించే విధంగా కుటుంబంలో, గ్రామంలో, సమాజంలో ఉగ్గుపాలతో నేర్పుతారు. విద్యలో దాన్ని భాగం చేస్తారు. అత్యాచారం, హత్య ఎంత అనాగరిక చర్యలో, ఎంత పెద్ద నేరమో తెలియజేస్తూ ప్రజల్లో చైతన్యం కలుగజేస్తారు.కోవిడ్ వస్తే మాస్కులు పెట్టుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రజలలో చైతన్యం తెచ్చినట్లే, నిరక్షరాస్యత అధికంగా ఉన్న మన సమాజానికి గూగుల్ పే, ఫోన్ పే, పేటియం వంటివి అలవాటు చేసినట్లే అత్యాచార నిరోధానికి కూడా చేయొచ్చు. అందుకు కావాల్సింది సంకల్ప బలం, చిత్తశుద్ధి. అది లేనంత వరకు అత్యాచార, హత్యాచార పర్వం కొనసాగుతూనే ఉంటుంది.భారతీయ మహిళ మాన ప్రాణాలు కోల్పోతూనే, భారతీయ పురుషుడు రేపిస్టు గా, భారతదేశం రేపిస్ట్ దేశంగా అభాసు పాలవుతూనే ఉంటారు.



## నగరాభివృద్ధిలో ఇంజనీర్లదే కీలక పాత్ర

నగర మేయర్ సునీల్ రావు

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** కరీంనగర్ అభివృద్ధిలో ఇంజనీర్లది కీలక పాత్ర అని నగర మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. శుక్రవారం నగరంలోని వైశ్య భవన్ లో ఏర్పాటుచేసిన అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బుల్డ్ ఎక్స్ ఫో -2024 5వ ఎడిషన్ సునీల్ రావు చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ ఈగల రాజేందర్ అధ్యక్షత వహించగా మేయర్ మాట్లాడుతూ... నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులకు ఇంజనీర్లు ఎంతో సహకరిస్తున్నారని వాళ్ళ మేలును ఎన్నటికీ మరవలేమన్నారు.మార్కెట్లోకి వస్తున్న కొత్త ఆధునిక పరిజ్ఞానంతో కూడిన ప్రావీణ్యాన్ని అభివృద్ధిలో ఉన్న ఇంజనీర్ల పాత్ర మరింత అవసరమన్నారు. నగరాన్ని సుందరీకరణ చేయడంలో ఇంజనీర్ల పాత్ర విశేషము అన్నారు. సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ... దేశ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర గణనీయమన్నారు. భారీ ప్రాజెక్టులను సైతం రూపొందించి ప్రజలకు అందించడంలో ఎంతో కృషి చేస్తున్నారని ఇంజనీర్లకు సుడా తరఫున సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన స్టాల్స్ ను అతిథులు సందర్శించి అభినందనలు తెలిపారు. మూడు రోజులపాటు జరగనున్న ఎక్స్పోకు మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. అసోసియేషన్ ఆఫ్ కన్సల్టింగ్ సివిల్ ఇంజనీర్స్ ఆర్గనైజింగ్ కమిటీ సెక్రటరీ గడ్డం హరికిషన్, మర్రి రాజేశ్, కాచర్ల రాజ్ కుమార్, కోలఅన్నారెడ్డి, అశ్విన్ కుమార్, సబ్బని శ్రీనివాస్, నల్ల లక్ష్మయ్య, శ్రీకాంత్ వర్మ, సురేష్ బాబు, ప్రమోద్ కుమార్, రంజిత్ కుమార్, శ్రీధర్, అనిల్, బషీరుద్దీన్, అజ్మత్ అలీ, శ్రావణ్, పనిందర్, వెంకటేష్, సయ్యద్ ఇఫ్తేకార్ హైమద్, రాజగోపాల్,తదితరులు పాల్గొన్నారు.



## జాతీయ అవార్డు సాధించిన విద్యార్థినికి అభినందన

**జగిత్యాల్ బ్యూరో (జనంసాక్షి):**

2022-23 విద్య సంవత్సరం లో ఇన్స్పైర్ మానక్ అవార్డ్స్ ప్రాజెక్టు కాంపిటీషన్ లో భాగంగా మన జిల్లా నుండి జిల్లా స్థాయి ,రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని జాతీయ స్థాయి కి ఎంపికైన జిల్లా పరిషద్ ఉన్నత పాఠశాల,గోదుర్ విద్యార్థిని ఫిజికల్ సైన్స్ నవశ్రీ ఎంపికయి, ఈ నెల 17,18 తేదీలలో న్యూ ఢిల్లీ ప్రగతి మైదాన్ లో జరుగు-11 వ జాతీయ ఇన్స్పైర్ అవార్డ్స్ ఎగ్జిబిషన్ మరియు పోటీలలో పాల్గొనటానికి వెళ్తున్న సందర్భంగా విద్యార్థిని నవ్యశ్రీ (జిఖఉూ గోదుర్ పాఠశాల ) ని, గైడ్ టీచర్ శారద అభినందిస్తున్న జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ,కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మరియు గోధుర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారి మధు పాల్గొన్నారు.ఈసారి ఇన్స్పైర్ అవార్డ్స్ కి నామినేషన్లు వేయుటకు చివరి తేది 15- 9- 2024 ,ఇప్పటివరకు మన జిల్లా లోని అన్ని పాఠశాల ల నుండి 559 నామినేషన్లు వచ్చాయని జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ తెలిపారు.2023-24 సంవత్సరానికి ఇన్స్పైర్ అవార్డ్స్ జిల్లా స్థాయి ఎగ్జిబిషన్ అక్టోబర్ లో ఉంటుందని జిల్లాస్థాయికి ఎంపికయిన 60 మంది విద్యార్థుల పాల్గొంటారని జిల్లా విద్యాధికారి డాక్టర్ జగన్మోహన్ రెడ్డి తెలియజేశారు.

## శ్రమదానంతో పరిసరాలు కళకళ

కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (జనంసాక్షి):**
శ్రమదానంతో పరిసరాలు పచ్చదనంతో వెల్లివిరియాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్ అన్నారు. శుక్రవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో వివిధ శాఖ అధికారులు, సిబ్బంది శ్రమదానం చేసి పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్ లను ఎరివేయడం జరిగింది. భవన సముదాయం ప్రాంగణంలోని పలు ప్రాంతాలను వివిధ శాఖలకు గతంలో వాటి పరిరక్షణకు చేయడానికి కేటీయించడం జరిగింది. భవన సముదాయం కలియ తిరుగుతూ గార్డెన్ నిర్వాహకులకు పలు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. కార్యాలయాల్లోని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. వివిధ శాఖల సిబ్బంది వారికి కేటాయించిన ప్రాంతాలలోని పిచ్చి మొక్కలను తొలగించారు. కలెక్టర్, అదనపు కలెక్టర్ స్వయంగా ప్లాస్టిక్, చెత్తను తొలగించారు.కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు ఎత్తివేత..

ఈ నిర్ణయం తీసుకోవడం గమనార్హం. దీంతో రైతులకు మేలు చేకూరనుంది.దేశీయంగా ఉల్లి ధరలు పెరగకుండా ఎగుమతులపై కేంద్రం గతేడాది ఆంక్షలు విధించింది. తొలుత ఉల్లిపై 40 శాతం ఎగుమతి సుంకం విధించింది. ఈ ఏడాది మే నెలలో ఎగుమతుల సుంకం తొలగించినప్పటికీ.. టన్నుకు 550 డాలర్లకు కనీస ధరను నిర్ణయించింది. అంటే అంత కంటే తక్కువకు ఉల్లిని రైతులు ఎగుమతి చేయడానికి వీల్లేదు. ఎగుమతులను నిరాశపరిచి దేశీయంగా ఉల్లి లభ్యతను పెంచే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకుంది.మహారాష్ట్రలో ఉల్లిని ఎక్కువగా ఉత్పత్తి చేస్తుంటారు. ఉల్లిపై ఆంక్షలు విధించడంపై కొంతకాలంగా ఉల్లి రైతులు గుర్రుగా ఉన్నారు. పలు చోట్ల రోడ్లెక్కిన సందర్భాలూ ఉన్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా కూటమిపై ఆ ప్రభావం పడింది. ముఖ్యంగా నాసిక్ ప్రాంతంలో తాము ఉల్లి రైతుల ఆగ్రహాన్ని చవిచూసినట్లు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే స్వయంగా ఓ సందర్భంలో వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో ఉల్లి ఎగుమతులపై ఆంక్షలు తొలగించడం గమనార్హం. జమ్మూకశ్మీర్, హరియాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడగా.. మహారాష్ట్ర ఎన్నికల తేదీలు త్వరలోనే వెల్లడి కానున్నాయి.బాస్మతి బియ్యంపైనా కనీస ఎగుమతి ధర నిబంధనను తొలగించినట్లు కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. ప్రస్తుతం టన్నుకు కనీస ఎగుమతి ధరను 950 డాలర్లుగా కేంద్రం నిర్ణయించింది. ఈ నిబంధన తొలగింపుతో బాస్మతి బియ్యం ఎగుమతులతోపాటు రైతుల ఆదాయం కూడా పెరుగుతుందని మంత్రి పేర్కొన్నారు.

## భూ ఆక్రమణలపై కఠిన చర్యలు

- డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి
- అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్

**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :**
జిల్లాలోని ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూ ములలో జరిగిన భూ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్‌లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురు వారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సంభందిత అధికారులతో భూ ఆక్రమణల పై సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ, మండలాల వారీగా ప్రభుత్వ భూములు, చెరువు శిఖం భూములు, నాలాల పై జరిగిన ఆక్రమణలను గుర్తించి నివేదిక అందజేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారుమంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమా నాయక్, మున్సిపల్ కమిషనర్లు, తహసిల్దార్‌లు, అధికారులు పాల్గొన్నారు.

**డ్రగ్స్ నష్టాల పై విస్తృత ప్రచారం కల్పించాలి**

జిల్లాలో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను



ఆదేశించారు.గురువారం మాదక ద్రవ్యాల, డ్రగ్స్ నియంత్రణ కోసం చేపట్టిన చర్యలపై సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశంలో మాట్లాడుతూ డ్రగ్స్, మాదకద్రవ్యాల ని యంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాలు, మోడల్ పాఠశాలలు, వసతి గృహాలు, గురుకుల పాఠశాలల్లో డ్రగ్స్, మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై వైద్య అధికారులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు.ఏసిపి జి. క్రిష్ణ, రామగుండం ఏసిపి మడత రమేష్ ,జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ,అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

**నిమజ్జనం ఏర్పాట్ల పరిశీలన**

జిల్లాలో వైభవోపేతంగా గణేష్ నిమజ్జనం జరిపేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను చేసినట్లు అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ తెలిపారు.శుక్రవారం పెద్దపల్లి ఎల్లమ్మ చెరువు వద్ద గణేష్ నిమజ్జనానికి చేసిన ఏర్పాట్లను అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ పరిశీలించారు.అనంతరం అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ వినాయక నిమజ్జనానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు పోలీసులు అందించేలా చర్యలు తీసుకున్నామని అదనపు కలెక్టర్ తెలిపారు. గణేష్ నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు భారీ క్రేన్లు, లైటింగ్ ఏర్పాట్లు, సీసీటీవీ ఏర్పాట్లు చేశామని , గణేష్ నిమజ్జనం నేపథ్యంలో గజ ఈతగాళు మెడికల్ క్యాంపులు, ఫైర్ సర్వీస్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు.అంతకు ముందు అదనపు కలెక్టర్ మంథనిలోని నిమజ్జనం పాయింట్లను సందర్శించి వినాయక నిమజ్జనానికి చేయాల్సిన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు.ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**పర్యవేక్షించిన ప్రభుత్వ విప్ అడ్లూరి**

**పెద్దపల్లి,సెప్టెంబర్ 13(జనంసాక్షి) :**
శనివారం పెద్దపల్లి జిల్లాలో జరగనున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పర్యటన కు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.శుక్రవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మారం మండలం నంది మేడారం పంప్ హౌస్ వద్ద ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్ ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష , రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ డిప్యూటీ ముఖ్యమంత్రి సెప్టెంబర్ 14న ధర్మారంలో పర్యటించడం జరుగుతుందని, ఉపముఖ్యమంత్రి పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేశామని, పెద్ద ఎత్తున ప్రజలు విచ్చేసి ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఉపముఖ్యమంత్రి పర్యటనకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేస్తున్నామని బహిరంగ సభలో డిప్యూటీ ముఖ్యమంత్రి పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. బహిరంగ సభ అనంతరం హెలిపాడ్ ద్వారా హైదరా



బాద్‌కు బయలుదేరుతారని కలెక్టర్ పేర్కొన్నారు కలెక్టర్ వెంట డిసిపి ఎం చేతన, అధికారులు పాల్గొన్నారు.

**భట్టి పర్యటనను విజయవంతం చేయాలి**

**- ఎమ్మెల్యే విజయరమణ రావు**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ మరియు పలువురు ప్రజా ప్రతినిధులు పెద్దపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి శనివారం వస్తున్న సందర్భంగా స్థల ఏర్పాట్లను అధికారులతో మరియు ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించిన పెద్దపల్లి శాసనసభ్యులు .చింతకుంట విజయరమణ రావు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు. మాట్లాడుతూ.శనివారం రోజున జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో 132/33 కె.వి సబ్ స్టేషన్ కు శంకుస్థాపన మరియు పెద్దపల్లి పట్టణంలో వ్యవసాయ మార్కెట్లో విద్యుత్ సబ్ స్టేషన్లకు శంకుస్థాపన అలాగే పెద్దపల్లి ఎస్టి కాలనీలో భూమి పూజ అనంతరం రాఘవపూర్, రంగాపూర్ గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన మరియు పెద్దపల్లి ఆర్డీవో కార్యాలయం ఆవరణలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,పలువురు మంత్రులు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని అన్నారు.అనంతరం పెద్దపల్లి జెండా చౌరస్తా దగ్గర జరిగే పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అలాగే ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ తోపాటు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి, విద్యుత్ అధికారులు, పోలీస్ అధికారులు, పలు శాఖల అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మీరే న్యాయం చెయ్యాలి

దుర దృష్టకరమని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ అన్నారు. మృతుల కుటుంబాలకు పరిహారం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. ఒక్కో కుటుంబానికి రూ.2లక్షల చొప్పున ఇస్తామని తెలిపారు. తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తే దేశానికి, పశ్చిమ బెంగాల్‌కు మేలు జరుగుతుందని భాజపా సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మంత్రి కైలాస్ విజయ్‌వర్గీయ వ్యాఖ్యానించారు. అప్పుడే ఆ రాష్ట్రంలో మానవ హక్కులకు రక్షణ ఉంటుందన్నారు. కోల్‌కతాలోని ఆర్‌జీ కర్ ఆస్పత్రిలో వైద్య విద్యార్థినిపై హత్యాచార ఘటనతో తృణమూల్ ప్రభుత్వం పెద్ద ఎత్తున నిరసనలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో జూనియర్ వైద్యులతో చర్చల్లో ప్రతిష్టంభన జూనియర్ వైద్యులతో చర్చల్లో ప్రతిష్టంభన కొనసాగుతున్న వేళ గురువారం తీవ్ర అసహనానికి గురైన దీదీ.. ప్రజల కోసం సీఎం పదవికి రాజీనామా చేసేందుకు సైతం సిద్ధంగా ఉన్నానంటూ సంచలన ప్రకటన చేయడంపై విజయ్‌వర్గీయ పైవిధంగా స్పందించారు.

## నిమజ్జనానికి పటిష్ట బందోబస్తు

- **జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్**

జగిత్యాల్ బ్యూరో (జనంసాక్షి):గణేష్ నిమజ్జనోత్సవానికి సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డిఎస్పీలు, సి.ఐ లతో జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనోత్సవానికి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. గణేష్ నిమజ్జనోత్సవనీ ప్రణాళిక ప్రకారం జరగాలని, ఎక్కడ ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్ అదికారులు అన్ని శాఖలతో సమన్వయం చేసుకుని విధులు నిర్వర్తించాలన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా ట్రాఫిక్ కు ఎలాంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్ డైవర్షన్ చేయాలని సూచించారు. నిమజ్జననకి డిజే ఏర్పాటుకు అనుమతి లేదని మండపం నిర్వహకులు, కమిటీలకు అధికారులు వివరించి చెప్పాలని సూచించారు. ఎటువంటి సమస్యలు, ఘర్షణలు లేకుండా చర్యలు చేపట్టాలని, సమస్యాత్మక ప్రాంతాలు వుంటే బందోబస్తును పెంచాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య



ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిని బైండోవర్ చేయాలని అన్నారు. అవసరమైన ప్రదేశాల్లో ప్రత్యేక పికెట్ ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జనోత్సవానికి అవసరమైన నిమజ్జనానికి వినియోగించే క్రేన్స్, లైటింగ్స్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటుపై సంబంధిత శాఖల సమన్వయంతో నిమజ్జనాన్ని విజయవంతం చేయాలని సూచించారు. శాంతి పూర్వకమైన వాతావరణంలో వినాయకుని నిమార్జనం జరగాలని దానికి ప్రజలు కూడా సహాయ సహకారాలు అందిచాలని ఎస్పీ కోరారు.ఈ యొక్క సమావేశం లో డిఎస్పీలు రఘుచంధర్, ఉమా మహేశ్వర రావు, డి సి ఆర్ బి, ఎస్బి, సిసిఎస్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్,అరఫ్అ లిఖాన్, లక్ష్మీనారాయణ,సి.ఐ లు వేణుగోపాల్,రవి, కృష్ణ రెడ్డి,సురేష్ ,నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## 'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**100% ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించండి :కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల్ బ్యూరో(జనంసాక్షి):జిల్లా కలెక్టర్ మీటింగ్ హాల్లో శుక్రవారం, 2025 మార్చిలో జరగబోయే పదవ తరగతి పరీక్షల సన్నాహక సమావేశాన్ని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధ్యక్షతన జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మండల విద్యాధికారులకు, నోడల్ అధికారులకు,రెసిడెన్షియల్ పాఠశాల కోఆర్డినేటర్లకుకాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే ఎస్ఎస్సి పరీక్షల్లో 100%ఉత్తీర్ణత సాధించేందుకు కావలసిన కార్యచరణ ప్రణాళికను రూపొందించాలని, అందుకుగాను ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు , ఎంఈఓ లు అందరూ కృషి చేయాలని కోరారు. ముందుగా అన్ని పాఠశాలలో పదవ తరగతి లో చదువులో వెనుకబడిన విద్యార్థులు అందరిని గుర్తించి రాబోయే ఏడు నెలలు వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించి 100% ఉత్తీర్ణత



సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డిమాట్లాడుతూ విద్యార్థుల యొక్క చదవడం రాయడంపై ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలన్నారు.గుణాత్మక ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని కోరినారు. ఈ సమావేశంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కొక్కుల రాజేష్ ,మండల విద్యాధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల రీజనల్ కోఆర్డినేటర్స్ పాల్గొన్నారు.

జనంసాక్షి www.janamsakshi.org
శనివారం
14 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# బస్టాండా.. ప్రైవేటు వాహనాల అడ్డనా?

**తరచు వాహనాలు అపహరణ గురవుతున్నాయి**

**ప్రైవేటు వాహనాల ఇష్టారాజ్యం అడ్డ దిడ్డం**

**వాహనాలు నిలుపు కోవాలంటే బస్టాండే కేరాఫ్**

**వచ్చే వాహనాలను అడిగే నాథుడు లేడు ఎందుకు**

**వస్తున్నారో అర్థం కానీ పరిస్థితి**

**చోద్యం చూస్తున్న సంబంధిత అధికార యంత్రాంగం**



**భువనగిరి ప్రతినిధి ,సెప్టెంబర్ 13 (జనం సాక్షి)**
పేరు కు మాత్రమే ఆర్టీసీ బస్టాండ్ ,ఆవరణలో అన్ని ప్రైవేటు వాహనాలే . జిల్లా కేంద్రమైన భువనగిరి లో వందలాది వాహనాలు
కార్లు ,టాటా ఏసీలు, ఆటోలు ద్విచక్ర ఇతర వాహనాలు తో చుట్టూ నిండిపోతుంది. రాష్ట్రంలో ఎక్కడలేని పరిస్థితి కనబడుతుంది. ఆర్టీసీ నిబంధనల ప్రకారం బస్టాండ్ ఫర్ లాంగ్ దూరంలో ప్రైవేటు వాహనాలు నిలుపుదల చేయాలనేది సూచన ఇక్కడ మాత్రంఅడిగే నాథుడు లేడు ప్రైవేట్ వాహన దారులందరికీ పార్కింగ్ అడ్డా గా మారిపోయింది. ప్రయాణ ప్రాంగణానికి నాలు వైపుల దారులు ఉన్నాయి. దొంగలకు ఇదే అదునుగా మారింది అనే అభిప్రాయం స్థానికుల లో ఉంది. ఇటీవల కాలంలో యదేచ్చగా పట్టపగలు బైకులు అపహరణకు గురవుతున్నాయి. ఇంత జరుగుతున్న పట్టించుకునే నాథుడు లేడు. ఆర్టీసీ అధికారులు మాత్రం తమకేమీ పట్టి పట్టనట్లు గానే ఉన్నారు. చాలా సందర్భాలలో ప్రైవేటు వాహనాలు ముఖ్యంగా ఆటోలు ఆర్టీసీ బస్సులకు అడ్డదిడ్డంగా వచ్చి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రశ్నిస్తే ఆర్టీసీ డ్రైవర్ పై జులుము చేసిన సంఘటనలు అనేకం. ప్రైవేట్ వాహనదారులను రాజకీయ అండ దండలు తమ నాయకులతో పోలీస్ స్టేషన్లకు ఫోన్ లు చేయించుకుని సమస్యలు కాకుండా చూసుకుంటారు. ప్రైవేట్ వాహన దారులు స్థానికులం అనే పట్టు చూపిస్తుంటారు. ఆటో వాహనదారులు బస్టాండ్ అంతా తమదే రాజ్యం ఉన్నట్టుగా సరా సరిగా బస్సులు నిలిపే ఫ్లాట్ ఫారం దగ్గరకు వెళ్లి ప్రయాణికులు దిగుతూ, ఎక్కుతుంటే ఇబ్బందులు కలిగించే విధంగా ఆటోలో ఎక్కించు కోవడానికి పోటీపడి పిలుస్తుంటారు. బస్ స్టాండ్ లో తిను బండారాలు అమ్ముకునే ఆకర్స్ తరహాలో ఆటో వాళ్ళు ప్రయాణికులు డోరు దగ్గర కు వచ్చి ఆటో... ఆటో. రా అంటూ పిలుస్తూ తీసుకు వెళ్తుంటారు. ఇదంతా అటు ఆర్టీసీ అధికారులు , పోలీసులు చోద్యం చూస్తున్నట్టుగానే ఉంటుంది. నియంత్రణ అనేది లేకపోవడంతో రోజురోజుకు ఇష్టారాజ్యం మారిపోతుంది. ఆటో నిలుపుదలకు స్టాండ్ ఉన్నప్పటికీ ప్లాట్ ఫారాల చుట్టూ విధించగా బస్సుల తరహాలో తిరుగుతూ అందరిని ఆశ్చర్యం కొలుపుతుంటారు.పట్టణ నడిబొడ్డున ఉన్న బస్టాండ్ చుట్టూ విశాలమైన స్థలం ఉండడం చేత ప్రైవేట్ వాహన దారుల కు అడ్డగా మారిపోయింది.వాహనాలు అడ్డదిడ్డంగా నిలుపు తూ అందరినీ ఇబ్బందుల గురి చేస్తుంటారు అనేది తెలుస్తుంది. సాయంత్రం నాలుగు నుంచి ఆరు గంటల వరకు ఆకతాయిలు బస్సు పాస్ కౌంటర్ ఏరియాలో గుంపులు గుంపులుగా తిరుగుతుంటారు. ప్రయాణికుల కన్నా పరిసరాలకు నుంచి వచ్చిపోయే వారే ఎక్కువ అనేది తెలుస్తుంది. రాష్ట్రంలోని చెప్పుకోదగ్గ ఆదాయం ఉన్నటువంటి బస్టాండ్ భువనగిరి. రోజుకు సుమారు 7 వందల వరకు బస్సులు రాకపోకలు సాగిస్తూ వేలాది మంది ప్రయాణికులకు కేంద్రం నామమాత్రంగా కంట్రోలర్ మాత్రమే ఉంటారు పరిపాలన యంత్రాంగం డిపో కేంద్రమైన యాదగిరిగుట్టలో ఉండటం పెద్ద బస్టాండ్ అయినటువంటి భువనగిరిలో పట్టి పట్టినట్లు గా అధికార యంత్రాంగం సొంత రీజియన్ తప్ప ఇతర డిపోల నుంచి వచ్చిపోయే బస్సుల సమాచారం ఉండదు. రాత్రి సమయాల్లో కంట్రోలర్ అందుబాటులో లేకపోవడంతో విచారణ కోసం దూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి సమాచారం ఇచ్చేవారు లేక ఆ గమ్య గోచరమే.

## పంచాయితీ ఓటరు ముసాయిదా
# జాబితా విడుదల

**గ్రామపంచాయతీ ఎంపీడీవో కలెక్టర్ కార్యాలయాలలో జాబితా ప్రదర్శన**

**సెప్టెంబర్ 14 నుంచి21 వరకు అభ్యంతరాలు స్వీకరణ**

**18న జిల్లా19న మండల స్థాయి రాజకీయ పార్టీలతో సమావేశాలు**

**26న పరిష్కారం 28న తుది ఓటరు జాబితా విడుదల**

**కలెక్టర్ హనుమంతు కే జండేగా**



**భువనగిరి ప్రతినిధి ,సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** గ్రామపంచాయతీల ఓటరు ముసాయిదా జాబితా విడుదల చేసినట్లు కలెక్టర్ హనుమంత్ కే జండే గా ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం. ముసాయిదా ఓటర్ల జాబితా విడుదల చేయడం జరిగిందని వివరించారు. గ్రామ పంచాయతీలు, ఎంపీడీవో కార్యాలయాలు, జిల్లా కలెక్టరేట్ ల లో అందుబాటులో జాబితాలను ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితాపై సెప్టెంబర్ 14 నుంచి 21 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుంది అన్నారు. 26వ తేదీన వాటిని పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు.ముసాయిదా ఓటర్ల జాబితాల సవరణపై ఈనెల 18 న జిల్లా, 19 న మండల స్థాయిలో రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటుచేసి వారి సూచనలు, సలహాలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు .28 వ తేదీన తుది ఓటరు జాబితా విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.



## లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలి

**హుజూర్ నగర్, సెప్టెంబర్ 13 (జనం సాక్షి):**
ఈనెల 28 వ తేదీన జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ ను న్యాయవాదులు, పోలీసులు, ఎక్సైజ్ అధికారులు సమిష్టి కృషితో విజయవంతం చేయాలని సీనియర్ సివిల్ జడ్జి జట్టా శ్యాం కుమార్, జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాదు లు కోరారు. శుక్రవారం న్యాయస్థానంలో న్యాయవాదులు, పోలీస్ అధికారులతో విడివిడిగా సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. గత అదాలత్ లో హుజూర్ నగర్, సూర్యాపేట జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవగా తెలంగాణ రాష్ట్ర స్థాయిలో నాలుగవ స్థానంలో నిలిచిందన్నారు. రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన స్థానం లభించే విధంగా కృషి చేసినందుకు న్యాయవాదులకు, పోలీసులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. అదే వరవడి ని 28 న జరగబోతున్న అదాలత్ లో కూడా న్యాయవాదులు, పోలీసులు చూపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, నాగేశ్ రాథోడ్, కుక్కడపు సైదులు, హుజూర్ నగర్, కోదాడ రూరల్ సిఐలు, హుజూర్ నగర్, మఠంపల్లి, మేళ్లచెరువు, చింతలపాలెం, గరిడేపల్లి, నేరేడుచర్ల, పాలకీడు ఎస్సైలు, మహిళ ఎక్సైజ్ ఎస్సై, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో జిల్లాలో అపార నష్టం

**● జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల వచ్చిన వరదలతో జరిగిన నష్టంపై శాఖల వారీగా నిబంధనల ప్రకారం రూపొందించిన నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని కోదాడ మున్సిపాలిటీలో వరదలతో యర్రమళ్ళ వెంకటేశ్వర్లు, నాగం మురళీకృష్ణ మరణించినారని,వారి కుటుంబ సభ్యులకి ప్రభుత్వం తరుపున ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా అందజేయటం జరిగిందని తెలిపారు.పశు సంవర్ధన శాఖ ద్వారా 4 ఎద్దులు, 20 గేదెలు, 3 ఆవులు, 22 గొర్రెలు మేకలు,105 కోళ్లు మరణించాయని వాటికి నష్ట పరిహారం కింద 13.085 లక్షల రూపాయలు అంచనా వేయటం జరిగిందని తెలిపారు. హౌజింగ్ శాఖ ద్వారా వరదల వల్ల పూర్తిగా 7 కచ్చా ఇండ్లు కులాయని, 2 పక్కా ఇల్లులు, 2 కచ్చా ఇల్లులు తీవ్రంగా దెబ్బతిన్నాయన్ని,28 ఇండ్లు పై కప్పులు గోడలు కులాయని,4910 ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నట్లు తెలిపారు. ఇంటికి రూ.16500 చొప్పున 8.16 కోట్ల రూపాయలు నష్ట పరిహారం అంచనా వేయటం జరిగిందన్నారు.మత్స్య శాఖ ద్వారా 3 చెరువులలో 71 టన్నుల చేపలు,31 పడవలు వరదలో కొట్టుకుపోయాయని, వాటికి 1.13 కోట్ల రూపాయల నష్ట పరిహారం అంచనా వేశామన్నారు.వ్యవసాయ శాఖ ద్వారా జిల్లాలో 33 శాతం కన్నా ఎక్కువ పంట నష్టం 9068.72 హెక్టార్ల లో 14.43 కోట్ల రూపాయల పంట నష్టం అంచనా వేయటం జరిగిందన్నారు.పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ద్వారా 126 రోడ్ల తాత్కాలిక మారమ్మతులకు 7.21 కోట్లు 61 కల్వర్ట్ లు,బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని,వాటిని మరమ్మత్తు చేయుటకు 36.6 లక్షల రూపాయల నష్టం అంచనా వేయటం జరిగిందన్నారు.రోడ్లు భవనాల శాఖ ద్వారా రాష్ట్ర రోడ్లు 231.90 కిమి రోడ్లు దెబ్బ తిన్నాయని,వాటి మరమ్మతులకు 1.39 కోట్ల రూపాయలతో అంచనా వేయటం జరిగిందని, గ్రామీణ రోడ్లు 7.10 కిమి దెబ్బ తిన్నాయని వాటిని మరమ్మతులు చేయుటకు 4.26 లక్షల రూపాయలతో అంచనా వేయటం జరిగిందని, 14 కల్వర్ట్ లు బ్రిడ్జిలు దెబ్బతిన్నాయని, వాటిని మరమ్మత్తులు చేయుటకు 8.4 లక్షల రూపాయలతో అంచనాలు వేయడం జరిగిందన్నారు. మున్సిపాలిటీ లలో 19.58 కిలోమీటర్ల రోడ్లు, 12 కల్వర్ట్ లు బ్రిడ్జిలు దెబ్బ తిన్నాయని, వాటిని మరమ్మత్తు చేయుటకు 6.32 కోట్ల రూపాయలతో అంచనా వేశారని అన్నారు.విద్యుత్ శాఖ ద్వారా 4461 కరెంట్ స్తంబాలకు గాను 2.23 కోట్లు, 140 కిమీ కండక్టర్ తీగకు 70 లక్షలు, 414 ట్రాన్సపార్మర్స్ మరమ్మత్తులు చేయుటకు 1.80 కోట్లు రూపాయలతో అంచనా వేయటం జరిగిందన్నారు.విద్యా శాఖ ద్వారా వరదలతో 4 ప్రాథమిక పాఠశాలలు,ఒక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,2 కెజిబివిలు, ఒక ఏంఆర్ సి భవనం, ఒక సోషల్ వెల్ఫేర్ హాస్టల్, 4 ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్స్ దెబ్బ తిన్నాయని, వాటికి మరమ్మతులు చేయుటకు 95.40 లక్షల రూపాయలతో అంచనా వేయటం జరిగిందన్నారు.నీటి పారుదల శాఖ ద్వారా జిల్లాలో 40 మైనర్ ఇరిగేషన్ స్కీమ్ లు, 13 మేజర్ ఇరిగేషన్ స్కీమ్ లు దెబ్బ తిన్నాయని,వాటికి మరమ్మత్తులు చేపట్టుటకు 24.30 కోట్ల రూపాయలతో అంచనా వేశారన్నారు.మిషన్ భగీరథ త్రాగు నీరు సరఫరా పథకం కింద 16 ప్రదేశాలలో 2420 మీటర్ల పైప్ లైన్లు మరమ్మత్తు చేయుటకు ఒక కోటీ రూపాయలు , 2 ప్రదేశాలలో 5 మోటార్లు మరమ్మత్తు చేయుటకు 14.5 లక్షల రూపాయలు, మున్సిపాలిటీలలో 1765 పైప్ లైన్లు దెబ్బ తిన్నాయని, వాటిని మరమ్మత్తు చేయుటకు 26.27 లక్షల రూపాయలు అంచనా వేయటం జరిగిందని తెలిపారు.



## రంగారెడ్డి జిల్లా స్థాయి అథ్లెటిక్స్ లో ఆత్మకూరు ఎస్ విద్యార్థిని మేడి అనూష

**ఆత్మకూరు ఎస్ సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్స్ అథ్లెటిక్స్ 60 మీటర్ల పరుగు పందెంలో ఆత్మకూరు మండలానికి చెందిన మేడి అనూష ప్రథమ స్థానంలో ఎంపికయింది. శుక్రవారం రంగారెడ్డి జిల్లా సరూర్నగర్ లో జరిగిన సబ్ జూనియర్ అండర్ 16 బాలికల అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో 60 మీటర్ల పరుగు పందెంలో అనుష విజయం సాధించింది. ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మేడి నాగయ్య కుమార్తె అనూష హైదరాబాద్ స్పోర్ట్స్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతుంది. రంగారెడ్డి జిల్లా స్థాయి లో ఎంపికైన అనూష సెప్టెంబర్ 19,20,21తేదీలలో హైదరాబాద్ 10 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సౌత్ జోన్ జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ లో పాల్గొననున్నది. అనూష ఎంపిక పట్ల పలువురు అభినదించారు.

# మానవత్వం చాటిన గుడిపల్లి ఎస్సై నర్సింహులు

**దేవరకొండ ముస్లిం మైనారిటీ వారు**

**సెల్యూట్ పోలీస్ అని ప్రశంస**

**పోలీస్ అంటే కఠినమైన మనసే కాదు, మంచి మనసు కూడా**

**కలిగిన వారు అని నిరూపించిన ఎస్సై నరసింహులు**



**దేవరకొండ,సెప్టెంబర్ 13(జనం సాక్షి):**
కేవలం శాంతి భద్రతలకు పరిమితం కాకుండా, ఖాకీలు అంటే కర్కశత్వమే అనే నానుడి నిజం కాదని, వారికీ మనసు ఉంటుందని నల్గొండ జిల్లా అంగడిపేట ఎస్సై నర్సింహులు నిరూపించారని దేవరకొండ ముస్లిం మత పెద్ద ముఫ్తి జావీద్ హుస్సేన్ ఖాస్మి తెలిపారు. ఈ సందర్భంగా ముక్తి జావీద్ హుస్సేన్ ఖాస్మి మాట్లాడుతూ పోలీసులు అంటేనే కొంతమంది అదో విధంగా భావిస్తారని,కానీ శాంతి భద్రతల పర్యవేక్షణలో బిజీ జీవితాలను గడుపుతూ సమాజంలో పోలీసులు పాత్ర చాలా ముఖ్యమైనది అని ఒకవైపు తమ కుటుంబాన్ని చూసుకుంటూ, ప్రజలకు రక్షణ కల్పిస్తున్నారని అన్నారు. అక్రమాలపై ఉక్కుపాదం మోపుతూ రాత్రి పగలు అనక సమాజ శ్రేయస్సు కోసం తమ ప్రాణాలు పణంగా పెట్టి శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారు ఖాకీలంటే కఠినమైన మనసే కాదు, మంచి మనస్సు కూడా కలిగిన వారమని నిరూపించిన అంగడిపేట ఎస్సై నరసింహులు కి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈనెల 8వ తేదీన పెద్ద అడిచర్లపల్లి మండలంలో అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ప్రాజెక్టులో దేవరకొండ నివాసి నిరుపేద కుటుంబానికి చెందిన మొహమ్మద్ జుబేర్ చేపల వేటకు వెళ్లి మృత్యువాత చెందిన విషయం విధితమే.విషయం తెలుసుకున్న గుడిపల్లి ఎస్సై నర్సింహులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని, అక్కడి పరిస్థితులను చక్కబెట్టి గాలింపు చర్యలు చేపట్టారని అన్నారు. ఆచూకీ లభించకపోవడంతో వెంటనే మరుసటి రోజు తెల్లవారుజామునే సంఘటన స్థలానికి ఎస్సై చేరుకొని జుబేర్ ను వెతికే కార్యక్రమం చేపట్టారని తెలిపారు.కూలి పనులు చేసుకుంటూ జీవనం కొనసాగించే జుబేర్ కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితులను గమనించిన ఎస్సై గజ ఈత గాళ్ళకు, గాలింపు చర్యలకు అయ్యే ఖర్చు కూడా తానే స్వయంగా భరించి మానవత్వం చాటుకున్నారని తెలిపారు.మనుషుల్లో ఇంకా మానవత్వం మిగిలే ఉందని, ఎస్సై నరసింహులు చేసిన ఈ సహకారానికి దేవరకొండ ముస్లిం మైనారిటీ మొత్తం సెల్యూట్ అని పొగుడుతున్నారు. ఆ సమయంలో విపత్కర సమయంలో ఆ కుటుంబానికి కూడా ధైర్యం చెప్పి సహృదయతను చాటుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా ఆ బీద కుటుంబానికి చేసిన ఉపకారంతో దేవరకొండ యావత్తు ముస్లిం తరపున ఎస్సై నర్సింహులు ప్రశంసలు అందుకుంటున్నారు.



# విద్యార్థి దశలో కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానాన్ని పొందవచ్చు

**కలెక్టర్ నారాయణ రెడ్డి**



**నల్గొండటౌన్, సెప్టెంబర్ 13(జనంసాక్షి)**
కృషి తోనే లక్ష్యాన్ని సాధించవచ్చని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. విద్యార్థి దశలో కష్టపడి చదువుకుంటే ఉన్నత స్థానాన్ని పొందవచ్చు అని ఆయన విద్యార్థులకు సూచించారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కేంద్రంలోని మిర్యాలగూడ రోడ్డులో ఉన్న కనగల్ మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాల గ్రౌండ్, ఆట స్థలాన్ని, హాస్టల్ ను ,తరగతి గదులను, కిచెన్, టాయిలెట్స్, స్టోర్ రూమ్ లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ముందుగా పాఠశాల గ్రౌండ్ లో ఆటలాడుతున్న విద్యార్థులతో ముఖాముఖి మాట్లలడి ఎలాంటి ఆటలాడుతున్నారో అడిగి తెలుసుకున్నారు.తర్వాత పదవ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్ ,సోషల్ సబ్జెక్టుల పై వివిధ రకాల అంశాలపై ప్రశ్నలు ,జవాబులు అడిగారు. తెలుగు సబ్జెక్టును విద్యార్థులచే చదివించడమే కాకుండా ,వాటికి అర్థాలను, వివరాలను అడిగారు. సాంఘిక శాస్త్రం లో ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం గురించి మీకు తెలుసా? అని కలెక్టర్ అడగగా ,విద్యార్థులు తెలుసునని సమాధానాలు చెప్పారు. అలాగే రాజ్యాంగం అంటే ఏమిటి ?దాని అర్థం ? అడగగా హక్కులు, బాధ్యతలు చట్టాలు, ప్రభుత్వాల వంటి వివరాలు రాజ్యాంగంలో ఉంటాయని విద్యార్థులు సమాధానం ఇవ్వగా! ప్రభుత్వాలు ఎన్ని రకాలని ? రాష్ట్ర ప్రభుత్వంలో ఎన్ని శాఖలు ఉంటాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులు ఒక్కొక్కరిని లేపి జీవితంలో ఏమి కావాలని అనుకుంటున్నారని అడిగారు .అలాగే జీవితంలో సాధించాలనుకున్న లక్ష్యాలపై అడగగా ,టీచర్ ,డాక్టర్ ,లాయర్ బిజినెస్ మెన్ అవుతామని విద్యార్థులు తెలిపారు.అనుకున్న లక్ష్యాన్ని సాధించాలంటే కష్టపడి చదువుకోవాలని ,ఏదైనా సాధించేందుకు కృషి ఒక్కటే మార్గం అన్న విషయాన్ని మరువవద్దని కలెక్టర్ తెలిపారు. చదువుతోపాటు, మానవతా విలువలు సైతం నేర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.హాస్టల్ స్టోర్ రూమ్, కిచెన్ ను ఆయన తనిఖీ చేసి సరుకులన్నీ వస్తున్నాయా? శుక్రవారం నాటి మెనూ ఏమిటని ప్రిన్సిపల్ బిక్షమయ్యను అడిగి తెలుసుకున్నారు . శుక్రవారం విద్యార్థులకు మెనూ ప్రకారం చికెన్ ఇస్తున్నామని ప్రిన్సిపల్ తెలిపారు. డైనింగ్ , డార్మెటరీని, బాత్రూం లు పరిశీలించి అన్నిటిని శుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ప్రయివేట్ భవనమైనందున టాయిలెట్లకు ఇబ్బందిగా ఉందని ప్రిన్సిపల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పాఠశాల గ్రౌండ్, ఇతర అన్ని అంశాలను పరిశీలించి జిల్లా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మహాత్మ జ్యోతిబాపూలే కనగల్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల ప్రిన్సిపల్, స్పెషల్ ఆఫీసర్ బిక్షమయ్య తదితరులు ఫాల్గున్నారు.



## మహిళల భద్రత పోలీసుల ప్రధాన లక్ష్యం : ఎస్పీ రోహిత్ రాజు

**జనంసాక్షి జిల్లా ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జూలై (13)**
మహిళలలపై జరుగుతున్న నేరాలను అడ్డుకొని వారికి న్యాయం చేయడానికి వీలుగా ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ తరపున ఏర్పాటు ప్రత్యేకమైన విభాగమే షీ టీమ్స్ అని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ తెలిపారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని పాత చుంచుపల్లి పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చిన షీ టీమ్స్ కార్యాలయాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై లైంగిక వేధింపులు,ర్యాగింగ్,ఈవ్ టీజింగ్,బ్లాక్మెయిలింగ్ , ఇతర ఇబ్బందులు ఎదుర్కనే మహిళలు జిల్లా షీ టీమ్స్ ను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు.జఫోన్ నంబరు 8712682131 కి ఫోన్ చేసి తమ సమస్యని తెలియపర్చాలని సూచించారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గొప్యంగా ఉంచబడతాయని భరోసా ఇచ్చారు. మఫ్టీ దుస్తులలో సంచారిస్తూ నేరాలు జరగడానికి అవకాశం ఉండే ప్రదేశాల్లో సిబ్బంది సంచరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ పరితోష్ పంకజ్ ఐపిఎస్, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,ఎస్బి ఇన్స్పెక్టర్స్ నాగరాజు,శ్రీనివాస్ మరియు టౌన్ సీఐ కరుణాకర్ టౌన్ సీఐ రమేష్, సైబర్ క్రైమ్స్ సీఐ జితేందర్,ఆర్ఐలు సుధాకర్,రవి,లాల్ బాబు,కృష్ణారావు షీ టీమ్స్ ఇంచార్జి ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి,ఆర్ఎస్సై రమాదేవి, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు, బార్ & రెస్టారెంట్లు బంద్

**పోలీస్ కమిషనర్ సునీల్ దత్**

**ఖమ్మం, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**
ఈ నెల 16 న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 16 (సోమవారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 ఉదయం 6:00 గంటల నుండి 17వ తేదీ ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా వైన్ షాపులు మద్యం సరఫరా చేసే బార్ & రెస్టారెంట్లు, క్లబ్‌లు, హోటళ్ళు మూసివేయాలని పోలీస్ కమిషనర్ ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కరించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు సెప్టెంబర్ 16 న మద్యం దుకాణాలు బంద్ చేసున్నట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమిం చి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
14 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# తెలంగాణ సెంటిమెంట్ తో అరాచకానికి గులాబీ నేతల యత్నం

**మహిళలను అవమానిస్తే నోరుమెదపరా?**

**మహిళలకు, ఆంధ్రసెటిలర్స్ కి క్షమాపణ చెప్పాలి..**

**కౌశిక్ ను కట్టడి చేయకుంటే ప్రజాగ్రహమే..**

**మానకొండూర్ శాసనసభ్యులు**

**డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** తెలంగాణ సెంటిమెంట్ ను రాజేసి అరాచకం సృష్టించేందుకు బీఆర్ఎస్ నాయకులు ప్రయత్నిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు, మానకొండూర్ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విమర్శించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, అరికెపూడి గాంధీ మధ్య చోటుచేసుకున్న వివాదమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. పదేళ్లుగా ఆంధ్రా , తెలంగాణ ప్రజల మధ్య ఎలాంటి గొడవలు లేవని, ప్రశాంతంగా కలిసిమెలిసి జీవనం సాగిస్తున్న తరుణంలో ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు ఇరుప్రాంతాల మధ్య వైషమ్యాలు సృష్టిస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణలో మళ్లీ వైషమ్యాలు సృష్టించేందుకు కౌశిక్ రెడ్డిని బీఆర్ఎస్ అధిష్టానం పావుగా వాడుకుంటున్నదని, మహిళలను కించపర్చేలామాట్లాడుతున్నా.. అరాచకాలకు పాల్పడుతున్నా.. కౌశిక్ రెడ్డిపై ఆ పార్టీ అధిష్టానం లేశమాత్రపు చర్యలు కూడా తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు చీర, గాజులు పంపుతానంటూ కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ మహిళలను అవమానించినట్టేనని ఆయన పేర్కొన్నారు. కౌశిక్ కు నోటి దూల ఎక్కువని, మహిళలను అవమానించడం పాడికి పరిపాటిగా మారిందని ఆయన విమర్శించారు. గతంలోనూ మాజీ గవర్నర్ ను కూడా కించపర్చేలా మాట్లాడారని డాక్టర్ కవ్వంపల్లి గుర్తు చేశారు. కౌశిక్ రెడ్డి అరాచకవాదిగా మారిపోయాడని, ఆయన ఆగడాలు రోజురోజుకు పెచ్చుమీరి పోతున్నా కేసీఆర్ కుటుంబం గాని, గులాబీ నాయకులు ఎందుకు కట్టడి చేయలేకపోతున్నారని ఆయన ప్రశ్నించారు. అసెంబ్లీలో సబితా ఇంద్రారెడ్డిపై సీఎం చేసిన వ్యాఖ్యకు అనర్థవంతమైన రగడ చేసిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై ఎందుకు మాట్లాడటం లేదని ఆయన నిలదీశారు. ముఖ్యంగా మహిళలను అవమానపర్చేలా కౌశిక్ రెడ్డి చేస్తున్న అభ్యంతరకర వ్యాఖ్యలపై కల్వకుంట్ల కవిత ఎందుకు స్పందించడం లేదని, ఆమె మౌనం వెనుక అంతరార్థ మేమిటని డాక్టర్ కవ్వంపల్లి సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికైనా గులాబీ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని, అదే విధంగా కౌశిక్ ను కట్టడి చేయకుంటే ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని డాక్టర్ కవ్వంపల్లి హెచ్చరించారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించాలి

**• జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**వినాయక నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు**

**విగ్రహాల రూట్ మ్యాప్ ముందస్తుగానే నిర్దేశించుకోవాలి**




**ఖమ్మం, సెప్టెంబర్ 13 (జనంసాక్షి)** ప్రశాంత వాతావరణంలో గణేష్ నిమజ్జనం నిర్వహించడానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వినాయక నిమజ్జన ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి ఖమ్మం జిల్లాలో సెప్టెంబర్ 16న సోమవారం వినాయక నిమజ్జన కార్యక్రమం అధికంగా జరుగుతుందని, మంగళవారం కూడా విగ్రహాల నిమజ్జనం కొనసాగుతుందని, ఇందుకోసం అధికారులు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకొని సిద్ధం కావాలని తెలిపారు. వినాయక నిమజ్జనానికి సంబంధించి ఖమ్మం నగరం, వైరా, సత్తుపల్లి, మధిర మున్సిపాలిటీలలో అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా పూర్తి చేయాలని, ఉత్సవ కమిటీ సభ్యులతో, ఊరు పెద్దలతో ముందస్తుగానే సమావేశాలు నిర్వహించి ప్రశాంతంగా వినాయక నిమజ్జనం నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు తమ సహకారం అందించేలా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. వినాయక నిమజ్జనం జరిగే ప్రాంతాన్ని అధికారులు ముందస్తుగానే పరిశీలించి అక్కడ అవసరమైన అన్ని జాగ్రత్తలు ఉన్నాయో, లేదో తనిఖీ చేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ విగ్రహం నిమజ్జనం అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేసుకోవాలని, నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనం సమయంలో సీరియల్ నెంబర్ గా రూట్ మ్యాప్ కేటాయించాలని, వినాయక ఊరేగింపు రూట్లలో ఎక్కడ విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండవద్దని, విగ్రహం హైట్ ప్రకారం ఎక్కడ విద్యుత్తు తీగల వల్ల ఇబ్బంది కాకుండా ముందుగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వినాయక నిమజ్జన స్థలాల వద్ద క్రేన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. వినాయక నిమజ్జనానికి నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలని, వినాయక నిమజ్జన సమయంలో విద్యుత్ తీగల సమస్య ఉత్పన్నం కాకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. నిమజ్జనం చేసే ప్రదేశాలలో అవసరం మేరకు బారికేడ్లు ఏర్పాటు చేయాలని, వైద్య శిభిరాలను, ఫస్ట్ ఎయిడ్ కిట్స్ తో వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా జిల్లా వైద్యాధికారి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

విగ్రహాల నిమజ్జనం సందర్భంగా అవసరమైన మేర క్రేన్లు అందుబాటులో పెట్టుకోవాలని, జిల్లాలో గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధం చేయాలని, గణేష్ నిమజ్జనానికి త్రాగునీరు, విద్యుత్, పారిశుధ్యం, మెడికల్, లైటింగ్ వంటి సౌకర్యాలు వుండేలా చూడాలని అన్నారు. గణేష్ నవరాత్రులు ముగించి నిమజ్జనం చేసే సందర్భంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ప్రతి నిమజ్జన స్థలం వద్ద అందుబాటులో వుండాలని అన్నారు.

**గణేష్ నిమజ్జనానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు, భద్రత:** గణేష్ నిమజ్జనానికి కట్టు దిట్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని లిఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లి అన్నారు. సెప్టెంబర్ 16న వెయ్యికి పైగా విగ్రహాలు, సెప్టెంబర్ 17న 800 నుండి 900 వరకు విగ్రహాలు నిమజ్జనం అయ్యే అవకాశం ఉందని, దీనికి వీలుగా ప్లాట్ ఫారం వద్ద అవసరమైన క్రేన్ లు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. నిమజ్జన ప్రాంతాల వద్ద గజ ఈతగాళ్లతో పాటు పడవలను అందుబాటులో ఉంచాలని పోలీస్ కమీషనర్ పేర్కొన్నారు. ట్రాఫిక్ ప్రణాళిక ప్రకారం వినాయక విగ్రహాలు వచ్చే విధంగా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని పోలీస్ కమీషనర్ తెలిపారు. వినాయక ఊరేగింపు లో ముఖ్యమైన ప్రాంతాలలో వాహన మెకానిక్ లు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని పోలీస్ కమీషనర్ తెలిపారు.

ఈసమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, రెవెన్యూ అధికారి ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజన్ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పవర్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్..

**• సీఎంను కలిసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..**



**గోదావరిఖని, జనంసాక్షి:** రామగుండం నియోజకవర్గం ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డికి హైదరాబాదులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేసిన రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో మూతపడే దశకు చేరుకున్న 62. 5 మెగావట్ల బి- థర్మల్ పవర్ ప్లాంట్ స్థానంలో కొత్త ప్లాంటు ఏర్పాటుకు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో స్థానికులలో ఉపాధి ఆశలు మొదలయ్యాయి. ఈ మేరకు రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ నియోజకవర్గ ప్రజల తరపున సీఎం రేవంత్ రెడ్డి ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్లాంట్ ఏర్పాటు విషయంలో గత కొంతకాలం నుంచి సీఎం రేవంత్ రెడ్డి పై ఒత్తిడి తీసుకురావడంతో గత నెల 31న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ గౌడ్ పలువురు నేతలు ప్లాంటును సందర్శించారు. పాత ప్లాంటు స్థానంలో 1లి 800 మెగావాట్ల నూతన ప్లాంట్ ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ప్లాంట్ ఏర్పాటు విషయంలో సాధ్యాసాధ్యాలపై డైరెక్టర్లు, ఇంజనీర్లు పాల్గొని ప్లాంట్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. దీంతో రానున్న రోజుల్లో కొత్త పవర్ ప్లాంట్ ఏర్పాటుకు ఒక అడుగు పడినట్లు అయింది. దీంతో పవర్ ప్లాంట్ కు సంబంధించి అన్ని రకాల వనరులు స్థలం, నీరు, బొగ్గు, రవాణా తదితరుల సదుపాయాలు ఇక్కడ ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. జెన్ కో ఆధ్వర్యంలో కానీ సింగరేణి సారథ్యంలో గాని పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. వీలైనంత త్వరగా పవర్ ప్లాంట్ ఏర్పాటుకు నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే సీఎంను కోరారు. ప్లాంటు ఏర్పాటు వల్ల భవిష్యత్తులో స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు అందుతాయన్నారు. అంతే కాకుండా పారిశ్రామికంగా ఈ ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయంలో సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు.రామగుండం లో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి కలిసి కోరిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్.రామగుండంలో ఉన్న సింగరేణి ఇనిస్ట్యూట్ ఆఫ్ మెడికల్ కాలేజీలో అదనపు విభాగాలు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి కోరారు. మెడికల్ కాలేజ్ లో మరిన్ని సకల సదుపాయాలతో పాటు నర్సింగ్ కాలేజ్, పారా మెడికల్, ఫిజియోథెరపీ కాలేజ్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలని కోరారు. తద్వారా హెల్త్ యూనివర్సిటీగా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉంటుందన్నారు. ఇక్కడున్న పారిశ్రామిక కాలుష్యం నేపథ్యంలో తీవ్రమైన ఇబ్బందులు ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అధునాతన సౌకర్యాలతో వైద్య సదుపాయం అందిస్తే కార్మిక కర్షక కుటుంబాలు ఆరోగ్యంగా సంతోషంగా ఉంటాయన్నారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.

# ప్రజాపాలన దినోత్సవం వేడుకల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**గ్యారంటీ పథకాల అమలుపై స్టాల్స్ ఏర్పాటు చేయాలి**

**వరదల సమయంలో ప్రభుత్వ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరు ప్రశంసనీయం**

**ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**• జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**




**ఖమ్మం, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలను ఘనంగా, పండుగ వాతావరణంలో నిర్వహించేందుకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ప్రజాపాలన దినోత్సవం నిర్వహణపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి సెప్టెంబర్ 17న ఉదయం 10 గంటలకు ఖమ్మం పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం వేడుకలు జరుగుతాయని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ముఖ్య అతిథిగా విచ్చేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకల నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని, సోమవారం మధ్యాహ్నం నాటికీ ఏర్పాట్లు పూర్తిచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. సెప్టెంబర్ 17న ఉదయం ముఖ్య అతిథి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకావిష్కరణ చేసి, తమ సందేశాన్ని అందజేస్తారని, అనంతరం స్టాల్స్ సందర్శన ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అభయ హస్తం గ్యారెంటీ పథకాల అమలుకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటు చేయాలని, దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు పూర్తిచేయాలని కలెక్టర్ తెలిపారు. పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి జిల్లా అధికారులంతా తప్పనిసరిగా హాజరు కావాలని, అదేవిధంగా ప్రతి జిల్లా అధికారి కార్యాలయం, గ్రామ పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల్లో ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని జాతీయ పతాకావిష్కరణ నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు.

**జిల్లా అధికారులు, సిబ్బంది సేవలు ప్రశంసనీయం:** ఎన్నడూ లేని విధంగా జిల్లాలో భారీ స్థాయిలో వరదలు వచ్చినప్పటికీ ఖమ్మం జిల్లా అధికారులు, సిబ్బంది ప్రజలకు సేవలు అందించడంలో చేసిన కృషి ప్రశంసనీయమని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అతి భారీ వరదలు వచ్చిన నేపథ్యంలో మన జిల్లా అధికారులు, సిబ్బంది మోకాలు లోతు నీటిలో సైతం ప్రజలకు సేవలు అందించారని, ప్రజలు కోపంతో ఉన్నప్పటికీ వరద సహాయక చర్యల్లో విసుగు చెందకుండా పాల్గొని, మళ్లీ సాధారణ జనజీవనం వచ్చే విధంగా చర్యలు తీసుకున్నారని కలెక్టర్ కొనియాడారు. సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 5 వరకు జిల్లా అధికారులు, సిబ్బంది చేసిన కృషి చాలా అభినందనీయమని, ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులోనూ పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వరదలతో మూడు అడుగుల లోతు బురద ఉన్న కాలనీలను, వీధులను, ఇండ్లను పూర్తిస్థాయిలో శుభ్రం చేయడంలో మన సిబ్బంది సఫలీకృతమయ్యారని, వరద వల్ల నష్టపోయిన వారిని గుర్తించి వారికి అవసరమైన సహాయ, సహకారాలు వీలైనంత మేర అందించామని కలెక్టర్ తెలిపారు.

**పద కాలంలో ప్రజలకు విలువైన సేవలు అందించారు.** ఆపద కాలంలో ప్రజలకు ఖమ్మం జిల్లా సిబ్బంది విలువైన సేవలు అందించారని లిఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌లి తెలిపారు. పారిశుధ్య సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తల అధికారుల, హోం గార్డ్ స్థాయి నుండి అధికారి స్థాయి వరకు, ప్రతి ఒక్క అధికారి, సిబ్బంది అందరూ చిత్తశుద్ధితో పని చేసారని, మానవతా దృక్పథంతో అధికారులు పని చేశారని, వరదల వంటి విపత్కర సమయంలో కలసికట్టుగా పనిచేసి విలువైన సేవలు అందించారని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డిఆర్వో ఎం. రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్డీవోలు, మునిసిపల్ కమిషనర్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంపీ ఆర్.కృష్ణయ్య జన్మదిన వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** బీసీ సంఘం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య జన్మదినం పురస్కరించుకొని తెలంగాణ చౌక్ లో బీసీ సంఘం నాయకులు కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ వద్ద బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్. కృష్ణయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేసిపెద్ది శ్రీధర్ రాజ్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గత ఐదు దశాబ్దాలుగా వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న మహోన్నత వ్యక్తి అని సంక్షేమ హాస్టళ్ల ఆద్యుడు , విద్యార్థుల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ , గురుకుల పాఠశాల ఇలా ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించినటువంటి విజయాలు రాబోయే రోజులలో బీసీలకు రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా ముందుకెళుతున్న ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో బీసీలంతా కలిసి రావాలని ఈ సందర్భంగా కోరారు. పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంటులో ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న ఆర్ కృష్ణయ్య కి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఇంకా మున్ముందు కొట్లాడే శక్తిని ఇవ్వాలని ఈ సందర్భంగా కోరుకుంటూ, బీసీలకు రావాల్సినటువంటి వాటాలను కొట్లాడి గుంజుకోవాల్సినటువంటి అవసరం ఉందన్నారు. రాబోయే రోజులలో బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేసి బీసీ రాజ్యాధికారం సాధించే దిశగా ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో బీసీల్లో చైతన్యం తీసుకువచ్చే దిశగా పనిచేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు నితిన్ కుమార్, లింగంపల్లి శ్రీనివాస్, ఉమామహేశ్వర్, అమ్జాద్, బీసీ సంఘాల కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన పేరుతో ప్రతిపక్ష ఎమ్మెల్యేల పై దాడులు

**అభివృద్ధి కోసం తెల్లం వెంకట్రావు పార్టీ మారితే ఎన్ని నిధులు తెచ్చారో ప్రజలకు బహిరంగంగా తెలపాలి**

**మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు**



**భద్రాచలం, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):** ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష ఎమ్మెల్యేలపై దాడులు చేయిస్తుందని మాజీ ఎమ్మెల్యే, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. శుక్రవారం ఆయన భద్రాచలం టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... కౌశిక్ రెడ్డిపై కాంగ్రెస్ గూ%శీ%డాలు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇది అప్రజాస్వామ్యం, ఇది పిరికిపందల చర్య దమ్ముంటే రాజీనామా చేసి మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి కాలేదని దేవుని కండువా అని మాట్లాడటం ఇంతకన్నా దుర్మార్గం ఏమన్నా ఉందా? సిగ్గుచేటు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సీఎంకి దమ్ముంటే పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యే లతో రాజీనామా చేయించి, మళ్లీ గెలవండి చూద్దాం అని ఛాలెంజ్ విసిరారు. అభివృద్ధి కోసం తెల్లం వెంకట్రావు పార్టీ మారితే నియోజకవర్గ అభివృద్ధికి ఏమి నిధులు తెచ్చారో ప్రజలకు బహిరంగంగా తెలియపచాలన్నారు. రావులపల్లి రాంప్రసాద్, మానె రామకృష్ణ. గోడవర్తి నర్సింహమూర్తి, సాగి శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్ కుమార్, ఉడత రమేష్. దానియేలు ప్రదీప్, యువరాజు, ఐనాల రామకృష్ణ. ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి ఎఫెక్ట్.. కదిలించిన కథనం..
# తూతూ మంత్రం తనికిలేన..?

**• ముమ్మరంగా ప్రథమ చికిత్స కేంద్రాల తనిఖీ**

**• పరిమితికి మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు**

**• డా., కారం మధు**




**కరకగూడెం,(జనంసాక్షి):** ఫస్ట్ ఎయిడ్.. ఫాస్ట్ డెడ్ అని జనంసాక్షి పత్రికలో గురువారం ప్రచురితమైనది విధితమే. కాగా ఈ కథనంపై స్థానిక పిహెచ్సి డాక్టర్ కారం మధు స్పందించి పట్టి పట్టనట్టు 12-9-2024 రోజు తూతు మంత్రం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా,మండల పరిధిలోని పలు ప్రథమ చికిత్స కేంద్రాలను, రక్త పరీక్ష కేంద్రాలను ప్రభుత్వ వైద్య అధికారి ఆకస్మి కంగా తూతూ మంత్రం తనిఖీ నిర్వహించారు. మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో కొన్ని ప్రాథమిక చికిత్సకేంద్రాలలో ఎంబీబీఎస్, ఎమ్మెస్, వైద్యులు రాయలేని అవసరం లేని వైద్యం చేస్తున్నట్లు గుర్తించారు. మండల పరి ధిలోని బట్టుపల్లి, కరకగూడెం, ప్రధాన కేంద్రాలలో ఉన్న ప్రథమ చికిత్స కేంద్రాలను తూతు మంత్రంగానే పరిశీలించారు. కొన్ని ప్రైవేటు రక్త పరీక్ష కేంద్రాలు అనుమతు లు లేకుండా పరీక్షలు నిర్వహిస్తూ ఉన్న కూడా వారిపై ఆగ్రహం వ్యక్తం తోనే సరిపెట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రథమ చికిత్సకేంద్రంలో స్థాయికి మించి వైద్యం చేస్తున్నారని సమాచారం రావడంతో ఉన్నత అధికారుల ఆదేశాలతో తనిఖీలు నిర్వహించానని చట్ట విరుద్ధంగా ఎవరు వ్యవహరించిన కఠిన చర్యలు తీసుకోబడతాయని అయన అన్నారు. ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలలోడెంగ్యూ, టైఫాయిడ్, మలేరియా పరీక్షలు చేస్తూ ప్ర జలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, ప్రభుత్వ వైద్యశాలలో పరీక్షలు నిర్వహిస్తే టైఫాయిడ్, డెంగ్యూ, మలేరియా వ్యాధులు పాజిటివ్ రావడంలేదని ప్రైవేట్ రక్త పరీక్ష కేంద్రాలలో చేస్తే పాజిటివ్ వస్తున్నాయని ధనార్జన కోసమే ఇలా చేస్తున్నారని వారిపై ఉన్నత అధి కారులకు ఫిర్యాదు చేస్తానని తెలిపారు. నిబంధనలకు లోబడి ఎవరైన వైద్యం చేయాలని, లేని పక్షంలో వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తూతూ మంత్రంగానే హెచ్చరించారు. ఇంత తెలిసినా జిల్లా వైద్య శాఖ అధికారులు స్థానిక వైద్యశాఖఅధికారితో తూతూ మంత్ర తనిఖీలతోటి సరిపెడుతుంద.? మండలంలో జిల్లా వైద్యశాఖ అడుగు పెడుతుందా..? నాకెందుకులే అనుకుంటుందా..? వేచి చూద్దాం..!

# గుజరాత్ టైటాన్స్‌కు కొత్త బాస్



మాజీ చాంపియన్ గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ యాజమాన్యం మారబోతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ మెగా వేలానికి ముందే సీవీసీ క్యాపిటల్ పార్ట్‌నర్స్ కంపెనీ ఫ్రాంచైజీలో తమ వాటాను గంపగుత్తగా అమ్మేసేందుకు సిద్ధమైంది. అహ్మదాబాద్‌కే చెందిన టోరెంటో గ్రూప్ గుజరాత్‌ను త్వరలోనే హస్తగతం చేసుకోనుంది. దాంతో, పారిశ్రామిక దిగ్గజం గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్‌కు గట్టి షాక్ తగిలింది. అహ్మదాబాద్ ఫ్రాంచైజీని 2021లో సొంతం చేసుకునే అవకాశాన్నిగుజరాత్, టొరెంట్ గ్రూప్‌లు కోల్పోయాయి. దాంతో, ఈసారి ఎలాగైనా టీమ్‌ను కొనాలని రెండు గ్రూప్‌లు పట్టుదల కనబరిచాయి. దాంతో, ఇంతకంటే మంచి సమయం దొరకదేమోనని సీవీసీ కంపెనీకి అనుకుంది. 2021లో సీవీసీ గ్రూప్ రూ.5,625 కోట్లకు గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీని కొన్నది. అప్పుడు గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ రూ.5,100 కోట్లకు బిడ్డింగ్ వేయగా.. టోరెంటో కంపెనీరూ.4,653 కోట్లకు వేలంలో పాల్గొంది. మరి ఇప్పుడు ఎంత ధరకు సీవీసీ గ్రూప్ తమ వాటాను అమ్మనుందనేది మాత్రం తెలియలేదు. అయితే.. సీవీసి రూ. 83 కోట్ల నుంచి రూ 1.25 లక్షల కోట్ల మధ్య డిమాండ్ చేస్తోందని సమాచారం. ఐపీఎల్‌లోని కొత్త ఫ్రాంచైజీ యజమానులు తమ వాటాను అమ్ముకునేందుకు 2025 ఫిబ్రవరి వరకూ బీసీసీఐ అనుమతిచ్చింది. దాంతో, నిర్దేశించిన గడువు లోపే కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని టోరెంటో గ్రూప్ భావిస్తోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ టైటాన్స్ ఫ్రాంచైజీ అడుగుపెట్టి మూడేండ్లు అవుతోంది. తొలి సీజన్‌లో హార్దిక్ పాండ్యా సారథ్యంలో గుజరాత్ అదరగొట్టింది. సంచలన విజయాలతో ఫైనల్ చేరిన గుజరాత్ ఏకంగా చాంపియన్‌గా అవతరించింది. డిఫెండింగ్ చాంపియన్‌గా 16వ సీజన్ ఆడిన గుజరాత్ మళ్లీ టైటిల్ పోరుకు దూసుకెళ్లింది.

## పాండ్యాను వదిలేసి..

అయితే.. చెన్నై సూపర్ కింగ్స్ చేతిలో ఓడి రన్నరప్‌తో సరిపెట్టుకుంది. 17వ సీజన్ మినీ వేలానికి ముందు హార్దిక్ పాండ్యాను ముంబై ఇండియన్స్‌కు అప్పగించి గుజరాత్ పెద్ద మూల్యమే చెల్లించుకుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలో బరిలోకి దిగిన ఆ జట్టు చెత్త ఆటతో నిరాశపరిచింది. సీనియర్ పేసర్ మహ్మద్ షమీ లేకపోవడం, టాపార్డర్ వైఫల్యంలో ప్లే ఆఫ్స్ చేరలేకపోయింది. అందుకని 18వ సీజన్‌లో పకడ్బందీగా టైటిల్ వేటకు సిద్ధమవ్వాలని గిల్ బృందం భావిస్తోంది.

# బీసీసీఐ ప్రతిష్ఠకు 'నోయిడా' మచ్చ



## 26 ఏండ్లలో ఇదే తొలిసారి..

న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్‌ల మధ్య గ్రేటర్ నోయిడాలో జరగాల్సిన ఏకైక టెస్టు రద్దు చర్చనీయాంశం అవుతోంది. రెండు రోజులు వాన తెరిపినిచ్చినా ఔట్ ఫీల్డ్‌ను సిద్ధం చేయలేకపోవడం మైదానంలో వసతుల లేమికి అద్దం పట్టింది. ఇందులో బీసీసీఐ వైఫల్యం కూడా భాగమే. దాంతో, శుక్రవారం పిచ్, ఔట్‌ఫీల్డ్‌ను పరిశీలించిన మ్యాచ్ రిఫరీ జవగల్ శ్రీనాథ్ ఇరుజట్ల కెప్టెన్లతో మాట్లాడి మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్టు ప్రకటించాడు. టెస్టు క్రికెట్‌లో ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్ రద్దవ్వడం ఈ 26 ఏండ్లలో ఇదే తొలిసారి. ఇంతకుముందు ప్రపంచ క్రికెట్‌లో ఏడు పర్యాయాలు మాత్రమే ఒక్క బంతి పడకుండా టెస్టు మ్యాచ్ రద్దయ్యింది. తాజాగా నోయిడాలో న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్ ఏకైక టెస్టు రద్దుతో ఆ సంఖ్య ఎనిమిదికి చేరింది. అంతర్జాతీయంగా తొలి టెస్టు ఎప్పుడు రద్దు అయిందంటే..? 1890లో మాంచెస్టర్ వేదికగా ఇంగ్లండ్, ఆస్ట్రేలియా మధ్య జరగాల్సిన మ్యాచ్‌లో ఒక్క బంతి పడలేదు. అనంతరం 1938లో అదే మైదానంలో ఇంగ్లండ్, ఆసీస్‌ల టెస్టు మ్యాచ్ రద్దయ్యింది. 1970లో ఆస్ట్రేలియా, ఇంగ్లండ్‌ల మధ్య మెల్‌బోర్న్ వేదికగా జరగాల్సిన టెస్టు వర్షార్పణం అయింది. న్యూజిలాండ్, పాకిస్థాన్‌ల మధ్య 1989లో ఒక టెస్టు, 1990లో వెస్టిండీస్, ఇంగ్లండ్‌ల మ్యాచ్ కూడా ఇలానే రద్దు అయ్యాయి. అనంతరం ఇక 1998లో రెండు పర్యాయాలు ఇలానే జరిగింది. ఫైసలాబాద్‌లో ఆతిథ్య పాకిస్థాన్, జింబాబ్వే మధ్య ఒక టెస్టు మ్యాచ్ సాగలేదు. నెడిన్ మైదానంలో న్యూజిలాండ్, భారత్ టెస్టులో కూడా ఒక్క బంతి పడలేదు.

# చెన్నైకి ధోనీ మొదటి ఛాయిస్ కాదు




భారత జట్టు మాజీ సారథుల్లో మహేంద్ర సింగ్ ధోనీ ఆల్‌టైమ్ గ్రేట్. టీమిండియాకు మూడు ఐసీసీ ట్రోఫీలు తెచ్చిన ధోనీ ఇండియన్ ప్రీమియర్‌లోనూ కెప్టెన్‌గా రాణించాడు. రికార్డు స్థాయిలో చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంఛైజీకి ఏకంగా ఐదు ట్రోఫీలు కట్టబెట్టిన ఘనత మహీ భాయ్‌దే. 18వ సీజన్‌లో ఈ దిగ్గజ ఆటగాడు బరిలోకి దిగడంపై సందేహాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో సీఎస్కే మాజీ క్రికెటర్ బద్రీనాథ్ సంచలన విషయం చెప్పాడు. ఐపీఎల్ ఆరంభ సీజన్‌లో ధోనీ సీస్కేకు ఫస్ట్ చాయిస్ కాదని అన్నాడు. టీ20 ఫార్మాట్‌లో అలజడి సృష్టించిన ఐపీఎల్ 2008లో మొదలైంది. తొలి సీజన్ వేలంలో చెన్నై సూపర్ కింగ్స్ జట్టు మొదట ధోనీని కొనాలని అనుకోలేదట. అనూహ్యంగా చివరకు అతడికి దక్కించుకుంది అని బద్రీనాథ్ ఓ ఇంటర్వ్యూలో తెలిపాడు. 'ఐపీఎల్ ఆరంభ సీజన్ వేలంలో సీఎస్కే ఫ్రాంచైజీ మొదట వీరేంద్ర సెహ్వాగ్‌ను కొనాలని అనుకుంది. కానీ, ఢిల్లీ డేర్‌డెవిల్స్ వీరూను తన్నుకుపోయింది. దాంతో, చెన్నై యాజమాన్యం భారత్‌కు తొలి టీ20 వరల్డ్ కప్ అందించిన ధోనీపై గురి పెట్టింది. అప్పుడు సీఎస్కే ఫ్రాంచైజీ తరఫున ఆటగాళ్ల కొనుగోలులో వీబీ చంద్రశేఖర్ కీలక పాత్ర పోషించాడు. అతడే ధోనీనీ చెన్నై దక్కించుకునేలా చేశాడు. ఆ తర్వాత ధోనీ సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీ ముఖచిత్రం అయ్యాడు' అని బద్రీనాథ్ వెల్లడించాడు.

## కెప్టెన్సీకి గుడ్ బై

ఐపీఎల్‌లో ధోనీ సారథ్యంలో సీఎస్కే తిరుగులేని ఆధిపత్యం చెలాయించింది. 2010, 2011, 2018, 2021, 2023లో మహీ చెన్నైని విజేతగా నిలిపాడు. వయసు మీద పడడంతో 17వ సీజన్‌కు ముందు ధోనీ కెప్టెన్సీ వదులుకున్నాడు. యువకెరటం రుతురాజ్ గైక్వాడ్‌ను తన వారసుడిగా ప్రకటించి హుందాగా అతడికి పగ్గాలను అప్పగించాడు.

# 'మ్యాచ్ ఫిక్సింగ్'కు పాల్పడిన మాలిక్

## సాక్ష్యాలతో నిరూపిస్తా..!

పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ మరో చిక్కుల్లో పడ్డాడు. ఈమధ్యే మూడో పెండ్లితో వార్తల్లో నిలిచిన మాలిక్ ఇప్పుడు 'మ్యాచ్ ఫిక్సింగ్' ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు. పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ తాజాగా మాట్లాడుతూ మాలిక్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడడ్డాని సంచలన వ్యాఖ్యలు చేశాడు. అంతేకాదు అతడిని చాంపియన్స్ వన్డే కప్‌లో ఓ జట్టుకు మెంటార్‌గా నియమించిన పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై కూడా బసిత్ మండిపడ్డాడు. బసిత్ అలీ తన యూట్యూబ్ చానెల్‌లో మాట్లాడుతూ.. 'షోయబ్ మాలిక్ మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడ్డాడు. అందుకు నా వద్ద సాక్ష్యాలు ఉన్నాయి. కావాలంటే అందరి ముందు అతడి బాగోతం బయటపెడుతా' అని అన్నాడు. అయితే.. అలీ వ్యాఖ్యలపై మాలిక్ ఇంకా స్పందించలేదు. అయినా పాక్ క్రికెటర్లపై మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు రావడం.. వాళ్లు నిజంగా ఫిక్సింగ్‌కు పాల్పడడం ఇదేమీ మొదటిసారి కాదు. గతంలో





పేసర్ మహ్మద్ అమిర్ ఫిక్సింగ్ బూతం కారణంగా నిషేధానికి గురైన విషయం తెలిసిందే.

## స్టాలిన్స్ జట్టుకు మెంటార్‌గా

మూడేండ్లుగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరమైన మాలిక్ ఫ్రాంచైజీ క్రికెట్‌లో దంచేస్తున్నాడు. మళ్లీ పాక్ జెర్సీ వేసుకోని దేశం తరఫున ఆడాలనే ఉద్దేశమే తనకు లేదని ఈమధ్యే చెప్పేశాడు. ప్రస్తుతం మాలిక్ చాంపియన్స్ వన్డే కప్‌లో స్టాలిన్స్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. పాకిస్థాన్ గొప్ప ఆల్‌రౌండర్లలో ఒకడైమన మాలిక్ సుదీర్ఘ కెరీర్‌లో ఎన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లు ఆడాడు.

## టీ20 లీగ్స్‌లో

ఇప్పటివరకూ మాలిక్ 35 టెస్టులు, 287 వన్డేలు, 124 టీ20లు ఆడాడు. 2021 నుంచి జాతీయ జట్టులో చోటు కోల్పోయిన మాలిక్ మళ్లీ గ్రీన్ జెర్సీ వేసుకోలేదు. ప్రస్తుతం అతడు పాకిస్థాన్ సూపర్ లీగ్, బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్, ఇతర ఇంటర్నేషనల్ లీగ్స్‌లో ఆడుతున్నాడు. లేటు వయసులోనూ ఆటతో అదరగొడుతున్న మాలిక్ ఈ మధ్యే మూడో పెండ్లితో వార్తల్లో నిలిచాడు. అంతకంటే ముందు భారత మాజీ టెన్నిస్ స్టార్ సానియా మిర్జాతో పదేండ్ల బంధాన్ని తెగతెంపులు చేసుకున్నాడు. సానియా నుంచి విడాకులు తీసుకున్న మాలిక్.. పాక్‌కు చెందిన సనా జావేద్ అనే టీవీ నటితో నిఖా చేసుకున్నాడు.

# గ్రామాల్లో నిరంతరం పారిశుధ్యం నిర్వహించాలి



## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

ప్రజలు డెంగ్యూ, ఇతర జ్వరాల బారిన పడకుండా గ్రామాలలో నిరంతరం పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. శుక్రవారం ఆమె మహబూబ్ నగర్ మండలం ఫతేపూర్ గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించి గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. ముందుగా ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులతో మాట్లాడారు. పిల్లలతో తెలుగు చదివించి అక్షరాలు సరిగా రాస్తున్నది, లేనిది గుర్తుపడుతున్నది, లేనిది పరిశీలించారు. కొన్ని తెలుగు పదాలకు అర్థాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించారు. మురికి కాలువ పనులు మధ్యలోనే నిలిచిపోయి ఉండటాన్ని గమనించి మిగిలిపోయిన డ్రైన్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజలు డెంగ్యూ ఇతర జ్వరాల బారిన పడకుండా మురికి కాలువలను, రహదారులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలు తొలగించాలని అన్నారు. శుక్రవారం నిర్వహించే ఫ్రైడే డ్రైడే కార్యక్రమం సందర్భంగా ఇళ్లల్లో నీరు నిల్వ లేకుండా ప్రజల చేత బయట పారబోయించాలని, అంతేకాక ఫ్రైడే డ్రై డే ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసి వారికి అవగాహన కల్పించి దోమలు పెరగకుండా చూసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో వాన నీరు ,మురికి నీరు నిలువ ఉండకుండా చూడాలని, గుంతలలో నీరు నిల్వ ఉంటే ఆయిల్ బాల్స్ వేయించాలని ,బహిరంగ ప్రదేశాల్లో చెత్తా, చెదారం లేకుండా, దోమలు వృద్ధి చెందకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గ్రామంలో ఇటీవల ఒక బాలికకు డెంగ్యూ సోకగా వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య ఆరోగ్యశాఖ బాలికకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి రికవరీ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామపంచాయతీ ముసాయిదా ఓటర్ జాబితా ప్రజలను అడిగి తెలుసుకున్నారు . కలెక్టర్‌తో పాటు ఎంపీడీవో కరుణశ్రీ, తహసిల్దార్ సుందర్ రాజు, ఎంపిఓ శంకర్ నాయక్, గ్రామ కార్యదర్శి కృష్ణవేణి తదితరులు ఉన్నారు.

# ఎల్‌ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలి




## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 13(జనం సాక్షి):**

ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ (ఎల్ఆర్ఎస్) కింద దరఖాస్తుల ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులపై సంబంధిత ఇరిగేషన్ ఏఈలు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్స్ తో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని,. ఎల్ఆర్ఎస్ కింద మొత్తం ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీల వారీగా దరఖాస్తుల వర్గీకరణపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పంచాయతీరాజ్ ఇరిగేషన్ సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పర్యటించి ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రెండో విడత ప్రజా పాలన ప్రారంభించే అవకాశం ఉందని ప్రభుత్వ ఆదేశాలు రాగానే ఈ ప్రక్రియ కొనసాగించడానికి సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. ఈనెల 17వ తారీఖున ప్రజాపాలన దినోత్సవం పురస్కరించుకొని. అన్ని పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయపతాక ఆవిష్కరణ నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య, టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఇన్చార్జ్ అధికారి కరుణాకర్, ఎంపీడీవోలు, ఎంపిఓలు, ఇరిగేషన్ ఏఈలు, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి

### త్వరలో అందరికీ హెల్త్ కార్డులు

### మంత్రి దామోదర్ రాజనర్సింహ

**జోగిపేట సెప్టెంబర్ 13( జనం సాక్షి):**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు సిద్ధంగా ఉందని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు, ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కార అవార్డుల సందర్భంగా అందోల్ మండలం సంగుపేట ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు, త్వరలో ప్రజలందరికీ హెల్త్ కార్డులు మంజూరి చేస్తామన్నారు. అలాగే పెండింగ్లో ఉన్న డిఎలను కూడా అందే విధంగా చూస్తామని తెలిపారు, విద్యార్థుల విలువలతో కూడిన జీవితానికి ఉపాధ్యా యులేప్రధాన కారణమన్నారు, అనంతరం ఆందోల్ నియోజకవర్గంలోని 104 మంది ఉత్తమ ఉపాధ్యాయులకు ఆయన చేతుల మీదగా పురస్కార అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కూర రగోతం త్రెడ్డి, ఆర్డీవో పాండు, పిఆర్టియు రాష్ట్ర పత్రిక సంపాదకులు ఏ మానయ్య, మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, కౌన్సిలర్లు చిట్టిబాబు, దాకూరి శివశంకర్, హరికృష్ణ గౌడ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేతనాల్లేక ఇబ్బందుల్లో మిషన్ భగీరథ సిబ్బంది



## అప్పులు చేసి పొట్ట నింపుకుంటున్న దుస్థితి

**వనపర్తి, సెప్టెంబర్ 13 (జనంసాక్షి):**

మిషన్ భగీరథ క్షేత్రస్థాయి సిబ్బంది ఐదు నెలలుగా వేతనాలు అందక అవస్థలు పడుతున్నారు. నీటి సరఫరాలో నిరంతరం కష్టపడే వీరికి సకాలంలో జీతాలు రాక అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. వనపర్తి జిల్లాలోని 15 మండలాల పరిధిలో గల 255 గ్రామ పంచాయతీలు, వనపర్తి, కొత్తకోట, పెబ్బేరు, ఆత్మకూరు, అమరచింత మున్సిపాలిటీలకు మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతున్నది. వాల్ ఆపరేటర్లు, ఫిట్టర్లు, సూపర్‌వైజర్లు ఇలా సుమారు 480 మంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారు. వీరికి రూ. 10 వేల నుంచి రూ. 12 వేల వరకు వేతనాలుంటాయి.

### కేసీఆర్ సర్కారులో నియామకం

మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటికి తాగు నీటి సరఫరా చేయడానికి కేసీఆర్ సర్కార్ క్షేత్ర స్థాయి సిబ్బందిని నియమించింది. ఇంటింటికీ నీరందించే లక్ష్యంతో తీసుకొచ్చిన మిషన్ భగీరథ పథకాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసింది. ప్రతి నెలా సకాలంలో జీతాలు అందించింది. ఎక్కడా నీటి సరఫరాలో ఇబ్బందులు తలెత్తలేదు. కానీ.... కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత మిషన్ భగీరథ నిర్వహణ గాడి తప్పింది. సిబ్బందికి వేతనాలు ఇవ్వకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. అనేక గ్రామాలకు తాగు నీరు సరఫరాకాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఐదు నెలలుగా తమ వేతనాలు అందకపోవడంతో అప్పులు చేసి బతుకులు ఈడుస్తున్నారు అప్పుల మీద వడ్డీలు పెరగడంతో ఆర్థికంగా భారం మోయలేక పోతున్నామని మిషన్ భగీరథ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక పద్ధతిలో పని చేస్తున్న తమను రెగ్యులరైజ్ చేస్తారన్న ఆశతో తక్కువ వేతనాలకు పని చేస్తున్నామని, కాని ప్రభుత్వాలు తమ కష్టాన్ని గుర్తించే స్థితిలో ఉన్నట్లు కనిపంచడం లేదని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమకు సకాలంలో వేతనాలు అందించాలని మిషన్ భగీరథ క్షేత్రస్థాయి సిబ్బంది కోరుతున్నారు.

### జీతాలు రాక ఇబ్బందులు

### మల్లేశ్ యాదవ్ ,వాల్వ్ ఆపరేటర్

మాకు ఐదు నెలలుగా జీతాలు రావట్లేదు. రాత్రీ.. పగలూ పనిచేసి తాగు నీరు సరఫరాలో ఇబ్బందుల్లేకుంట చూస్తున్నం. ఇంత కష్టపడ్డా ఫలితం లేదు. కుటుంబ పోషణకు అష్టకష్టాలు పడుతున్నం. ఇకనైనా సర్కారు స్పందించి సకాలంలో జీతాలు ఇవ్వాలి.

### జీతం తక్కువ..జాప్యం ఎక్కువ

### వెంకటయ్య సాగర్, వాటర్ మెన్



## మంత్రుల సమక్షంలో మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణ స్వీకారం

### చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేస్తున్న దొడ్డప్ప, డైరెక్టర్లు

**మానవపాడు, సెప్టెంబర్ 13 (జనంసాక్షి)**

అలంపూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథులుగా మంత్రులు తుమ్మ నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్సీ ఎస్ సంపత్ కుమార్ కు కాంగ్రెస్ పార్టీ నాయకులు గజమాలతో శుక్రవారం ఘన స్వాగతం పలికారు. ఉండవెల్లి మండలం అలంపూర్ చౌరస్తాలో వారికి గజ మాలలు వేసి ప్రధాన రహదారిపై ఊరేగించారు. పట్టణంలో సందడి వాతావరణం ఏర్పడింది. పోలీసులు భద్రత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా అలంపూర్ చౌరస్తాలో నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్,జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి పుష్పమ్మ ఆధ్వర్యంలో,శుక్రవారం నూతన మార్కెట్ చైర్మన్ గా బింగి దొడ్డి దొడ్డేప్ప, వైస్ చైర్మన్గా పచ్చర్ల కుమార్, డైరెక్టర్లతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ.. తెలంగాణలోని అన్ని నియోజకవర్గాల కంటే ముందు ఉమ్మడి మహబూబ్నగర్‌ను వ్యవసాయ అభివృద్ధిలో ముందు ఉంచుతామని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూ..అలంపూర్ మార్కెట్ కమిటీ ఏర్పాటుకు సహకరించిన మంత్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంపత్ కుమార్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేసిన అలంపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి దొడ్డప్ప, వైస్ చైర్మన్ కొమ్ము పచ్చర్ల కుమార్, కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కూడా గుర్తింపు లభిస్తుందని సంపత్ కుమార్ కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జిల్లా కలెక్టర్ సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస్, డైరెక్టర్లు, మండల అధ్యక్షులు, మరియు మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పిటిసిలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారుల మెరుపు దాడి..!

### న్యాల్ కల్‌లో 158 గంజాయి మొక్కల ధ్వంసం..!


### నిందితుడిపై కేసు నమోదు..!

**న్యాల్ కల్, సెప్టెంబర్ 13, (జనం సాక్షి) :**

ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ సంగారెడ్డి టీం అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, అసిస్టెంట్ సూపరింటెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నమ్మదగిన సమాచారం మేరకు సంగారెడ్డి జిల్లా ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ సిఐలు గాంధీ నాయక్, చంద్రశేఖర్ లు సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండల కేంద్రంలో అధికారుల బృందంతో కలిసి మెరుపు దాడి చేశారు. సిఐలు గాంధీ నాయక్, చంద్రశేఖర్‌లు తెలిపిన వివరాల ప్రకారం..శుక్రవారం నమ్మదగిన సమాచారంతో మధ్యాహ్నం ఎక్సైజ్, రెవెన్యూ అధికారుల బృందంతో కలిసి న్యాల్ కల్ కు చెందిన బిజిలిపూర్ అశోక్ వ్యవసాయ పొలంలో సాగు చేస్తున్న పత్తి అంతరపంటలో గంజాయి సాగు చేపట్టారు. పొలానంత పరిశీలించగా 158 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకొని ధ్వంసం చేశారు. ద్విచక్ర వాహనంలో 100 గ్రాముల ఎండు గంజాయిని సైతం పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. కేసు నమోదు చేసిన అధికారులు నిందితుడు బిజిలిపూర్ అశోకును నారాయణఖేడ్ లోని ఎక్సైజ్ కార్యాలయానికి తరలించారు. దాడి చేసిన వారిలో ఎక్సైజ్ హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ సలీం, సిబ్బంది గోపాల్, అనిల్, స్థానిక వీఆర్ఏలు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
శనివారం
14 సెప్టెంబర్ 2024

# వ్యవసాయశాఖలో సగం ఖాళీలే



- 25 పోస్టులకు 12 మంది ఏవోలు
- రైతులకు దక్కని పోత్సహం

**కామారెడ్డిబ్యూరో, సెప్టెంబర్13 (జనంసాక్షి) :** జిల్లాలో వ్యవసాయంపైనే ఆధారంపడి జీవనం సాగిస్తున్న రైతులకు ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేవలను అందించవచ్చు.వ్యవసాయశాఖలో ఖాళీలతో రైతులకు సరైన పోత్రృహం లభించడం లేదు. వివిధ సీజన్‌లో రైతులకు ఎప్పటికప్పుడు పంటలకు సంబంధించిన సూచనలు,సలహాలు ఇవ్వడానికి పూర్తిస్థాయిలో వ్యవసాయ అధికారులు అవసరం ఉంటుంది.అయిన సగం ఖాళీలే ఉండటంతో లక్ష్యం నేరవేరడం లేదు.జిల్లాలో 25 మంది ఏవోలు ఉండాల్సి ఉండగా కేవలం 12 మంది మాత్రమే ఏవోలు విధులు నిర్వహిస్తున్నారు.ప్రభుత్వం అందిస్తున్న పంటరుణామాఫీ అందాలన్నా ఎప్పటికప్పుడు పంటలు రైతుల వివరాలు నమోదుకు అధికారులే కీలకపాత్ర ఉంటుంది.జిల్లాలో సరిపడ అధికారులు లేకపోవడంతో ఉన్నవారిపైనే అదనపు భారం పడుతుంది.జిల్లాలో మొత్తం 3.11 లక్షల మంది రైతులు ఉండగా 5.20 లక్షల ఎకరాల సాగుభూములు ఉన్నాయి.రైతులకు సలహాలు,సూచనలు ఇచ్చేందుకు 104 కస్టర్లను ఏర్పాటు చేశారు.ఒకొక్క క్లస్టర్‌కు ఒక్కో రైతువేదికను ఏర్పాటు చేసి వ్యవసాయ వీస్తిర్ణ అధికారి(ఏఈవో) అధికారిణి నియామించారు. జిల్లాలో 12 మంది ఏఈవో పోస్టులు ఖాళీ ఉన్నాయి.దీంతో అధికారులపై పనిభారం పెరగడంతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. అలాగే మండలానికో వ్యవసాయఅధికారి ఏవోను సైతం నియామించారు.జిల్లాలో 25 మంది ఏవోలు అవసరం కాగా 12 మంది మాత్రం పనిచేస్తున్నారు.ఖాళీల సమస్యతో రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.పంట నమదు జరుగుతున్న సమయంలోనే ప్రభుత్వం రుణమాఫీ ప్రకియకు శ్రీకారం చుట్టింది.రుణమాఫీ కానీ రైతుల నుంచి ధరఖాస్తుల స్వీకరణకు మండలానికో నోడల్ అధికారిని ప్రభుత్వం నియామించింది.12 మంది ఏవోలు లేని స్థానాల్లో ఏఈవోలనే నోడల్ అధికారులుగా నియామించింది.దీంతో వారు ఏఈవోల బాధ్యతలతో పాటు నోడల్ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు.ఇదిలా ఉండగానే బదిలీ ప్రకియ మరో తలనొప్పిగా మారింది. వారు పనిచేస్తున్న క్లస్టర్‌లలో పంటల నమోదు ప్రక్రియ పూర్తి చేసిన తరువాతే బదిలీ అయిన స్థానానికి వెళ్లాల్సి వచ్చింది.కొత్తగా విధుల్లో చేరగానే రైతుల రుణమాఫీ సమస్యలు పరిష్కారానికి ఏఈవోలకు కత్తిమీద సాముల మారింది.రుణమాఫీ విషయంలో ఇటీవల కొత్తగా యాప్‌ను అందుబాటులోకి తెచ్చారు.రేషన్‌కార్డు లేక రుణమాఫీ కానీ రైతుల ఇండ్లకే నోడల్ అధికారి ఆధ్వర్యంలో వెళ్లి వివరాలు నమోదు చేసేలా విధి విధానాలు రూపొందించారు.ఇలా పనిభారం మోపడంతో ఏఈవోలు ఇబ్బందులు పడుతున్నారు. రుణమాఫీ సమస్యల పరిష్కారిని ప్రస్తుతం వ్యవసాయశాఖ కసరత్తు చేస్తుంది. జిల్లాలో ఖాళీగా ఉన్న ఏవో పోస్టులను భర్తీ చేస్తేనే కొంత వెసులుబాటు అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కొందరికి పదోన్నతులు లభించాల్సి ఉండగా కొత్తవారికి పోస్టింగ్‌లు ఇవ్వాల్సి ఉంది.

### ఖాళీల భర్తీకి ప్రభుత్వానికి విన్నవించం

జిల్లాలో 25 మంది ఏవో పోస్టులకు గాను 12 మంది ఉన్నారు.ప్రభుత్వానికి నివేదికను అందించాం.త్వరలోనే ఖాళీలు భర్తీ అవుతాయి.పనిభారం ఉన్నప్పటికిని వ్యవసాయధికారులు సమిష్టిగా రైతులకు అన్ని విధలుగా సహాయ సహకారాలు అందజేస్తున్నాం.రుణమాఫీ ప్రక్రియను కూడా వేగవంతం చేశాం.రుణాలు మాఫీ కానీ రైతుల వివరాలను సమగ్ర సమాచారంతో ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నివేదిక అందజేస్తున్నాం.

**- జిల్లా వ్యవసాయాధికారి, తిరుమల ప్రసాద్**

## పోడు రైతుల సమస్యలు పరిష్కరిస్తాం

- తెలంగాణ అటవీ శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ పోదెం వీరయ్య



**కొత్తగూడ, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** మహబూబాద్ జిల్లా కొత్తగూడ మండలంలో తెలంగాణ అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య పర్యటించారు. అనంతరం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని అన్నారు.ఏజెన్సీ ప్రాంతాల్లో పొడు వ్యవసాయం చేస్తున్న పోడు రైతులకు అదేవిధంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనేత రులకు సైతం న్యాయం చేస్తామని అన్నారు.ఈ ప్రాంతాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నారని,రైతులకు రుణ మాఫీ తో రైతుల గుండెల్లో చెరగని ముద్ర వేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని అన్నారు.అనంతరం కొత్తగూడ మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి తల్లి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.శుక్రవారం నాడు నిర్వహించిన దశ దిన కర్మలకు పోదెం వీరయ్య హాజరై తిరుపతి కుటుంబాన్ని పరామర్శించి మనో ధైర్యాన్ని నింపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మధుసూదన్ రెడ్డి, మహమ్మద్ రఫిక్,సిద్దబోయిన రాధ బిక్షం, సల్మాన్, ఉల్లెగుల రమేష్, ఉబ్బాని శ్రీహరి, ఆలూరి రాజు,కల్తీ ఎల్లయ్య, బైరాబోయిన సదానందం, దుర్గం మురళీ, రాజు, వెంకన్న, వీరన్న పాల్గొన్నారు.

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

## పట్టభద్రుల నూతన శఖం ప్రారంభం



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనం సాక్షి) :** తెలంగాణ పట్టభద్రులకు భరోసా, ప్రముఖ విద్యావేత్త అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి శుక్రవారం రోజు కరీంనగర్ – కొత్తపల్లిలో క్యాంప్ ఆఫీసును వేదమంత్రాల మధ్య బ్రాహ్మణోత్తములచే ఆశీర్వాదాలు అందుకొని తల్లిదండ్రుల, విద్యాసంస్థల యాజమాన్యాలు, అభిమానుల, శ్రేయోభిలాషుల నడుమ క్యాంప్ ఆఫీస్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిఎన్ఆర్ మాట్లాడుతూ... పట్టభద్రుల సంక్షేమానికి చేయూతనిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారందరూ వివిఎన్ఆర్ ని అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్సీగా గెల్పిస్తామని పట్టభద్రలకు పిలుపునిచ్చారు.

## ప్రసన్న కుమార్‌కు నాయుడమ్మ అవార్డు!

(ప్రత్యేక ప్రతినిధి/ జనం సాక్షి)




ఎన్సిఎల్ సీఎండీ మోటుపల్లి ప్రసన్న కుమార్ (సీఎండీ,ఎన్ఎల్సి ఇండియా లిమిటెడ్)కు ప్రతిష్టాత్మక డా. యలవర్తి నాయుడమ్మ మెమోరియల్ అవార్డు లభించింది.భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని నవరత్న కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ ప్రసన్న కుమార్ మోటుపలికి ఆంధ్రప్రదేశ్‌లోని తెనాలిలో అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మక ప్రముఖ శాస్త్రవేత్త మరియు సీఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ జనరల్ డాక్టర్ యలవర్తి నాయుడమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన ఈ ప్రతిష్టాత్మక నాయుడమ్మ అవార్డును ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రదానం చేశారు. ప్రసన్న కుమార్ మోటుపల్లి సమక్షంలో యడ్లపాటి. డాక్టర్ ఎలవర్తి నాయుడమ్మ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫౌండేషన్ చైర్మన్ రఘునాథ్, వైస్ చైర్మన్ కోతా సుబ్రమణ్యం, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. డాక్టర్ వై.నాయుడమ్మ మెమోరియల్ అవార్డు, 1986లో స్థాపించబడింది, ఇది లెదర్ టెక్నాలజీ రంగంలో విశేష కృషి చేసిన ప్రముఖ శాస్త్రవేత్త మరియు సాంకేతిక నిపుణురాలు డాక్టర్ యెలవర్తి నాయుడమ్మ జ్ఞాపకార్థం మరియు వారసత్వాన్ని స్మరించుకోవడానికి తెనాలి ఫౌండేషన్ స్థాపించిన ప్రతిష్టాత్మక గౌరవం. భారతదేశంలో ఆధునిక శాస్త్రీయ పరిశోధనను రూపొందించడంలో అతని పాత్ర కోసం. ఈ అవార్డు డా. నాయుడమ్మ తన విశిష్టమైన కెరీర్‌లో సమర్థించిన విలువలు మరియు దృక్పథాన్ని ప్రతిబింబిస్తూ శాస్త్ర, సాంకేతిక, మరియు సామాజిక అభివృద్ధి రంగాలలో ఆదర్శప్రాయమైన కృషి చేసిన విశిష్ట వ్యక్తులను గుర్తిస్తుంది. ఈ సందర్భంగా ప్రసన్నకుమార్ మోటుపల్లి మాట్లాడుతూ డా.వై.నాయుడమ్మ స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని గుర్తుచేసుకుంటూ నాయుడమ్మ ట్రస్టుకు ప్రతిష్టాత్మకమైన అవార్డును ప్రదానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగంలో డాక్టర్ యలవర్తి నాయుడమ్మ చేసిన కృషిని, ఆయన చేసిన సామాజిక మార్పును కూడా ఆయన గుర్తు చేసుకున్నారు. వాతావరణ మార్పు మరియు ఇంధన భద్రత అనే ద్వంద్వ సవాళ్లను దేశం ఎదుర్కొంటున్నందున, మరింత స్థిరమైన మరియు స్థితిస్థాపక ఇంధన భవిష్యత్తుకు పరివర్తనను ప్రారంభించే ఆవిష్కరణపై మోటుపల్లి ఉద్ఘాటించారు. సాంకేతికతలో పురోగతి మరియు పునరుత్పాదక ఇంధన వనరుల వైపు ఒక నమూనా మార్పుతో పాటు వాతావరణ మార్పులను పరిష్కరించాల్సిన అవసరాన్ని ఆయన హైలైట్ చేశారు. ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీస్ యొక్క ప్రాముఖ్యతను అతను నొక్కి చెప్పాడు,పునరుత్పాదక ఇంధన సామర్థ్యం జోడింపుతో గ్రిడ్‌లో సరఫరా మరియు డిమాండ్‌ను సమతుల్యం చేయడానికి భారత విద్యుత్ రంగం. కఠినమైన డీవియేషన్ సెటిల్‌మెంట్ మెకానిజంతో ఆర్ఈ పవర్‌ని అంచనా వేయడానికి మరియు షెడ్యూల్ చేయడానికి తెలివిగా, మరింత సమర్థవంతంగా, మరింత విశ్వసనీయమైన శక్తి వ్యవస్థలను ప్రారంభించడం ద్వారా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు చేయగల సామర్థ్యాన్ని కలిగి ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్రను అతను నొక్కి చెప్పాడు. దేశంలోని శక్తి రంగం, స్థిరత్వాన్ని శక్తివంతం చేయడంలో 1 జి డబ్ల్యూ పునరుత్పాదక సామర్థ్యాన్ని చేరుకున్న మొదటి సిపిఎస్యు అయిన ఎన్ఎల్సి ఇండియా పాత్రను ఆయన వివరించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్ మోటుపల్లి తన కెరీర్ మరియు జీవితాన్ని రూపొందించడంలో కీలకపాత్ర పోషించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు మరియు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రసన్న కుమార్ మోటుపల్లి ఇంతకుముందు నాయుడమ్మ అవార్డు గ్రహీతలైన డా. ఎం.ఎస్. స్వామినాథన్, డా. వర్గీస్ కురియన్, డా. కస్తూరి రంగన్, డా. ఆర్.కె. మషేల్కర్, డా. ఆర్. చిదంబరం, డా. వాసుదేవ్ కాత్రే, డా. జి. మాధవన్ నాయర్ వంటి వారి ఎలైట్ క్లబ్‌లో చేరారు. , డా. శ్యామ్ పిత్రోడా, డా. ఎ. శివథాను పిళ్లై, వీకే సరస్వత్, డాక్టర్ వి.శాంత, ప్రొఫెసర్ నార్లికర్ తదితరులు

## మంథని నిరుద్యోగ యువతకు మంచి రోజులు!

- నేడు మంత్రి శ్రీధర్ బాబు చేతుల మంథనిలో సాఫ్ట్వేర్ కంపెనీ ప్రారంభం



**మంథని, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** తన సొంత నియోజకవర్గమైన మారుమూల మంథని నియోజకవర్గంలోని చదువుకున్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా మంథని ఎమ్మెల్యే, రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా మంథని పట్టణంలో గోదావరిఖని రోడ్డుకు గల గిట్లస్ హబ్ వద్ద శనివారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ కు చెందిన సెంట్ లేయన్ నెట్వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న సాఫ్ట్ వేర్ నూతన బ్రాంచ్ ను రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. మారుమూల మంథనిలో ఐటి కంపెనీ తీసుకువచ్చి స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించేలా చర్యలు చేపట్టిన మంత్రి శ్రీధర్ బాబుకు మంథని నియోజకవర్గ ప్రజలు, నిరుద్యోగ యువత ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## బొగ్గు గని కార్మికుల సమస్యలపై ఆందోళన

- కార్యక్రమాలను సింగరేణి కార్మికులు జయప్రదం చేయాలి
- బిఎమ్మెఎస్ అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య పిలుపు!



**(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి) :** 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంస్థ సాధించిన వాస్తవ లాభాలపైన 40 శాతం వాటాను వెంటనే చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని బిఎమ్మెఎస్ సింగరేణి విభాగం అధ్యక్షులు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఉదయం 7గంటలకు మందమర్రి ఏరియా, కాజీపేట-2 సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బిఎంఎస్ ద్వార సమావేశం ముఖ్య అతిథులుగా యాదగిరి సత్తయ్య అధ్యక్షులు, యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి పాల్గొని మాట్లాడుతు కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్, భవిష్య నిధి %జపీాఖీ%లో జరిగిన రూ.1000 కోట్ల కుంభకోణాన్ని సిబిఐ ద్వారా విచారణ జరిపించి బాధ్యులైన వారిపైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలి, సంబంధిత సొమ్మును సీఎంపిఫ్ ట్రస్ట్ లో జమ చేయాలి, కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆన్ లైన్ ప్రక్రియను వెంటనేలి ప్రారంభించుటకు చర్యలు తీసుకోవాలి సింగరేణిలో సూపర్, స్పెషలిటీ వైద్యశాలలు నిర్మించి,అధునాతనమైన పరికరాలను ఏర్పాటు చేస్తు సూపర్ స్పెషలిటీ వైద్యులను నియమించి, బ్రాండెడ్ కంపెనీ మందులు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి వచ్చిన వాస్తవ లాభాల పైన 40% వాటాను వెంటనే చెల్లించాలి,సింగరేణి కార్మికులకు ఆదాయ పన్ను సింగరేణి సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి చెల్లించే పన్నుల నుండి సింగరేణి యాజమాన్యం ద్వారా రియంబర్స్ మెంట్ ప్రకటించాలని, సింగరేణి సంస్థ అభివృద్ధి కొరకు భూములు కోల్పోయిన ప్రభావిత గ్రామాలకు అభివృద్ధి చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలి, కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి,సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి సొంత ఇంటి కల నెరవేర్చుటకు 250 గజాల భూమి 50 లక్షల వడ్డీ లేని రుణం కల్పించుటకు చర్యలు తీసుకోవాలని తద్వారా ప్రతి కార్మికునికి సొంతింటి కళ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా కార్మికులకు స్వచ్ఛమైన త్రాగు నీరు రాపిడ్ గ్రావిటీ ఫిల్టరైజేషన్ ద్వార సరఫరా చేయుటకు తక్షణమే చర్యలు తీసుకోవాలి, సింగరేణిలోపనిచేస్తున్న ఉద్యోగుల పిల్లల కొరకు నాణ్యమైన విద్య అందించుట కొరకు సీబీఎస్ఈ పాఠశాలలు ఏర్పాటు చేస్తూ, కేజీ టు పీజీ వరకు ఉచిత విద్య అందిస్తూ,ప్రైవేట్ కాలేజీల్లో చదువుతున్న పిల్లల కొరకు ఫీజు రీయంబర్సుమెంట్ చెల్లించాలి, సింగరేణి నిధులతో సివిల్ సర్వీస్ -గ్రూప్ 1, గ్రూప్ -2, గ్రూప్ -4, ఎస్ఎస్సి , ఆర్ఆర్బి ,తదితర ఉద్యోగాల కొరకు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఏరియా ఉపాధ్యక్షులు దొనికెల రమేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాల్గొన్న ఏరియా కార్యదర్శి గుర్రం ప్రదీప్ కుమార్, చెట్టి వీరన్న ఆర్గనైజింగ్ సెక్రెటరీ, పిట్ సెక్రెటరి అచ్చ ప్రదీప్, అఖిలేష్ యాదవ్, ఆంబోతు సురేష్ కల్వల రాము, బూడిద వెంకటేష్, కిరణ్ కుమార్,చల్ల సాయి, చీకటి శ్యాంసుందర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధికి విరాళాల వెల్లువ

**హైదరాబాద్, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని పలువురు కలిసి వరదసాయంపై తమవంతుగ ఆచెక్కులను అందచేశారు హిందూపూర్ టీడీపీ ఎమ్మెల్యే, హీరో బాలకృష్ణ చిన్న కుమార్తె తండ్రి తరఫున 50 లక్షల చెక్కును అందించారు. శుక్రవారం మధ్యాహ్నం.. బాలయ్య కుమార్తె తేజస్విని.. జూబ్లీహిల్స్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వచ్చారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో వరదలు వచ్చాయి. బాధితులకు అండగా 50 లక్షల రూపాయల విరాళం ప్రకటించారు బాలకృష్ణ. ఈ మేరకు ఆ వరద సాయం చెక్కును.. సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తేజస్విని స్వయంగా అందించారు. నాన్న తరఫున ఈ సాయం అందించినట్లు స్పష్టం చేశారు. తెలంగాణతో పాటు ఏపీకి కూడా 50 లక్షల సాయం ప్రకటించారు బాలయ్య. ఇదిలావుంటే ముఖ్యమంత్రి సహాయనిధికి ఎఎంఆర్ ఇండియా కంపెనీ రూ.కోటి విరాళంగా అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి కంపెనీ ఎండీ మహేష్ కుమార్ రెడ్డి చెక్ ను అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళంగా వాక్సెన్ యూనివర్సిటీ అందించింది. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రిని కలిసిన యూనివర్సిటీ వ్యవస్థాపకులు ప్రవీణ్ కె పూల చెక్ ను అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి వెస్టర్న్ కన్‌స్ట్రక్షన్ రూ.కోటి విరాళంగా అందించింది. సచివాలయంలో ముఖ్యమంత్రిని కలిసి చెక్‌ను ఆర్.సుదర్శన్ రెడ్డి, ఏ.పీ. సంజయ్ రెడ్డిలు అందజేసారు. ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.5 కోట్లు విరాళంగా డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ అందించేసింది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి డాక్టర్ రెడ్డీస్ ల్యాబొరేటరీస్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ వి. నారాయణరెడ్డి చెక్‌ను అందజేసారు. మంత్రి పొంగులేని శ్రీనివాసులరెడ్డి, మరో సీనియర్ నేత జితేందర్ రెడ్డి సైతం ఈ సమావేశంలో ఉన్నారు.

## వినాయక నిమజ్జనం శోభాయమానంగా నిర్వహించుకుందాం

- ఎమ్మెల్యే యేలేటి మహేశ్వరెడ్డి



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 13 (జనంసాక్షి) :** గణేష్ నిమజ్జనం శాంతి యుతంగా నిర్వహించుకుందామని ఎమ్మెల్యే యేలేటి మహేశ్వరెడ్డి అన్నారు. శుక్రవారం విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ నిర్మల్ పట్టణంలో వినాయక నిమజ్జన శోభాయాత్ర వైభవోపేతంగా, భక్తి శ్రద్ధలతో, శాంతియుతంగా నిర్వహించాలని, అందుకు వినాయక మండప నిర్వాహకులు, యువకులు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, మున్సిపల్ శాఖ అధికారులు, మున్సిపల్ చైర్మన్,గంద్రత్ ఈశ్వర్, కౌన్సిలర్ లు అయ్యన్నగారి రాజేందర్, నాయకులు అయ్యన్నగారి భూమయ్య,, ఎడిపెల్లి నరేందర్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి బాలుడు మృతి



**పెద్దవంగర సెప్టెంబర్ 13(జనం సాక్షి) :** నీటి సంపు లో పడి బాలుడు మృతి చెందినాడు సంఘటన చోటు చేసుకున్నది మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల చిట్యాల గ్రామంలో ఎస్సై క్రాంతి కిరణ్ వివరణ ప్రకారం చిట్యాల గ్రామానికి చెందిన తన్నీరు వేణు రమ దంపతుల కుమారుడు మన్విత్ శకుంతల్ (03 ) తన ఇంటి ఆవరణలో గల నల్లా నీటి సంపు వద్ద ఆడుకుంటూ ప్రమాదవశత్తు నల్లా నీటి సంపు లో పడి మృతి చెందినాడు. ఇట్టి విషయంలో మృతుడి తండ్రి తన్నీరు వేణు,దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసుకొని ఎస్సై క్రాంతి కిరణ్ దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# టీఆర్‌ఎస్ అసంతృప్తులపై బిజెపి నజర్

- మెల్లగా ఆజ్యం పోస్తున్న కాషాయ నేతలు




**హైదరాబాద్, సెప్టెంబర్13 (జనంసాక్షి) :** పలు జిల్లాల్లో గులాబీదళం బిఆర్‌ఎస్‌లోనూ అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి. పైకి కనిపించనంతగా నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. నిప్పులేనిదే పొగరాదన్న రీతిలో సాగుతోంది. దీనికితోడు ఇక్కడా బిజెపి చాపకిందనీరులా మెల్లగా ఆజ్యం పోస్తోంది. అసంతృప్త నేతలను బుజ్జగిస్తోంది. ఈటెల రాజేందర్ ఈ విషయంలో గట్టిగానే ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. కొందరు అసంతృప్తి రాగం వినిపిస్తున్న క్రమంలో జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. జోగు రామన్న.. చురుకుగా ఉండడం లేదు. ఆదిలాబాద్ జిల్లాలో నెలకొన్న పరిణామాలపై పార్టీ వర్గాలు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నాయి. ఇటీవల బాల్క సుమన్ ముఖ్య అనుచరుడు పార్టీని వీడారు. అలాగే ఢిల్లీలో మాజీ ప్రభుత్వ సలహాదారు డాక్టర్ ఎస్. వేణుగోపాలా చారి కూడా కాంగ్రెస్‌లో చేరారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో జరుగుతున్న పరిణామాలపై బిజెపి వర్గాలు కన్నేసినట్లు సమాచారం. ఏలేటి మహేశ్వర రెడ్డి ఇలాంటి వారిని దగ్గరుకు తీస్తున్నారన్న ప్రచారం సాగుతోంది. పదవులు లేకుండా, ప్రాధాన్యం లేకుండా ఉన్న నేతలపై బిజెపి నేతలు దృష్టి సారించారని సమాచారం. గులాబీ కోటలో ముళ్లు గుచ్చుకుంటున్నాయి. కొందరు మెల్లగా స్వరం పెంచుతున్నారు. బిజెపి గాలం వేస్తోందన్న భయాలు ఉన్నాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న అసమ్మతి జ్వాలలు ఎప్పుడైనా దహించే ప్రమాదం లేకపోలేదు.

రాజకీయాల్లో ఎల్లకాలం ఒకేలా ఉంటారని అనుకోవడానికి లేదని అంటున్నారు. మొత్తంగా ఈ పరిస్థితిని బిజెపి జాగ్రత్తగా గమనిస్తోంది.ఈ నేపథ్యంలోనే పలువురు టీఆర్ఎస్ సీనియర్ నేతలు పార్టీని వీడతారని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతుంది. దీంతో కొందరు నేతలు మీడియాకు ముందుకు వచ్చి వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయితే తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పనిచేయడంతోపాటు పార్టీకి నమ్మిన బంటుగా ఉన్న పలువురు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నది నిజం. పార్టీ కోసం ఎంతచేసినా పక్కన పెడుతున్నారని వాపోతున్నారు. మొత్తంగా ఇప్పుడు అసంతృప్త నేతల వ్యవహారం జిల్లాల్లో చర్చనీయాంశంగా మారింది. ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేమని అంటున్నారు. బిజెపి నేతలు మాత్రం కాచుకుని కూర్చున్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370